Telugu

ఆధ్యాత్మిక కామ విజ్ఞానము

(Adhyatmik Kam Vigyan)



- పండిత శ్రీరామశర్మ ఆచార్య

ఆధ్యాత్మిక కామ విజ్ఞానము

(Adhyatmik Kam Vigyan)



మూలం :

వేదమూర్తి తపోనిష్ఠ, పండిత శ్రీరామశర్మ ఆచార్య

ఆంగ్లానువాదం :

డా॥ రజనీ. ఆర్. జోషి

(Revised by Shambhudas)

తెలుగు అనువాదం :

జంపాల మురళీకృష్ణ, M.A., M.A., Ph.D.,

శైలజ, M.Sc (Ag.)

Book Name : Adhyatmik Kam Vigyan

Language : Telugu

Book Code : TL0062

Author by : Pandit Sriram Sharma Acharya

Translated by : (Telugu) Jampala Muralikrishna, M.A., M.A., Ph.D
(English) Dr. Rajani R. Joshi

Edition & Copies : 2nd Edition: 3,000

Month & Year : October, 2013

Price : Rs. 20.00

Publishers : Shri Vedamata Gayatri Trust - Hyderabad

Zonal Office : Gayatri Chetna Kendra
H.No. 5-283, Near Aswini House
H.P. Road, Moosapet
Hyderabad - 500 018
E-mail : gckhyderabad@gmail.com
Ph : 040-23700722, 99491 11175

A. P. Centres :
Gayatri Shakti Peeth, Narakoduru - 0863-2534440, 95428 16999
Yug Shakti Gayatri Kendra, Vijayawada-0866-6616570, 93948 63262
Yug Shakti Gayatri Kendra, Vizag - 99491 73022, 94901 32923
Gayatri Pragya Peeth, Goshamahal, Hyd. - 040-24617643, 93930 02165
Gayatri Gnana Mandir, Old Bowenpally, Hyd. - 95502 85789, 80089 50908

Head Office : Shantikunj, Haridwar, Uttarakhand - 249 411
Ph. : 01334-260602, 260403,
Fax : 01334-260866
E-mail : south@awgp.org
Website : www.awgp.org
www.dsvv.org

విషయసూచిక

ఈ పుస్తకంలో...

సూక్ష్మప్రాణరూప శక్తుల భౌతికంగా రెండు లింగభేద రూపాల (ఆడ, మగ) లో ప్రకాశిస్తుంటాయని ప్రాచీన భారతీయ ఆధ్యాత్మిక గ్రంథాలలో పేర్కొనటం జరిగింది. ఈ ద్వివిధ రూప ప్రాణ శక్తులు ప్రాచీన సాహిత్యంలో ప్రాణ - జడ, అగ్ని - సోమ, స్వాహా - స్వధా అనే పదాల ద్వారా ప్రస్తావించబడ్డాయి. సమగ్రంగా విశ్లేషించబడ్డాయి కూడా.

సూక్ష్మ రూపంలో వుండే ఆత్మయొక్క మహోన్నతత్త్వం గురించి అనేక రకాలుగా విశ్లేషించబడినప్పటికీ ప్రధానంగా ఆత్మ అనేది, పైన పేర్కొన్న ద్వివిధ రూప ప్రాణ శక్తుల సమ్మిశ్రమమే అవుతుంది.

విచక్షణ, స్థిరత్వం, ఆత్మ నిగ్రహాలతో మిళితమైన ఈ సూక్ష్మశక్తులు, తమ సహజ గుణాలుగా సృజన, జిజ్ఞాస, ఉన్నతత్త్వము, ఆనందములను కలిగి వుంటాయి. ఈ సహజ గుణాలన్నీ అలౌకికమైన బ్రహ్మానందానికి దారి తీసే మార్గాలే. ఈ రచన యొక్క ముఖ్యోద్దేశం - మానవజీవితపు వివిధ కోణాలను విస్తారంగా విశ్లేషించటం. ఎందుకంటే స్త్రీ పురుషులు నిగ్రహించుకోలేని ఐహికమైన కామ వికారాల వల్ల వచ్చే బాధల నుంచి రక్షించబడి, వారి అంతర్గత శక్తిని ఒకరిగా గానీ, జంటగా గానీ, సక్రమంగా ఉపయోగించుకొని, ఆత్మ ప్రకాశాన్ని సాధించి సమాజాభివృద్ధికి స్త్రీ పురుషులు బహుముఖంగా ఉపయోగపడాలని మా సంకల్పం.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

1. కామము - కొన్ని అతీంద్రియ భావనలు

అన్నియుగాలలోనూ ఈ విశ్వపు మూలాల గురించీ, జీవిపుట్టుక గురించీ తెలుసుకోవాలనే తపన వుంటూనే వుంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం జరిపిన పరిశోధనల ఫలితంగా అనేక కొత్త ఒరవడులు వచ్చాయి. అణువు, పరమాణువు అంతకన్న కనిష్ట పరిమాణం గల కణాలను కనుగొనటంలో విజ్ఞాన శాస్త్రం సఫలీకృతమైంది. శాస్త్రవిజ్ఞానం తన నూతన పరిశోధన ఫలితంగా ఈ జగత్తంతా (Cosmic Energy) యొక్క కాంతియుతమైన సమూహ (నిర్మిత)మని ప్రతిపాదించింది.

ఆధునిక విజ్ఞానానికి భిన్నంగా ఆధ్యాత్మిక విజ్ఞానం, ఈ సృష్టిలో అతి సూక్ష్మరూపంలో వుండి చేతనకు కారణభూతమైన నిత్య (దైవిక) శక్తి గురించి పరిశోధించి "ఈ విశ్వమంతా ప్రకృతి (సర్వవ్యాపకమైన విశ్వశక్తి), పురుష (ఆత్మశక్తి) శక్తుల సంయోగం వల్ల ఏర్పడిందని స్థిరంగా ప్రతిపాదించింది. ఈ ప్రాణ శక్తులనే భారతీయ ప్రాచీన విజ్ఞానం, జడము - ప్రాణము, శక్తి - శివ, సోమ అగ్నులుగా వర్ణించింది. ఈ రెండు శక్తుల మూలతత్త్వాలనీ ప్రకృతిలో భౌతికంగా ధన ఋణ విద్యుదావేశాలుగా గుర్తించారు. వీటి కలయిక వల్లనే విద్యుత్ ప్రవాహమేర్పడుతుంది.

నిత్యమైన, నిరంతరమైన ప్రకృతి పురుషుల కలయిక, ఎడబాటుల వల్ల, పర (భౌతిక శక్తి), అపర (వివేకశక్తి) అనే రెండు జగద్రూపాలు ఏర్పడతాయని ఉపనిషత్తులు తెలిపాయి. ఇక్కడ అపర అంటే ఆలోచన, ఆత్మీయతలతో కూడిన వివేకంగా భావించాలి. స్వేచ్ఛగా, క్రమబద్ధంగా జరిగే ప్రకృతి పరిణామం వల్ల భౌతికంగా పై రెండు శక్తుల రూపాలూ ఏర్పడు తుంటాయి.

ఉదాహరణకి - పరమాణువులో ఎలక్ట్రానులు నిర్దిష్ట కక్ష్యలో తిరగటం, సౌరకుటుంబంలో గ్రహాలు స్థిరకక్ష్యలో పరిభ్రమించటం ఎలాగో పర అపర శక్తులు కూడా అలాగే స్వేచ్ఛగానూ క్రమబద్ధంగానూ వ్యవహరిస్తాయనవచ్చు.

వివేకంతో కూడిన అతి సూక్ష్మ ప్రాణశక్తి రూపమే పురుషుని జీవశక్తి.

దీని అనుబంధ శక్తి రూపమే స్త్రీ జీవశక్తిగా ఉంటుంది. ఈ రెండు శక్తుల సంతులన సంయోగమే 'ప్రాణం' ఏర్పడటానికి మూలమౌతుంది.

సర్వజ్ఞమైన, సర్వవ్యాప్తమైన, సర్వశక్తిమయమైన ఆత్మ యొక్కనిజరూపం జీవాత్మ (Spirit), దేహం (Matter) అనే ద్వివిధ రూపాలుగా విభజన చెందింది. తిరిగి ఇది త్రివిధమైన గుణాత్మక రూపాలుగా రూపాంతరం చెందుతుంది. ఈ మూడు రూపాలనే త్రిమూర్తులు అని పిలుస్తారు. ఈ త్రివిధమైన రూపాల్లో బ్రహ్మ సృష్టికర్త, విష్ణు – పోషకుడు, శివ – లయకారుడు. ప్రాణశక్తి రూపాలుగా పేర్కొన్న బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపాలనే ప్రకృతి శక్తిరూపాలుగా పేర్కొనాల్సివచ్చినప్పుడు సావిత్రి, లక్ష్మి, కాళి అనే దేవీ రూపాలుగా చెబుతారు. పురాణాలలో ప్రాణశక్తిని పురుష రూపాలలోనూ, ప్రకృతి శక్తిని స్త్రీ రూపాలలోనూ చూపుతూ త్రిమూర్తులూ వారి భార్యలుగా పేర్కొన్నారు. జీవిలోని సహజసిద్ధమైన ద్వివిధావస్థలకు ఈ రూపాలు ప్రతీకలు.

ఈ ప్రకృతిలోని నిరంతర స్పందనలకు మూలం – పురుష ప్రకృతిల మధ్యగల అతి సున్నితమైన ఘర్షణ, సంయోగం, ఎడబాట్ల వల్ల ఏర్పడిన అతిసూక్ష్మ స్పందనలే. జీవిలో నియమబద్ధంగా జరిగే రక్త పంపిణీ, లయ బద్ధమైన శ్వాస, రక్తనాళాల కండరాల క్రమబద్ధమైన సంకోచ వ్యాకోచాలు మొదలైనవన్నీ పైన చెప్పుకున్న ప్రకృతి స్పందనలకు ముఖ్య ఉదాహరణలు. అలాగే సముద్రపు ఆటుపోట్లు, గ్రహాల నియమబద్ధ చలనాలు కూడా ఇలాంటివే.

1.1 మానవ సమాజంలో కామం పాత్ర :

స్త్రీ పురుషులు వివాహం ద్వారా భార్యాభర్తలుగా కలిసి కుటుంబంగా ఏర్పడి మానవజాతి పెరుగుదలకు తోడ్పడుతున్నారు. స్త్రీ పురుషుల కలయిక వల్ల ఆరోగ్యవంతమైన, సంతోషులైన, శాంతి కాముకులైన జాతి వృద్ధి చెందాలంటే ఆ స్త్రీ పురుషులు భార్యాభర్తలై ఉండటం అనివార్యం. (కొన్ని అసాధారణ పరిస్థితులలో తప్పనిసరై, మహాత్ములైనవారు ఈ నియమానికి

విరుద్ధంగా ప్రవర్తించినా వారి ప్రవర్తనను ఆత్మ నిగ్రహశూన్యులైన సామాన్యులకు ఆపాదించి వర్తింపచేయరాదు.)

బహుముఖంగా ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందే జాతి ఆవిర్భవించాలంటే స్త్రీ పురుషులు కేవలం భౌతిక సంయోగ దృష్టితో ఉంటే ఉపయోగం లేదు. వారిలోని పురుష – ప్రకృతి శక్తుల నిజమైన సంయోగం వల్ల మాత్రమే అది సాధ్యమౌతుంది. సామాజికంగా ప్రకృతి – పురుష శక్తుల మధ్య వుండే సంబంధాల్ని వివిధ రకాలుగా పేర్కొనవచ్చు. మొదటిది – భార్యాభర్తల మధ్య ఉండే పరస్పరాధారభూతమైన గాఢ ప్రేమ సంబంధం. రెండవది తల్లీ కొడుకు, తండ్రీ కూతురు, అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ఉండే పవిత్ర ప్రేమపూర్వక అనుబంధం.

ప్రముఖ మానసిక శాస్త్రజ్ఞుడు డా॥ ఫ్రాయిడ్ ప్రతిపాదించిన సిద్ధాంతం ప్రకారం స్త్రీ పురుషుల మధ్య పరస్పర బంధం అనేది, మానవ జీవితపు సహజాభివృద్ధికి అవసరమైనది. ఫ్రాయిడ్ సిద్ధాంతం శాస్త్రీయంగా విశ్లేషించు కోవటానికి సమంజసంగానే ఉన్నప్పటికీ దీని సంకుచితమైన అర్థదృష్టి వలన సాధారణ మానవులు విశృంఖల కామానికి గురికావటం గానీ కామం మొత్తం మిధ్య అనే దృష్టికి మళ్ళటం గానీ జరిగే అవకాశం ఉంది.

ఇలాంటి పరిస్థితులలో ప్రతి మానవుడికీ ఆలోచనాత్మక, విచక్షణాయుత బుద్ధి ఎంతో అవసరం. ఇందుకోసం జ్ఞానపూరిత ఉపదేశాలూ నిబద్ధమైన జీవిత విధానాల ఆవశ్యకత వుంది. సమాజంలో అత్యధికులు కళ్ళాలు లేని కోరికలతో శృంగార వాంఛ తృప్తికై ప్రాకులాడుతూ జీవన గమనంలో గుడ్డిగా పరిగెడుతున్నారు. ప్రకృతి సిద్ధాంతం ప్రకారం, సామాన్యమైన ఆరోగ్యకరమైన జీవనానికి గాను మనం మన శరీరంలోని ప్రతి అవయవాన్నీ జాగ్రత్తగా, నియమితంగానే ఉపయోగించాలి. జననావయవాలు కూడా దీనికి విరుద్ధమేమీ కావు.

కామ పూర్వకమైన సౌఖ్యం అనేది నియమబద్ధంగా వున్నప్పుడు అది

ఆనందదాయకమే. ఈ నియమ బద్ధత విషయంలో దంపతుల మధ్య ఎడబాటు కల్పించిగానీ బోధించి గానీ వారిని నియమిత శృంగారానికి మార్చలేము. వారంతట వారు మానసికంగా నియమబద్ధ శృంగారానికి అలవాటుపడటం మాత్రమే దీనికి మార్గం. ఎందుకంటే **మానసికంగా శృంగారపు అరాచకత్వం అనేది భౌతిక శృంగారం కంటే వినాశకారి.** అందువలన కామం విషయంలో మానసికంగా మార్పు తెస్తేనే ఫలితం ఉంటుంది.

ఈ కాలంలో కూడా కొన్ని గిరిజన జాతుల్లో మహిళలు తమ రొమ్ము భాగానికి ఎలాంటి ఆచ్ఛాదనా ధరించక పోవటం వారి ఆచరంగా వుంది. వారు తమ మగవారితో ఎలాంటి మానసిక దౌర్బల్యం లేకుండానే మసల గలుగుతున్నారు. తల్లి వక్షం మనకు ఆహారం అందించే అవయవంగా ప్రపంచ మంతటా పవిత్రభావంతోనే చూపబడింది. ఇలాంటి ఉదాహరణలు మనలో ప్రకాశవంతమైన, ప్రశాంతమైన ఆలోచనలకూ అనుబంధాలు ఏర్పడేందుకూ ప్రధాన భూమికలుగా ఉపయోగిస్తాయి. అందువలన మనలోని కామ భావనలను నియంత్రించగలుగుతాము.

శృంగార సాహిత్యమూ యితర సమాచార సాధనాలూ కూడా శృంగారం వైపు ప్రేరేపిస్తూ ఉండటం వలన మానవుడు జంతువు కన్నా దిగజారి పోతున్నాడు. ఎవరైతే తమ నగ్నత్వం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో వాళ్ళు తమ మనసు చెప్పిన ప్రకారం కాక, పశుభావంతో ప్రకృతి అనుమతి లేని రీతిలో సంయోగిస్తుంటారు.

స్త్రీ పురుషులు కామ భావనలులేని పవిత్రమైన సామాజిక బంధుత్వ భావనలని అనగా తల్లి-కొడుకు, తండ్రి కూతురు, అన్నా చెల్లెలు, స్నేహితులు వంటి సామాజిక బంధాలని ఏర్పరచుకోవాలి. ఈ బంధాలు వారి మధ్య రక్తసంబంధాలు కాకపోయినా మానసికంగా ఈ బంధాల్ని ఏర్పరచుకోగలిగితే కామ వికార భావాలు కృశిస్తాయి. కృష్ణుని రాసలీల వెనుగ గల మర్మమిదే. స్త్రీ పురుషులందరూ స్నేహపూర్వకమైన ఆరోగ్యకర వాతావరణంలో పరస్పర దయాపూర్వక, గౌరవాదరణలతో సమిష్టి జీవితం గడుపుతూ ఆనందపూర్వక

సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలనేది. ఈ వృత్తాంతపు అంతరార్థం. కానీ దురదృష్టవశాత్తూ దీనిని తప్పుగా అర్థం చేసుకోవటం వల్ల సమాజంలో సమానమైన రెండు వర్గాలలో ఒకటి అబలగా గుర్తించండి అవమానకర రీతిలో పరదా, తలపై ముసుగు మొదలైన సాంప్రదాయాలకు గురై అణచి వేయబడి, చీకటి మధ్యయుగాలవైపు నడిపించబడ్డారు. శాస్త్రీయమైన ప్రకాశ వంతమైన కాంతితో నిండిన ఆధునిక యుగం స్త్రీ పురుషుల మధ్య వుండాల్సిన పరస్పర నమ్మకాన్నీ సమానత్వాన్నీ స్త్రీకి సామాజిక గౌరవాభివృద్ధినీ, మానసిక అనుబంధాల వ్యవస్థనీ గురైరిగింది. ఆధ్యాత్మిక కామం యొక్క శాస్త్రీయ అవగాహన ఇప్పటి యుగానికెంతో అవసరం.

1.2 ఆధ్యాత్మికత - కామము :

నిజమైన ఆధ్యాత్మికత అనేది స్త్రీ పురుషుల మధ్య సహజీవనాన్నీ, సహకారాన్నీ, స్నేహాన్నీ గట్టిగా సమర్థిస్తుంది. సంసారిక జీవనానికి భార్యాభర్తల మధ్య శృంగారం అనేది ఆనందదాయక వైవాహిక జీవన భాగం. కానీ అది అదుపులో వుండాలని ఆధ్యాత్మికత తెలుపుతుంది. ఈ నవీన యుగంలో మితిలేని, వెర్రి మొర్రి శృంగారపు కోరికలు అనేక విధాలైన శారీరక, ప్రవర్తనా పరమైన సమస్యలకు కారణమౌతున్నాయి. మనకు సరియైన శృంగార విద్య (Sex Education) లేకపోవటం విచారకరం. ప్రస్తుత కాలంలో ఈ విద్య లేకపోవటం కొఱతే అవుతుంది. ఆధ్యాత్మిక కామ యోగం అనే దానిని సమాజానికి బోధించే ముందు మీరు మొదట దీనిని సంపూర్ణంగా అర్థం చేసుకోవాలి.

మధ్యయుగాల నుండీ మానవుడు సాంఘికంగా, రాజకీయంగా దిగజారి పోవటం ప్రారంభమైంది. ఈ పతనం ఆధ్యాత్మిక సత్యాలను, జ్ఞానాన్నీ వక్రీకరించేందుకు ఉపయోగపడింది. సున్నితమైన అంశంగా పరిగణించబడే కామం చాలామంది విషయంలో ముఖ్యమైన, ఘనమైన విషయంగా మారిపోయింది. మతం పేరుతో మూర్ఖంగా చీకట్లోనే వుండిపోవటం వల్ల చట్టం పేరుతో కొందర్ని అణచివేయటం వల్ల సాంఘికంగా స్త్రీ పురుష

సమానత్వ వాదానికి భంగం కలిగింది. సాంప్రదాయపు సంకెళ్ళ క్రింద స్త్రీలకు ఇంకా పరదా, తలపై ముసుగులకు కట్టిపడేయటం మిగిలే వుంది.

స్త్రీ (ముఖ్యంగా కోడలు) తన భర్తతో తప్ప యే పర పురుషునితో మాట్లాడకుండా నియంత్రించంబడింది. భర్తతోనైనా యాంత్రిక పూర్వకమైన శారీరక సంబంధాన్నే వారు శృంగారంగా అనుభవిస్తారు. ఈవిధంగా స్త్రీల ఆత్మలని బంధంచిన సాంప్రదాయాల వలన వారు తమ ఆలోచనలని పంచుకొనే స్వేచ్ఛను కోల్పోయారు. దీని వలన స్త్రీలలో మానసిక శారీరక వ్యాధులైన హిస్టీరియా (పిచ్చి), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ (ఆత్మన్యూనత), డీజెనరేషన్ ఆఫ్ మెంటల్ ఫాకల్టీ (నీచ ఆలోచనా బుద్ధి) మొదలైనవి రావటం జరుగుతుంది.

బాల్య వివాహాలు, వరకట్నం మొదలైన అవమానకర ఆచారాలు మన సంఘానికి స్వయంకృత శాపాలుగా మారాయి. మానవ సమాజపు గౌరవ ప్రదమైన హోదా నేడు నశిస్తూ వుంది. ఎందువల్లనంటే ఈ కాలంలో తమ శక్తియుక్తుల్ని శృంగారపరమైన సాహిత్యాన్నీ, చిత్రాలనీ సృష్టించేందుకు మనుషులు ఉపయోగిస్తున్నారు. సమాజంలోని మానసిక దౌర్భల్యాలను తొలగించటం వలన ఆనందమైన, దయాపూరితమైన, గౌరవప్రదమైన మానవ జీవితానికి బాటలు వేయగలం. ఈ సందర్భంగా కామంలోని సూక్ష్మ శక్తుల ఆధ్యాత్మిక, శాస్త్రీయ వివరణలు తెలుసుకోవటం తప్పక అవసరం.

అతి సూక్ష్మ ప్రాణ శక్తులు భౌతికంగా ద్విలింగ రూపాలలో (పురుష – స్త్రీ) ఉంటాయని ప్రాచీన భారతీయ ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ తెలిపాయి. వీటి రూపాలు ప్రాణ జడ, అగ్ని సోమ, స్వాహా స్వధా అని కూడా తెలియ చేయబడినాయి. అత్యంత గుప్త రూపంలో ఉండే ఆత్మ యొక్క మహోన్నత గుణం గురించి రకరకాలుగా వివరించబడినా నిజానికి ఆత్మ అనేది పైన తెలిపిన స్త్రీ పురుష శక్తుల మిశ్రమ రూపమే అవుతుంది. ఈ శక్తులకు విచక్షణ, స్థిరత్వం, నిగ్రహం అనేవి సహజశక్తిగా వుంటాయి. సృజన, జిజ్ఞాస,

ఉన్నతి, ఆనందం అనేవి వీటి సహజగుణాలై వుంటాయి. ఇవన్నీ ఆత్మ యొక్క బ్రహ్మానందానికి దారితీసే మార్గాలే.

కామంలో దాగివున్న సూక్ష్మమైన, బలీయమైన శక్తి యొక్క పాత్ర భౌతిక జీవనానికి (పుట్టుక – విస్తరణ – గమనం) ఎలా ఉపయోగిస్తుందో అధ్యయనం చేయాలి. శృంగారాసక్తిలో మూర్ఖంగా మునిగిపోయిన వారి కోసం, వారిని ఉద్ధరించటం కోసం ఈ అధ్యయన ఆవశ్యకత ఎంతో వుంది. అదేవిధంగా వారిని వారికై ఉపయోగపడే వ్యక్తులుగా దంపతులను మార్చగలగాలి. ఉన్నతమైన ఆత్మ గల జంట జీవశక్తులుగా వారిని మార్చి వారి ద్వారా బహుముఖ సామాజికాభివృద్ధి సాధించవచ్చు.

2. దైవ ప్రేరేపిత బ్రహ్మానందం - విశ్వంలోని సహజ సంయోగం

బ్రహ్మ, తన యిద్దరు భార్యలైన సావిత్రి, గాయత్రిల సహాయంతో విశ్వ సృష్టి చేశాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ ఇద్దరు దేవతలే పర / అపర ప్రకృతులుగా భావించబడుతున్నాయి. పరప్రకృతి లేక జడశక్తి లేక సావిత్రి అనే మూడు పదాలూ ఒకే అర్థమిచ్చేవి. ఈ శక్తే విశ్వంలోని అతీంద్రియ శక్తి లేదా దేవుడు అనే శక్తి వుందనటానికి నిదర్శనం. విశ్వమంతా నిండి వున్న గ్రహాలూ, అణువులూ, పరమాణువులూ అతి సూక్ష్మాతి సూక్ష్మ అణు రేణువులూ, ప్రకంపనలూ, తరంగాలూ (Vibrations), విశ్వశక్తి లోకమంతా వ్యాపించటం (Cosmic Radiation) మొదలైనవన్నీ పరాప్రకృతి (సావిత్రి) యొక్క ప్రకటనా నిదర్శనాలు.

అతి సూక్ష్మ శక్తియైన అపరా ప్రకృతి, లేక గాయత్రి అనే శక్తి, సర్వవ్యాపకమైన జ్ఞాన భావన. ఆలోచనలూ, భావనలూ, ఆధ్యాత్మిక శక్తీ మొదలైనవన్నీ అపరా ప్రకృతి (గాయత్రి) యొక్క శక్తి ప్రకటనలే.

పర అపరా శక్తులు ప్రపంచమంతటా వుంటాయి అనడానికి, తనలో

ఈ రెండు శక్తులనూ సంయుక్తంగా నిలుపుకొన్న మానవుడే సజీవ సాక్ష్యం జంతువులూ క్రిమికీటకాదుల్లో ఈ శక్తులు అత్యల్ప స్థాయిలో వుంటాయి.

మానవుడిలో ఉన్నత - నిమ్న స్థానాల్లో నిక్షిప్తమైన సహస్రార, మూలాధార చక్రాలలో వరుసగా గాయత్రి, సావిత్రి శక్తులు గుప్త రూపంలో వుంటాయి. (మూలాధార చక్రం మానవుడి వెన్నెముక క్రింద, జననేంద్రియాల వెనుకగా ఉంటుంది. సహస్రారచక్రం శిరసు పై ఉంటుంది). మూలాధారంలో గుప్తంగా ఉండే సావిత్రి అనే అపారమైన శక్తిని కుండలినీ మహాశక్తి అని కూడా అంటారు. కామక్రీడలో వెలువడే జీవ విద్యుత్ యొక్క ప్రేరేపణాశక్తి, కుండలిని యొక్క అత్యంత సూక్ష్మ ప్రకటనే అనాలి.

కామంలో నిక్షిప్తమైన శక్తి అనేది నిజానికి దైవిక మరియు అతీంద్రియ శక్తులను నిల్వచేసుకున్న తటాకము వంటిది. మానవుడు తన కామంలో దాగివున్న శక్తిని తన యొక్క భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక ఉన్నతికి ఉపయోగించుకొనే విధానాన్నీ, కామశక్తిని దుర్వినియోగపర్చటం వల్ల కలిగే అనర్థాలనీ ఈ ఆధ్యాత్మిక కామశాస్త్రం వివరిస్తుంది.

ప్రాచీన భారతీయ ఆధ్యాత్మిక విద్యలో కుండలినిని అత్యంత పవిత్రమూ, ప్రముఖమూ అయిన శక్తిగా వర్ణించారు. దీని ప్రాముఖ్యతను గుర్తించి, భారతీయులు పవిత్రమైన శివ శక్తి రూపాలకు సగౌరవంగా మానవ జననేంద్రియ రూపాలు ఇచ్చారు.

పవిత్రమైన దైవ శక్తులకు (Supreme Powers) (ఈ శక్తులే ప్రాణము - జడము / అగ్ని - సోమ / స్వాహా-స్వధా) జననేంద్రియ రూపాలిచ్చి పూజించటంలో ఎటువంటి అసభ్యతగానీ, వక్రభావనలు గానీ లేవని శాస్త్రీయంగా ఆలోచించగల బుద్ధి అంగీకరిస్తుంది.

దైవికంగా విశ్వ శక్తి ప్రవహిస్తుందనటానికి, భౌతికంగా జీవన గమనం జరగటానికీ ఈ రెండు శక్తుల సంయోగమే కారణం పురాణకథను బట్టి - **త్రినేత్రుడు, కామదేవుడైన మన్మథుని భస్మం చేశాడు. ఎందుకంటే** క్రమశిక్షణ

లేని కామ భావనల్ని వ్యాప్తి చేసినందుకే. అధిక కామం అనేది సృష్టి విరుద్ధమైనదిగా ఈశ్వరుడు భావించాడు. అందుకనే కామదేవుని శిక్షించాడు. **ఈ కథలో ఈశ్వరుడు, కామదేవుని (మన్మథుని) కాల్చేశాడు అంటే అతనిని నిర్మూలించాడని భావించకూడదు. అగ్నితో అతడిని పవిత్రం చేశాడు. అనగా విచ్చలవిడిగా వున్న కామ శక్తి యొక్క విశృంఖలత్వాన్ని పవిత్రీకరించి నిబద్ధించాడు అని మనం భావించాలి.** పురాతన కథలో అనేక చోట్ల క్రమశిక్షణతో కూడిన కామం (ఇది సృష్టికి మూలమే అయినా కేవలం సూక్ష్మమే - (The basic though subtle element of sex) ఆనందాన్నీ, ఉత్సాహాన్నీ ఇవ్వటంలో ముఖ్యమైనదిగా పేర్కొనబడింది.

మానవుడిలో అంతర్గతంగా ఉండే ఆలోచనలు, భావనలు, నమ్మకాలు, మమకారాలు, విశ్వాసాలు, బుద్ధి మొదలైన శక్తులన్నీ బ్రహ్మ యొక్క ప్రకృతిలో గాయత్రి అనబడే దైవిక శక్తి భావనలే. పైన పేర్కొన్న దైవిక శక్తి భావనలని పవిత్రీకరించుకొని, వాటి శక్తిని పెంచుకోగలగటం వలన మానవుడు తన ఆత్మలోని గాయత్రీశక్తిని మేల్కొల్పగలుగుతాడు. వేదాంతం, యోగ, తంత్ర, మంత్ర శాస్త్రాల నియమబద్ధ అభ్యాసాలన్నింటి అంతిమలక్ష్యం గాయత్రిని మేల్కొల్పటమే. నిజానికి పై శాస్త్రాలన్నీ కుండలినీ శక్తిని జాగృతం చేయటం అనే ఆధ్యాత్మికాభ్యాసంలో కామంలోని జ్ఞాన శక్తిని గురించే తెలిపాయి. ఐతే ఈ విషయానికి సంబంధించిన సంపూర్ణ జ్ఞానం యింకా రహస్యంగానే వుండి పోయింది. తంత్ర శాస్త్రంలో దాసవిద్య రూపంలో కుండలిని యొక్క శక్తులు, యాంత్రిక రూపాలు ఉన్నాయి. కానీ యివి కూడా జిజ్ఞాసువులకి అందుబాటులో లేవు (అంటే అర్థం చేసుకోగల స్థాయిలో అందుబాటులో లేవని అర్థం).

కుండలినీ జాగృతి కోసం సాధకుడు బహుకాలం పాటు అభ్యాసానికే అంకితమై ఉండాలి. ఇది అందరికీ సాధ్యమయ్యే పని కాదు. నిష్ణాతుడైన గురువు యొక్క పర్యవేక్షణలో కుండలినీ జాగృతి ప్రయత్నం జరగకపోతే దానివలన విరుద్ధ ఫలితాలు రావచ్చు కూడా. అంతేగాక కుండలినీ జాగరణ

లోని పవిత్రతని గుర్తించలేని అమాయకులు దానిని అసభ్యతగా ప్రచారం చేయవచ్చు లేదా కుండలినీ సాధకుల్లో కొందరు దానిని స్వలాభం కోసం వాడుతూ సామాన్యులని మోసగించవచ్చు. ఈ కారణాలన్నింటిచేత ఈ మహా విజ్ఞానం రహస్యంగానే వుంచబడింది.

ఆధునిక యుగంలో ఆధ్యాత్మ విజ్ఞానం గురించి సంపూర్ణమైన అర్థవంతమైన విశ్లేషణ అనేది ఎంతో అవసరం. భౌతికంగా కామం యొక్క ఆధ్యాత్మిక శక్తి భావనను శాస్త్రీయ దృక్పథంతో వివేచించటం వలన మానవుడు సామాజిక, మానసిక జీవనాల మీద మంచి ప్రభావం వుంటుంది. ఈ పుస్తకంలో ఇలాంటి మంచి భావనల గురించి వివరించటం జరిగింది.

ఆధ్యాత్మిక కామ యోగంలో ముందుగా తెలుసుకోవాల్సినదేమంటే ఆత్మపరంగా స్త్రీ పురుష రూపాలు రెండూ ఒకే జీవితపు భిన్న భాగాలు. ప్రతి **మానవునిలో అతి సూక్ష్మంగా స్త్రీ పురుష శక్తులు రెండూ వుంటాయి.** సహస్రారంలో ప్రాణ (పురుష/అగ్ని) శక్తీ, మూలాధారంలో జడ (ప్రకృతి/సోమ) శక్తీ వుంటాయి. ప్రకృతి నియమాల ప్రకారం భౌతికంగా, మానసికంగా, స్త్రీ పురుష రూపాలు వేర్వేరుగా అనిపిస్తాయి. ఈ సత్యాలని అందరూ అర్థం చేసుకోవాలి. స్త్రీ పురుషుల మధ్య గల సర్వ అసమానతలనీ తొలగించి సమానత్వాన్ని పాటించాలి.

2.1 ప్రస్తుత స్థితి :

మన దేశంలో ఇప్పుడు నెలకొన్న పరిస్థితి అన్యాయంగా, అశాస్త్రీయంగా, మూఢనమ్మకాలకు లోనై స్త్రీల గౌరవాన్ని కించపర్చే విధంగా ఉందని చెప్పాలి. (ఇలాంటి పరిస్థితులే దేశంలోని మానవులను ఆధ్యాత్మికంగా ప్రకాశవంతం చేయటానికి దోహదపడే ముఖ్యాంశాలుగా ఉంటాయి). వివాహ సాంప్రదాయాన్ని కించపర్చే విధంగా వున్న వరకట్నం, పరదా మొదలైన కుసంస్కారవంతమైన ఆచారాల వలన, తల్లిదండ్రులు తమ బిడ్డలలోనే మగపిల్లలకి అధిక ప్రాధాన్యమిచ్చి ఆడపిల్లల్ని తక్కువగా చూడటం వల్ల స్త్రీల అభివృద్ధిలో అంతరాయ మేర్పడింది.

మాతృత్వాన్ని ఒక మానసిక భావంగా స్థిరపరచి స్త్రీల మానసిక శక్తిని పరిమితం చేశాం. కామ పరంగా కూడా యిలాంటి భావజాలాన్నే వారిలో నాటటం వలన వారు భౌతికంగా కూడా దుర్బలులమనే భావంలోకి జారిపోయారు. ఇవేగాక అమానుషమైన మరికొన్ని చర్యలు మానసికంగా, సామాజికంగా, మతపరంగా, రాజకీయంగా ప్రజలలో గుడ్డి నమ్మకాలుగా పాతుకుపోయాయి. వీటిని కొందరు స్వార్థపరులు తెలివిగా తమకనుకూలంగా మలచుకోవటం వలన స్త్రీ ఆయారంగాలలో అణచివేయ బడింది.

ఈ ఆధునిక యుగంలో అహంకారంతో స్వార్థంతో కబోదులైన కొందరు తమ తెలివితేటల్ని విశృంఖలమైన శృంగార సాహిత్య సృష్టికీ, నగ్నత్వాన్ని కాముకంగా చూపే చిత్రాల తయారీకి, స్త్రీ సౌందర్యాన్ని కాముకంగా మలిచే పనికీ ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితి మానవత్వాన్ని నాశనం చేసే దశకు మళ్ళింది. ఇది అంత్యదశ. ఈ దశలో ఆధునికతకు వక్ర భాష్యాలు చెప్పబడుతున్నాయి. వీటిని నిర్మూలించి సమాజంలోని గుడ్డి నమ్మకాల చీకటిని పారద్రోలి నిజమైన జ్ఞానకాంతిని ప్రసరించేందుకు, ఆధ్యాత్మిక వాదులు, మత గురువులు, శాస్త్రజ్ఞులు ముందుకు రావాల్సిన ఆవశ్యకత వుంది.

ప్రజల అభిరుచిని మార్చటంలో గొప్ప పాత్ర వహించే రచయితలు, కవులు, కళాకారులు, ప్రచురణకర్తలు, నటులు, చిత్రనిర్మాతలు ఇతరులందరికీ సవినయంగా విన్నవించేదేమంటే మానవ దేహంలోని ఆధ్యాత్మిక పవిత్రతను గౌరవించి, విశృంఖల శృంగానికీ యితర అసభ్య భావనలకీ ప్రజల్ని దూరంగా ఉంచేందుకు మీ వంతు కృషిని మీరు చేయండి. వీరందరి సహాయం, నిజాయితీ గల ప్రయత్నం లేకపోతే మానవ సమాజంలో మానవత్వపు మనుగడే కష్టం.

2.2 కొన్ని ఆధ్యాత్మిక విషయాలు - వివరణ :

ఆధ్యాత్మిక గ్రంథాలననుసరించి, అగ్ని యొక్క దార్ఢ్యం, సోమం యొక్క సౌమ్యం అనే రెండూ కూడా సజీవత్వానికి అత్యవసరం. పరస్పరాధారితాలై,

పరస్పర శ్రేయోభావంతో ప్రకృతిలోని రెండు విభిన్న తత్వాలూ ఉంటాయి. అటువంటప్పుడు మానవునిలో మాత్రం పురుషుడు యజమానిగానూ, స్త్రీ (బలహీనమైనదిగా భావించబడినది) సేవకత్వంలోనూ నిలుస్తున్నారు. దాని వలన స్త్రీ తన శక్తిని గుర్తించలేకపోతుంది. స్త్రీ పురుషులు ఒకరికొకరు అపరిమితమైన సహకారం, శాంతి, సంతోషాలను యిచ్చి పుచ్చుకొనేందుకు జన్మించారు. భారతీయ సమాజం కోసం ఆధ్యాత్మిక గ్రంథాల నుంచి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఇక్కడ పొందుపర్చాల్సిన అవసరం వుంది.

ప్రతి మనిషీ తన జీవితంలో తల్లిగా, చెల్లిగా, మిత్రురాలిగా ఇతర బంధుత్వాల ద్వారా స్త్రీ పోషించే పాత్రకు కృతజ్ఞతా భావంతో వుండాలి. అంతేగాక పురుషుడు అర్థవంతమైన జీవితం గడపటానికి, బాధ్యతాయుత పౌరుడిగా సంఘంలో జీవించటానికీ, స్వచ్ఛమైన, యిష్టపూర్వకమైన, శాంతి యుతమైన ప్రేమను పరిపూర్ణం చేయటానికి భార్యగా స్త్రీ స్థానమెంతో ముఖ్యమైనది.

అదే విధంగా ప్రతి స్త్రీ మాతగా, సోదరిగా, మిత్రురాలిగా సందర్భాను సారంగా గుర్తెరిగి మెలగాలి. ఆమె భార్యగా తన పాత్ర నిర్వహించేటప్పుడు అత్యంత సార్థకమైన స్థితితో మెలగాలి. భార్య అంటే కేవలం శారీరక సుఖమందించేదే కాదు. అలాగని భర్తకు సేవచేసే కట్టు బానిసా కాదు. భర్త తన అందాన్ని గుర్తించాలనే కాంక్ష, నగలు, వస్త్రాదులపై మక్కువల కంటే కూడా భార్య అభిలాష ఉన్నతమైనదని ఆమె గుర్తించాలి. స్త్రీ తప్పకుండా తన ఆత్మవిశ్వాసాన్నీ, స్థైర్యాన్నీ పెంచుకొని గౌరవప్రదమైన స్థిరత్వంతో మెలగుతూ కుటుంబ అభివృద్ధిలోనూ ఆనందకరమైన సమాజ నిర్మాణంలోనూ తన వంతు పాత్ర పోషించటంలో గల ఆనందాన్ని పొందాలి.

వివాహం అనేది ఒక ఆధ్యాత్మిక కలయిక. అది అనిబద్ధమైన కామానికి అనుమతిగా ఎప్పుడూ భావించబడలేదు. అందుకే వేదాలు వివాహవ్యవస్థకి అత్యంత ప్రాముఖ్యతనిచ్చాయి. భార్యా భర్తా పరస్పర గౌరవ సహకారాల సహాయంతో ఒకరి గుణగణాలు, శక్తులను పరస్పరం గుణించుకుంటారు.

ఈ సమీకరణాన్ని యిలా చూపటం బాగుంటుంది.

$$1 + 1 = 11$$

2.3 ఆధునిక శాస్త్రీయ దృక్పథాలు :

సాధారణార్థంలో స్త్రీ పురుష సంయోగంలో ఒక ప్రత్యేకమైన జీవ విద్యుత్ చర్యలు జరుగుతాయి. స్త్రీ పురుషులిద్దరూ ప్రతీ కలయికలోనూ తమ ప్రాణశక్తిని (Vital energy) కోల్పోతారు. కేవలం కామపూరిత ఆలోచనే శారీరకంగా ఆయా శరీర భాగాలలో ఉత్తేజభావనలని కల్గిస్తుంది. దీనిని బట్టి గ్రహించ గలిగినదేమంటే సాధారణ దృష్టికి సంయోగంలో జననాంగాల ప్రాధాన్యతే కన్పిస్తున్నా నిజానికి దేహంలోని నాడీవ్యవస్థ మొత్తం ఉత్తేజితమై ఉంటుంది.

జననాంగాల పరస్పర స్పర్శ, రాపిడి వలన వాటి ఉపరితల కణజాలం తమలోని ఉష్ణ, విద్యుత్ శక్తుల్ని కోల్పోతాయి. శరీరాన్ని ఆవరించి వుండే శక్తి క్షేత్రాన్ని ఫోటో తీయగల క్లిరియన్ ఫోటోగ్రఫీ వలన మానవుని శిరస్సు, చేతి వేళ్ళ చివరలు, జననేంద్రియాలలో అత్యధిక శక్తిక్షేత్రం (High Density Aura) ఉంటుందని నిరూపించబడింది.

సంయోగంలో పురుషుని నుండి వీర్యమూ, స్త్రీ నుండి అండము విడుదలైన సమయంలో సంయోగంలోని యితర స్రావాలలోని విద్యుదావేశాల వలన అండం, వీర్య కణాల కలయికకు అవసరమైన స్థితి కల్పించబడుతుంది. మానవ శరీరంలోని విద్యుత్ క్షేత్రాల మీదా వాటి అనుబంధ జీవశక్తి స్థాయిల మీదా జరిగిన ప్రయోగాలు (The field of life by Dr. Sexten berr, John Wiley - 1972 & "Kaya Urja Aur Usaki Chamatkari Samarthya" by Pt. Sri Rama Sarma Acharya - Yuganirmana Yojana - 1979) పేర్కొంటున్నది ఏమనగా కామప్రేరణా, సంయోగం అనేవి అసాధారణమైన జీవ విద్యుత్ శక్తుల వినియోగాన్ని కలిగి ఉంటాయి.

మానవ శరీరంలో ప్రతి కణంలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. ప్రతి జతలో ఒక క్రోమోజోము తండ్రిది. ఒక క్రోమోజోము తల్లిదీ వుంటాయి.

మొత్తం 23 జతలలో ఒక జత మాత్రమే పుట్టబోయే శిశువు లింగ నిర్ణయ శక్తి కలిగి ఉంటుంది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన (National Institute of Child Health & Human Development-Mary Land, USA) వారి జన్యు పరిశోధనల్లో కొన్ని ఆసక్తికరమైన పరిశీలనాంశాలు వెల్లడయ్యాయి.

సాధారణ స్థితి కంటే భిన్నంగా ఉన్న వ్యక్తుల మీద వీరి పరిశోధనలు జరిగాయి. వీరిలో కొందరికి తల్లిదండ్రుల నుంచి సంక్రమించే ఒక జత క్రోమోజోములు లుప్తమైనాయి. వీరు శృంగార సంబంధ విషయాలలో విరుద్ధ ప్రవర్తన కలిగి ఉంటారని కనుగొనబడింది. వీరు ఇతర రంగాలలో అసాధారణ ప్రతిభావంతులుగా ఉన్నారు. మరికొందరు (22 జతలకు బదులుగా) 21 జతల క్రోమోజోములు మాత్రమే కలిగి ఉన్నారు. వీటిని ఆటో స్పాల్ క్రోమోజోములంటారు. శిశులింగ నిర్ధారణకు అవసరమైన అదనపు (23వ) జత క్రోమోజోములు గానీ లేదా కనీసం ఒక అదనపు క్రోమోజోము గానీ ఉండటం వీరిలో గమనించారు. వీరు శృంగారం పట్ల అధిక ఆసక్తితో ఉండి త్వరిత ఉద్రేకాన్నీ, కోపాన్నీ, క్రూరత్వాన్నీ కలిగి వుంటారు. దీనిని బట్టి అర్థం చేసుకోవాల్సిందేమంటే అధిక శృంగార భావనలూ లేదా విశృంఖలమైన కామ భావనలూ మనిషిలో క్రూరత్వాన్నీ, ఉద్రేకాన్నీ, కోపాన్నీ పెంపొందిస్తాయి.

ఆధునిక యుగంలోని మేధావులు కూడా ఫ్రాయిడ్ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటంలో పొరబాటు పడటం వల్ల మానవుని మానసిక ఆరోగ్యానికి సంయోగం వల్ల కలిగే సంతృప్తే ముఖ్యమైనదనే తప్పు అభిప్రాయం వ్యాప్తి చెందింది. ఈ అభిప్రాయం సమాజంలో శృంగారాన్ని సాహిత్య వస్తువుగా కళగా యితర సాంస్కృతిక రంగాలలో ముఖ్య విషయంగా భావించబడేటట్లు చేసింది.

పరిశోధనలు పురోగతి చెందుతున్న కొద్దీ పైన పేర్కొన్న విషయాల గురించి మానవుని మేధస్సులోని బహుముఖమైన, అసాధరణమైన సామర్థ్యాలు పునః సమీక్ష చేయానారంభించాయి. దీనికి సంబంధించి ఇటీవలి మానసిక పరిశోధనా ఫలితాల ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ప్రొఫెసర్ డేవిడ్ రైట్ (మానసిక శాస్త్రజ్ఞులు, లీచెస్టర్ విశ్వవిద్యాలయం) లండన్ తన పరిశోధనకు వివిధ జీవన స్థితిగతులు గల వయోజనుల ప్రవర్తనా రీతిని ఎన్నుకొన్నారు. అనేక మంది పై జరిగిన వీరి పరిశోధనలో వివిధ జీవన స్థితుల కోసం యుద్ధ శిబిరాలలోని ఖైదీలు, రక్షణ సంస్థల ఉద్యోగులు, పర్వతారోహకులు, క్రీడాకారుల వంటి వారిని ఎన్నుకుని పరిశోధించారు. ఈ పరిశోధనలన్నింటిలోనూ ఆయా వ్యక్తులు తమ మధ్య పరస్పర స్నేహపూరిత వాతావరణాన్నీ, సాధారణ శారీరక దార్ఢ్యం, మానసిక స్థితులు కలిగి వున్నప్పటికీ వారిలో ఎటువంటి కామ వాంఛా తమ ఉద్యోగ నిర్వహణ సమయంలో కలగలేదని తేలింది. నిజానికి వీరిలో చాలామంది వివాహితులే గతంలో ఇంటి వద్ద శృంగారానుభవం వున్నవారే. దీనిని బట్టి నిర్ణయించేదేమంటే ఉత్సాహపూరితమైన, ఉల్లాసకరమైన పనులను సంబంధించిన ఆలోచన వుంటే అది శృంగారపూరిత కోరికను అధిగమిస్తుంది.

డాక్టర్ డేవిడ్ రైట్ ఇలాంటి పరిశోధననే రెండో ప్రపంచ యుద్ధకాలంలో జపాన్, సైబీరియన్ క్యాంపులలోని అనేక మంది సైనికుల మీద జరిపారు. వీరి మానసిక పరిస్థితిని గమనించటం ఈ పరిశోధన లక్ష్యం. అంతేగాక దీర్ఘరోగాలతో బహుకాలంగా వైద్యశాలల్లోనే వుండిపోయిన రోగుల మనస్థితిని గమనించబడింది ఈ వ్యక్తులు చాలాకాలంగా స్త్రీ సంయోగానికి దూరంగా వున్నారు. కానీ వారి ప్రవర్తనలో శృంగారం పట్ల ఎలాంటి ఆరాటమూ, వ్యామోహము కనిపించలేదు. వారి కోరికా, నమ్మకం కేవలం తాను తిరిగి ఆనందంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యంగా వుండాలనేదే. వారు ప్రశాంత భవిష్యత్తు కోసం ప్రార్థించటం కన్పించింది.

2.4 ఆధ్యాత్మిక ఉపదేశాలు : కామము

మానవ నాగరికతా పరిణామాన్ని గమనిస్తే ఒకానొక కాలంలో మానవ ఆలోచనా విధానంలో అవివేక దశ ఒకటి కన్పిస్తుంది. ఈ దశలో స్త్రీ పురుష సంయోగానికి సంబంధించి రెండు భిన్న వాదనలు విన్పించాయి. ఈ రెండూ ప్రజల్ని తప్పు దోవ పట్టించినవే. ఒక వాదం ప్రకారం – శృంగారం అనేది

ప్రకృతి సహజచర్య గనుక తప్పులేదు. ఈ వాదం ముసుగులో శృంగారం విశృంఖలంగా ప్రచారం చేయబడింది. రెండవ వాదం ప్రకారం ఆధ్యాత్మిక ఉన్నతికి స్త్రీ శత్రువు. అందువలన ఆమెను అంటరానిదిగా చూడాలి. మధ్య యుగపు భారతీయ సమాజంలో ఆధ్యాత్మిక గురువులూ, జ్ఞాన సంపన్నులైన ద్విజుల దృష్టిలో సాంసారికతా లేదా స్త్రీలతో యితర సంబంధాలే పురుషుని ఆధ్యాత్మిక ఎదుగుదలకు తీవ్ర అవరోధాలు. ఒక విధంగా ఈ వాదం వలన సన్యాసులు, భిక్షులు మొదలైన వారు తమ తమ సామాజికి బాధ్యతల నుంచి తప్పించుకొనే పలాయన వాదం అభివృద్ధి చెందింది.

ఈ పలాయన వాదమే మరింత జటిలమై ఆధ్యాత్మిక శిక్షణలో బ్రహ్మచర్యం బలవంతంగా అమలు కాసాగింది. అస్ఖలిత బ్రహ్మచర్యం అంటూ సాగిన శిక్షణలో బ్రహ్మచారులకు స్త్రీ విషయమై ఒక తెలియని ఉత్కంఠ, విపరీత ధోరణీ ఏర్పడేందుకు అవకాశం కలిగింది.

ఆధ్యాత్మికపరంగా ఇలాంటి మాయావాదమే మన జాతి మెదళ్ళలో వేళ్ళూనుకుపోయింది. నిజానికి జిజ్ఞాసులందరూ గుర్తించాల్సిన విషయమేమంటే ఆధ్యాత్మికత అనేది తానెవరో తెలుసుకొనేందుకు ఉపయోగపడే శాస్త్రం. జీవితపు ప్రతిదశలోనూ ఈ ఆధ్యాత్మికత యొక్క గౌరవాన్ని గుర్తెరిగి మనిషి నడుచుకోవాలి. స్థూలంగా చూస్తే ప్రాచీన మత గ్రంథాలన్నింటిలో చూపబడిన దేవతలు ఎక్కువ మంది దంపతులే మరి యే తర్కం ప్రకారం దంపతులైన దేవతలని పూజించే మానవ భక్తులు మాత్రం బ్రహ్మచర్యాన్ని సమర్థిస్తున్నారో అర్థం కాదు. సప్తర్షులంతా వివాహితులే. వారి సాధనా అనుష్టానాదులు భార్యా సమేతంగానే సాగాయి. మిగిలిన ఋష్యాశ్రమాలు కూడా వారి వారి భార్యాసుత సమేతాలుగానే విలసిల్లాయి.

ప్రస్తుత యుగంలో ప్రజ్ఞావంతులైన కొందరు యోగులు, దంపతులు మధ్య అంకిత భావం, పరస్పర గౌరవ భావం, సహకారం వుండాలని తెలిపారు. ఈ యుగంలో కామరహితంగా జీవిస్తూ భార్యా భర్తలుగా ఆదర్శంగా నిలిచిన వారిలో మంచి ఉదాహరణగా "స్వామి రామకృష్ణ పరమహంస", "శారదా

మాత" లను పేర్కొనవచ్చు, వీరు దంపతులైనా శారీరక సంబంధం లేకుండానే జీవించారు. వారి జీవితాల్లో ఎనలేని సంతృప్తి, దైవిక సంబంధమైన దాంపత్య బంధం ఉన్నాయి. అలాగే "అరవిందయోగి", ఆధ్యాత్మశక్తి. "మదర్" సంకల్ప బలమూ కలిస్తేనే పాండిచ్చేరి అరవిందాశ్రమము గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలువగలిగిన శక్తి పొందింది. ప్రపంచంలోని సత్యాన్వేషులందరికీ ఈ ఆశ్రమం జ్ఞాన కాంతిని అందిస్తుంది.

పరిణతి చెందిన బుద్ధి, శరీరం ఉన్న మానవునికి నమ్మకం, సహకారం, ఆనందాలతో కూడిన వివాహ జీవితం వుంటుంది. బలమైన మానసిక శక్తిని పుట్టుకతోనే కలవారు, అంకిత భావం, సామర్థ్యం కలిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఉన్నవారు తప్ప మిగిలిన స్త్రీ పురుషులందరికీ నమ్మకమైన జీవిత భాగస్వామి అవసరమే.

జీవిత లక్ష్యాన్ని సాధించటానికి వివాహ వ్యవస్థ అనేది మంచి మార్గం అని ఆధ్యాత్మ సాహిత్యం తెలిపింది. వివాహ వ్యవస్థలో భార్యాభర్తలిద్దరూ జీవితాన్ని పంచుకోవటం మాత్రమే గాక జంటగా సాంఘిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తారు. శారీరకంగా భార్యాభర్తలిద్దరూ ఎవరికివారు సమర్థతోనే ఉన్నప్పటికీ వారు మానసికంగా పరస్పరం ఆధారపడే వుంటారు. ఈ పరస్పరాధారిత స్వభావం వలననే సంయోగంలో వారు అపరిమితానందం పొందుతారు.

కామాతురత వలన స్త్రీ పురుషుల మధ్య కలిగే శారీరక సంయోగం క్షణికానందాన్ని మాత్రమే యిస్తుంది. కానీ ఇరువురి శరీరాల నుంచీ అధిక ప్రాణశక్తి నశించి పోతుంది. కనుక ఈ క్షణికానందాన్ని యిచ్చే క్రియల్ని దంపతులు నియంత్రించాలి. ఇందుకోసం దంపతులిద్దరూ ఆత్మనిగ్రహం కోసం ప్రయత్నించాలి. అదుపులేని కామపూరితమైన ఆలోచనల మూలం మనిషి మనసును పట్టుకు వ్రేలాడుతూనే వుంటుంది. అందువలన స్త్రీ పురుష దేహాలు ఎదురుగా లేకున్నా చిత్రాలుగానూ, వర్ణనలుగానూ తిరిగి కామపు ఉత్కంఠ వైపు మనసును, శరీరాన్ని మరల్చుతాయి.

వ్యవస్థీకృతమైన సాంఘిక బంధాలు, స్వాభావికమైన క్రమశిక్షణ గల మేధస్సుల వలన స్త్రీ పురుషుల మధ్య వుండే వివాహ బాంధవ్యేతర సంబంధాలు (ఉదాహరణకి: వైద్యుడు – రోగి, ఉపాధ్యాయుడు – విద్యార్థి, అన్న – చెల్లెలు మొదలగునవి) సహజంగానే కామరహిత భావజాలంతో వుంటాయి. అలాంటప్పుడు భార్యాభర్తల మధ్య మాత్రం పరిపక్వమైన ఆలోచన, శిక్షణా పూర్వక బుద్ధుల వలన కామాన్ని నియంత్రిచంటం అనేది ఎందుకు సాధ్యం కాదు? ఈ విషయాన్ని గుర్తించి దంపతులు స్థిర మానసిక దార్ఢ్యంతో పరస్పర మానసిక సహకారంతో కామాన్ని నియంత్రించాల్సిన అవసరం వుంది. దీని వలన చిరకాలం ఆరోగ్యవంతమైన దాంపత్య జీవనం గడిపే వీలుంది.

ఆధ్యాత్మిక కామం అనేది మానసిక భావన కంటే సూక్ష్మమైంది. ఇది పవిత్ర ప్రేమ భావం, ప్రతిష్ఠ, ఆవేశం, దృష్టాంతం, సంతోషం, ఉల్లాసత్వం, విశ్వాసము, ధర్మము, ఆత్మశాంతి మొదలైన అనేక గుణాల సమ్మిశ్రితమైన భావన. ఈ గుణాలన్నీ మానవుడికి అంతర్గతంగా లభించిన పురస్కృతులే వీటిని ఏ యిద్దరైనా తమ వయో, లింగ, జాతి, కుల, మత, మానసిక, సాంఘిక హోదాలకు అతీతంగా ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకొనే వీలుంది. నిజానికి యిదే మానవ జీవితంలోని దైవిక హృదయం.

ఆధ్యాత్మిక కామయోగానికి గుర్తింపు ప్రాముఖ్యత కలగాలంటే దీనిని శ్రేష్ఠ సమాజం గుర్తించాలి. ప్రాణ–జడ, అగ్ని–సోమ, అనే శక్తుల మధ్యగల సంబంధపు స్నేహపూర్వక మానవీయతాశక్తి ప్రాముఖ్యాన్ని అవగతం చేసుకోవటానికి మానవుడు సర్వవ్యాపకుడిచేత అనుగ్రహించబడాలి. ఇది మాత్రమే స్త్రీ పురుషుల మధ్య పరస్పర గౌరవం, సహకారం గల సరళ శాంతిపూర్వక వాతావరణాన్ని నిర్మించగలుగుతుంది.

3. స్త్రీ పురుషుల మధ్య పరస్పర సహకారం

యజ్ఞం అనే పవిత్ర కార్యంలో అగ్ని (హవన కుండంలోని జ్వాల), సోమ (హవనకుండం చుట్టూ సమర్పించే జలరేఖ) అనే రెండూ అతి

ముఖ్యమైనవి. అగ్ని యొక్క అత్యధిక ఉష్ణతత్త్వం, శీతల జలంచేత అదుపు చేయబడుతుంది. దీనిని, యజ్ఞకార్యంలో అగ్నిని జలరేఖ లోపల అదుపు చేయటంగా భావించవచ్చు. పెద్ద పెద్ద యజ్ఞకార్యాలలో 'కలశయాత్ర' అనే ప్రక్రియ ఉంటుంది. 'సోమ' తన ఆధిపత్యాన్ని అగ్ని మీద ప్రదర్శించటంగా దీనిని భావించాలి.

యజ్ఞంలో శాస్త్రీయ ప్రాముఖ్యతేగాక పైన పేర్కొన్న సోమ/అగ్ని అనేవి సాంఘిక, మానసిక భావనలుగా గుర్తించాలి. యజ్ఞంలోని అగ్ని–సోమ సంబంధాన్ని ఇలా చెప్పవచ్చు. "పురుషుని పరాక్రమం, శారీరక దార్ఢ్యం అహం అనే శక్తులు ఎప్పుడూ స్త్రీలోని ప్రేమ, దయ, ఆప్యాయత అనే గుణాలచేత నియంత్రించబడతాయి. మాతృత్వం అనేది దేవుడు ప్రకృతికీ, మానవజాతికీ ప్రసాదించిన గొప్ప వరం. దీనిని దృష్టిలో వుంచుకొని మనం, సృష్టికి మూలమైన స్త్రీని గౌరవించటం అనేది ప్రకృతి సహజమైన నియమంగా గుర్తించాలి. మన పూర్వులు ఈ విషయాన్ని ఆచరించి చూపారు. కూడా. దురదృష్ట వశాత్తూ ఆధునికులు ఈ విషయానికి వక్రమైన, విరుద్ధమైన నిర్వచనాలు ఇచ్చారు.

ప్రస్తుత ప్రపంచంలో కాఠిన్యం, భద్రతా రహిత్యం, స్వార్థం, క్రూరత్వం, హింస అవినీతి వ్యాప్తి చెందటం వల్ల స్త్రీ జాతికి గౌరవం లుప్తమౌతుంది. మధ్యయుగపు, ఆధునిక యుగపు ప్రఖ్యాతులైన మత ప్రవక్తలు, శక్తివంతులైన సామ్రాట్టులు, నైపుణ్యం గల కళాకారులు, చేయి తిరిగిన కవులు, రచయితలు మొదలైన వారందరూ స్త్రీ గౌరవం తగ్గిపోవటం అనే సామాజికాంశం పరంగా నిందించదగినవారే. ఎందుచేతనంటే వీరంతా స్త్రీ పాతివ్రత్యం గురించీ, ఓర్పు గురించీ మాట్లాడుతూనే మరోవైపు ప్రకృతి నియమాలను అతిక్రమించే విధంగా పురుషుల్లో శృంగార భావాల్ని ఉత్తేజపరిచారు.

స్త్రీ మానవజాతిలో సగభాగం. ఆమెకి రాజకీయ, సాంఘిక, ఆర్థిక ఇతర ముఖ్య విభాగాలలో న్యాయమైన భాగాన్ని యివ్వాలి. ఈ విషయంలో ప్రపంచ సమాజం ఇప్పటికి ఒక ఆలోచనా రూపానికి రాగలిగింది. స్త్రీకి

సహజగుణాలైన మాతృప్రేమ, ఓర్పు, సహనం, నిజాయితీ, సర్దుబాటుతో కూడిన నిర్వహణ మొదలైన వాటివల్ల ఆధునిక యుగంలో ఆమె సమర్థంగా నెగ్గుకు రాగలదు. అప్పుడు ఈ ప్రపంచం అణుయుద్ధ ప్రమాదం నుంచీ, ఉగ్రవాదం నుంచీ అధిక జనాభా సమస్య నుంచీ, వాతావరణ కాలుష్యం నుంచీ ప్రాణాంతకమైన ఎయిడ్స్ వంటి రోగాలనుంచీ, చెఋవు చేసే మారక ద్రవ్యాల సమస్య నుంచీ రక్షించబడుతుంది.

ఇటీవలి కాలంలో ప్రపంచంలోని చాలాచోట్ల విద్యా, శాస్త్రీయాభివృద్ధి రంగాలలో స్త్రీల స్థాయి మెరుగైనా యింకా ఈ దిశగా జ.రుగవలసిన కృషి చాలా మిగిలే ఉంది. ఆధునికత , కళ, వినోదం, సరదా అనే వంకలతో శృంగారం వ్యాప్తి చెందటం ఎక్కువై స్త్రీని కించపరిచే స్థాయికి చేరింది. మత కట్టుబాట్లు, సాంఘికాచారాలు మొదలైన పేర్లతో స్త్రీని స్వంతవారే అణచి వేయటం ప్రస్తుత సమాజంలో యింకా వుంది. ఆర్థిక, సాంఘిక, రాజకీయ అసమానతలనేవి యిప్పటికీ స్త్రీ పురుషుల మధ్య స్పష్టంగా కన్పిస్తునే వున్నాయి.

అయితే నిజానికిది శుభ సమయం. ఎందుకంటే స్త్రీలు ఇప్పుడు తనలోని సరస్వతీమాత (బుద్ధి, కళాత్మకతలకు దేవత) అంశను గుర్తించారు. తదనుగుణంగా వారి కార్యకలాపాలు మారిపోయాయి.

మీరే ఆలోచించండి! భార్య - భర్తకు కట్టుబానిస కాదుగదా! పిల్లల్ని కనే యంత్రం కాదుగదా! ఆమెను తోలు బొమ్మలాగా ఆడించటం, గాజు బొమ్మలాగా భద్రపరచటం, కోరికతీర్చే మరసులేని వస్తువుగా భావించటం అనేవి ఆమెకే గాక పురుషుడి మానసిక ఆరోగ్యానికి కూడా హానికరం. ఇలాంటి భావనలు, ప్రవర్తనా పురుషుడి నుండి వెలువడటం అనేది ఎయిడ్స్ లాంటి కొత్త రోగాలు వృద్ధి చెందటానికి దారితీస్తుంది. దీనిని ప్రకృతి మనకు ఇచ్చిన హెచ్చరికగా గుర్తించాలి. మానవత్వంతో ఆలోచించి, దుర్మార్గం, జారత్వం, అక్రమ సంబంధాలు మొదలైన వాటిని ఆపివేయాలి. లేకుంటే మరణానికి దగ్గరైనట్లే.

స్త్రీ పురుషుల మధ్య పరస్పర సహకారం అనేది, సమానత్వం, గౌరవం ఇచ్చిపుచ్చుకోవటం అనే అంశాలమీద ఆధారపడి వుంటుంది. జంతువులు సైతం ప్రకృతి నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించవు. అలాంటప్పుడు స్త్రీ పురుషుల మధ్య మాత్రం నియమబద్ధ శృంగారం ఎందుకు సాధ్యం కాదు. స్నేహ పూర్వకమైన సాహచర్యం, గౌరవ ప్రదమైన బాంధవ్యం మొదలైన గుణాలు అన్నా చెల్లెళ్ళు మధ్య, అక్కా తమ్ముళ్ళ మధ్యా వున్నట్లుగా ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య ఎందుకుండకూడదు? మానవజాతిలో స్త్రీ పురుషులిద్దరూ భాగమే. కాబట్టి వీరిరువురూ మానవ గౌరవానికి భంగం కలిగించని రీతిలో జీవించాలి. జాగృతులైన స్త్రీ పురుషులు ఈ ఆశయబాటలో పయనించటం వారి సామాజిక బాధ్యత.

3.1 అదుపులేని మనో వికారం - ప్రకృతి నేర్పిన పాఠాలు :

ప్రపంచంలో నేడు ప్రధానంగా కన్పిస్తున్న సమస్యలు అధిక జనాభా, అనారోగ్యం, ఈ రెండింటి కన్నా కనిపించకుండా విస్తరిస్తున్న మహమ్మారి లాంటి సమస్య మరొకటుంది. అదే కామ పూర్వకమైన విశృంఖలత. దీనివల్ల వ్యాప్తి చెందే అనర్థాలు అనంతమైనవి. శారీరక సుఖాల కోసం అదుపులేని ఆలోచనల్నీ, పనుల్నీ చేయటం వలన మానసిక అనారోగ్యం కలుగుతుంది. మానసికమైన అలజడి వలన శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని శరీరం రోగగ్రస్థమౌతుంది. ఇలాంటి రోగాలన్నీ సైకో సోమాటిక్ డిసేబిలిటీస్ (Psycho Somatic Disabilities) అని పిలువబడుతున్నాయి. అదుపులేని మనోవికారం హానికరమైనది. "మరణం బిందుపాటిన్ జీవన్ బిందు ధారణ్" అనే సూత్రం ఈ అర్థాన్నే చెబుతుంది. ప్రకృతి యిచ్చే ఈ విధమైన హెచ్చరికను జంతు ప్రపంచం నుంచి అనేక ఉదాహరణల ద్వారా గుర్తించగలం. వాటిలో కొన్ని-

సీల్ చేపల్లో ఒక విలక్షణం వుంది. మగసీల్ చేప తనకున్న ఆడ సీల్ చేపల గుంపుతో తృప్తిపడకుండా ప్రక్క సమూహంలోని ఆడసీల్ చేపల పై

వ్యామోహంతో వెళ్ళి ఆ సమూహపు మగ సీల్ చేపతో పోరాడుతుంది. ఈ పోరాటం వాటి మరణం వరకూ జరగవచ్చు కూడా.

ఫ్రాగ్ చేప విపరీతమైన కోరిక కలిగినప్పుడు తన పళ్ళను ఆడ ఫ్రాగ్ చేప శరీరంలోకి దించుతుంది. అందువల్ల అది తన పళ్ళను కోల్పోయి ఆహారం తినలేక అకాల మరణం పాలవుతుంది.

గుంపుగా జీవించే లక్షణం వున్న ఏనుగుల జాతిలో ఆ గుంపంతటికీ ఒకే ఒక మగ ఏనుగు వుంటుంది. అదే ఆ గుంపుకి నాయకుడు. దానికి ఆ గుంపులోని ఆడ ఏనుగులన్నింటితో సంగమించే హక్కు వుంటుంది. ఒకవేళ అదిగాక మరొక మగ ఏనుగు, ఈ గుంపులోని ఆడ ఏనుగులపట్ల వ్యామోహంతో కామపరమైన చేష్టలు ప్రదర్శిస్తే ఈ గుంపులోని మగ ఏనుగు, ఆ వచ్చిన మగ ఏనుగుతో తలపడుతుంది. ఈ పోరాటంలో ఓడిపోయిన మగ ఏనుగుకు పిచ్చెక్కుతుంది. ఈ పరిణామం, దానికే గాక అడవిలోని ఇతర జీవాలకూ ప్రమాదకరమే.

ఇలాంటి వెర్రితనమే కామపిచ్చి ఎక్కువైన వృశ్చికాల (తేళ్ళు)లో కన్పిస్తుంది. సంపర్క సమయంలో తేళ్ళు జంటగా చాలా సేపు నృత్యం చేస్తాయి. ఈ నృత్యంలో ఆడతేలు కామం ఎక్కువై మగతేలుపై దాడి చేస్తుంది. ఒక్కోసారి ఈ దాడితో ఆడతేలు, మగదానిని చంపి తినేస్తుంది కూడా.

కామం పెరిగిన మనిషి కూడా పైన పేర్కొన్న జంతువుల కన్నా ఏవిధంగానూ తక్కువ వాడేంకాదు. ఇలాంటి వ్యక్తులకు సభ్య సమాజంలో వుండే హక్కు వుంటుందా?

తేళ్ళు (జింకలు) సంగమించే కాలంలో వాటి సమూహాలన్నీ నచ్చిన ఆడ జింకకోసం పోరాడే మగజింకల తలపోట్లతో మారుమోగి పోతుంటాయి.

సంగమం కోసం ఆహ్వానించిన మగ గద్దతో ఆడ గద్ద పోరాడుతుంది. ఈ పోరాటంలో వాటి శక్తి నశిస్తుంది. పోరాటం ముగిశాక, రెండు గద్దలూ బ్రతికుంటే అప్పుడు అవి సంగమిస్తాయి. ఇవేకాక ఇంకా అనేక జంతువులు,

పక్షులు, కీటకాలు సంయోగం కోసం పోరాటాలు చేస్తాయి. ఈ పోరాటాల్లో అవి మరణిస్తుంటాయి కూడా.

1950లో సముద్ర జీవులపై జరిగిన పరిశోధనల్లో (Marine Zoological Research) ఏంగ్లర్ చేపలకు సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఈ జాతి చేపలలో ఆడచేపలతో పోల్చితే మగ చేపలు చాలా అరుదుగా కన్పిస్తాయి. ఎందుకంటే ఇవి ఆడచేపలో 1/10వ వంతు పరిమాణంలో మాత్రమే వుంటాయి. ఆడచేప 40 అంగుళాలుంటే మగ చేప 4 అంగుళాలే వుంటుంది. నిజానికి ఈ జాతి చేపల్లో మగ చేప, పరాన్నజీవి వలే ఆడచేప (స్త్రీ ఆతిథేయి) రక్తం మీద ఆధారపడి జీవిస్తుంది.

కామాన్నీ, కామపు కోరికలనీ నియంత్రించుకోలేని మూర్ఖపు మనుషులకు పైన పేర్కొన్న జీవులలో లాగానే అకాల మరణం రాకుండా వుంటుందా?

ఆధ్యాత్మిక గ్రంథాలన్నీ చెప్పేదేమంటే పంచేంద్రియ జ్ఞానం ఉన్నంత వరకూ ఆత్మకు స్వేచ్ఛ లేదు. నాలుక (నోరు), జ్ఞానేంద్రియాలిచ్చే సుఖం అనే రెండింటినీ నియంత్రించటం అతి ముఖ్యమైనది. ఎందుకంటే ఈ రెండూ మిగిలిన వాటి కన్నా సున్నితమైనవీ, బలమైనవి కూడా. ఈ రెండు అవయవాలకు సంబంధించిన కోర్కెలు అపరిమితాలు. స్థిర సంకల్పం, క్రమశిక్షణా లేకపోతే యివి రెండూ గౌరవాన్ని నాశనం చేయటమే గాక మన జీవితాన్నే నాశనం చేయగలవు. నియంత్రణ గల శృంగార జీవితం వల్ల లభించే ఫలితాలకు ప్రకృతిలోని కొన్ని ఉదాహరణలు చూద్దాం.

3.2 ఆనందపు జంటలు :

చాలారకాల జంతువుల్లో సంతానోత్పత్తికి సంబంధించిన విషయాల్లో క్రమశిక్షణ, బాధ్యత అనేవి చెప్పుకోదగ్గ స్థాయిలో వున్నాయని తేలింది. ఈ విషయాన్ని పరిశీలిస్తే సామాజిక జంతువైన మానవుడి కంటే మిగిలిన జంతువులు కామపరంగా ఉన్నత స్థితిలో వున్నాయని చెప్పవచ్చు.

సముద్రజీవుల పై పరిశోధించిన ప్రఖ్యాత శాస్త్రవేత్త డా॥ బార్డ్ తాను ఐర్లండ్‌లో నివసించే సమయంలో "స్టికెల్ బాక్" అనే సముద్రచేప గురించి అధ్యయనం చేశారు. ఆయన అభిప్రాయంలో ఈ చేప నుంచి మానవుడు నేర్చుకోదగిన జ్ఞానం ఎంతో వుంది. సంతానాన్ని ఎప్పుడు, ఎలా కనాలి? అనే విషయాన్ని ఈ చేపలకు మానవుల కంటే నిర్దిష్టమైన పద్ధతి వుంది. ఈ జాతి చేపలలో స్వశక్తి మీద ఆధారపడి జీవిస్తూ ఆరోగ్యంగా వున్న మగచేపలు మాత్రమే సంపర్కానికి సిద్ధమౌతాయి. ఈ రకమైన మగ చేపలు, ఆడచేపను వెతుక్కుంటుంది. కానీ తాను యిల్లు (గూడు) నిర్మించుకొన్న తర్వాత మాత్రమే దానితో సంపర్కం జరుపుతుంది. ఈ చేప తన ఇంటిని సముద్రపు మొక్కలను తను ఉత్పత్తి చేసే జిగురుపదార్థంతో కలిపి నిర్మిస్తుంది. ఈ యింటిని తన రాబోయే కుటుంబం కోసం సముద్రాంతర్గత భాగంలో సురక్షిత ప్రాంతంలో చక్కగా నిర్మిస్తుంది. ఈ మగచేప ఓర్పు, శారీరక శ్రమ, బాధ్యతాయుతమైన ఆలోచనలను, మానవుల్లో బాధ్యతలను గుర్తించకుండా వివాహమాడాలని తొందరపడే మగవారికి గుణపాఠాలుగా చెప్పవచ్చు. బాల్య వివాహాలని సమర్థించే ప్రబుద్ధులు ఈ విషయం వింటే యేమంటారో? ఒక చేప, మానవుడి కంటే విచక్షణా యుతంగా ప్రవర్తిస్తుందని తెలిసిన తర్వాత కూడా వారు తమవాదం మార్చుకోకపోతే అది సిగ్గుపడాల్సిన విసయం కాదా!

స్టికెల్ బాక్ చేపలమీదే మరో శాస్త్రవేత్త 'ఫ్రాంక్ బక్ లాండ్' కూడా పరిశోధన జరిపారు. ఈ చేప ఇంటి నిర్మాణం, నిర్వహణల మీద వీరి పరిశోధన సాగింది. మగ చేప కేవలం యింటిని నిర్మించటమేగాక, దానికి తన చక్కని పనితనంతో తగినన్ని రంధ్రాలు చేస్తుంది. ఈ రంధ్రాల వల్ల యింటిలోపల నీటి ప్రవాహం క్రమబద్ధంగా వుంటుంది. దానికి తోడు ఈ చేప ఇంటి లోపలి ప్రవాహ వేగానికి అనుగుణంగా తన శరీరాన్ని కదుపుతూ తన యింటిలోని ఆక్సిజన్ (ప్రాణవాయువు) శాతాన్ని స్థిరంగా వుండేటట్లు చేస్తుంది. తన సంపర్కం వల్ల గర్భం దాల్చిన ఆడచేపపట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది కూడా. అంతేగాక తమ పిల్లలకు తగిన సంరక్షణను మగచేపే

చేస్తుంది. ఆఖరికి తన సంతతి కోసం తన చిన్న యింటిలో పై కప్పు నుంచి ఉయ్యాలను కూడా తయారుచేస్తుంది చేప.

ఓర్పు, బాధ్యతలను పంచుకొనే తత్వం, క్రమశిక్షణ, నిజాయితీ మొదలైన గుణాలను చెప్పుకోవాల్సివస్తే స్టికెల్ బాక్ చేప వంటి ఉదాహరణలే మరికొన్ని చెప్పుకోవచ్చు. అవి కివి, పెంగ్విన్, ఈము, ఆస్ట్రిచ్, మొదలైన పక్షులు. ఆఖరికి చీమల వంటి చిన్న కీటకాలు కూడా తమకంటే పెద్దవైన జీవులకన్నా పైన పేర్కొన్న విషయాలలో ఉన్నతంగా వున్నాయి. మరి ధర్మాన్నీ, సిద్ధాంతాల్నీ గుడ్డిగా నమ్ముతూ భర్త సేవే తన పరమావధిగా భావించే తరించే ఆడవాళ్ళు ఉన్నప్పటికీ మగవాడు భర్తగా తన భార్యకు తగినంత సహకారాన్ని ఎందుకు ఇవ్వలేకపోతున్నాడు?

ఋషులచేత నిర్మించబడిన ఈ సాంఘిక వ్యవస్థ లక్ష్యం, కుటుంబాలు, సంఘం సంతోషంగా ఉండటమే. వ్యక్తిగతమైన అభివృద్ధి దీని మరో లక్ష్యం. ఈ ఋషి నిర్మిత సాంఘిక వ్యవస్థలో మొదటి దశ బ్రహ్మచర్యం. ఇది పురుషుడికి 25 సంవత్సరాలు వచ్చేవరకూ ఉంటుంది. ఈ దశలో పురుషుడు జ్ఞాన సముపార్జన కోసం విద్యార్థి దశలో ఉంటాడు. (మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం, తన గురించీ పరిసరాల గురించీ తగిన జ్ఞానం, గౌరవనీయ పద్ధతులు, స్వశక్తిపై విశ్వాసం, జీవనోపాధి, సమాజంలో గౌరవనీయ వ్యక్తిగా వుండేందుకు తగిన శిక్షణ మొదలైనవి ఈ దశలో అతడు నేర్చుకుంటాడు). **ఈ దశను సమర్థవంతంగా అధిగమించిన వాడిని మాత్రమే వివాహానికి అనుమతిస్తారు.** (ఆ వ్యక్తి నేపథ్యం, అతడు బ్రహ్మచర్యంలో నేర్చుకొన్న ప్రత్యేక విషయాలకు తగిన కుటుంబపు కన్యను అతడికి భార్యగా నిర్ణయిస్తారు.) పెళ్ళి అనేది ఒక పవిత్రమైన వ్యవస్థ. ఈ వ్యవస్థలో భార్యాభర్త అనే జంట కలసి, పరస్పర సహకార భావంతో, కష్టపడి జీవించే స్వభావం కలిగి, పరస్పరానందాభివృద్ధితో బాటుగా సంఘపు శాంతి, అభివృద్ధికి ప్రయత్నిస్తారు.

వివాహ వ్యవస్థలోని పవిత్రతని ఈ ఆధునిక యుగంలో తిరిగి కల్పించాలి. భార్యాభర్తల మధ్య పరస్పర గౌరవాన్నీ పవిత్ర స్నేహ సంబంధాన్నీ కల్పించటం వలన ఈ వివాహ వ్యవస్థ పవిత్రతని పునరుజ్జీవింప చేయవచ్చు.

4. స్త్రీ పురుష శక్తుల ముఖ్య బంధం

మానవ శరీరంలో మస్తిష్కం , జ్ఞానేంద్రియాలు అనేవి రెండూ అతి ముఖ్య ప్రాణశక్తికి ఆధార భాగాలు, అత్యంత వేగంగా తిరుగుతున్న భూమి తన యొక్క సహజ స్వరూప తత్త్వాలు కోల్పోకుండా వుండేందుకు భూమి యొక్క ఉత్తర దక్షిణ ధృవాలు ఎలా సహకరిస్తున్నాయో, అలాగే మానవ దేహంలో జరిగే అన్ని ప్రక్రియలనూ క్రమబద్ధీకరించి శరీర సహజతత్త్వం నిలపటంలో మెదడు, జ్ఞానేంద్రియాలు సహకరిస్తాయి.

మెదడు, నాడీవ్యవస్థను నియంత్రిస్తుంది. ఇదే దేహం, బుద్ధిలో వివేకానికి ఆధారం.

క్రింది ధృవంగా భావించే జ్ఞానేంద్రియం కూడా జీవ అయస్కాంత, జీవ విద్యుత్ శక్తులతో సమ్మిళితమై వుంటుంది. దీనిని సరిగా నియమబద్ధంగా ఉపయోగిస్తేనే దేహంలోని లిగమెంట్స్, హార్మోన్‌లు సరిగా నిర్వహించ బడతాయి.

శరీరంలోని జీవక్రియలన్ని వాటికవే నిర్వహింపబడటానికీ, బుద్ధికి సంబంధించి మానసిక స్థితులు కూడా వాటికవే సమర్థంగా నిర్వహించ బడటానికీ మెదడునీ, జ్ఞానేంద్రియాన్నీ సంతులనంగా ఉపయోగించటమే మార్గం.

మెదడు ప్రాముఖ్యతా, దానిని నియత్రించటం అనేవి సాధారణంగా అందరికీ తెలిసనవే. ఆలోచనలు ఎక్కువైనప్పుడు వాటిని వదిలివేయడం, గాఢ నిద్ర, సరదాగా చేసే విహారాలు మొదలైన వాటివల్ల మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. కానీ, జ్ఞానేంద్రియాన్ని మాత్రం మనం తీవ్ర ఉద్రిక్తత నుంచీ, సంఘర్షణ నుంచీ నిరుపయోగ స్రావాల నుంచీ కాపాడటానికి ఏ విధంగానూ ప్రయత్నించం.

మెదడు, కఠినమైన కపాలం లోపల రక్షించబడుతుంది. మానవుడి

శారీరక, మానసిక వివేకశక్తి అతడి శరీరపు ఉన్నత ధృవం (మెదడు)లో వుంటుంది. కావున అది అతి ముఖ్యమైన భాగం, దీనిలోని సూక్ష్మశక్తి కేంద్రమైన సహస్రారాన్ని పురాణాల్లో క్షీర సాగరంలోని మహా విష్ణువుగా పోల్చారు. మానవుడు ఇంద్రియ, అతీంద్రియ శక్తులు సాధించటానికి ఈ కేంద్రమే మూలం. ఈ కేంద్రం మానవుడి మెదడులో సూక్ష్మంగా వుండి శరీరమనే గృహంలో వున్న జీవితాన్ని నిర్దేశిస్తుంది.

మెదడుకు వ్యతిరేకదిశలోని నిమ్న ధృవం కూడా తక్కువ శక్తి గలదేమి కాదు. ఈ కేంద్రం (నిమ్న ధృవం) జ్ఞానేంద్రియాలలో వుంటుంది. ఇది కేవలం మలినపూరిత కామాన్ని తీర్చే కేంద్రం మాత్రం కాదు. ఈ అవయవాలు సున్నితమైన ఊరువుల మధ్య ఉదరము క్రింద వుండటమే వాటి సున్నితత్వాన్ని తెలుపుతాయి. ఈ జ్ఞానేంద్రియశక్తి కేంద్రం మెదడు వెలువరించిన జీవవిద్యుత్ ప్రకంపనల్ని స్వీకరించి క్రమబద్ధం చేస్తుంది. దీనివల్ల కలిగే బహుముఖ ప్రయోజనాలన్ని ఈ నిమ్నధృవం పర్యవేక్షిస్తుంది. దేహంలోని హానికర వ్యర్థాలని విసర్జింప చేయటంలోనూ, దేహానికి అవసరమైన జీవాయస్కాంత తరంగాల తయారీలోనూ, ఈ కేంద్రం నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది. **నిమ్న ధృవంలోని సూక్ష్మశక్తి కేంద్రం (మూలాధారం) అనేది మానవుడి యవ్వనం, ఓజస్సు చురుకుదనం, జిజ్ఞాస,శక్తి, ఆయుష్షు మొదలైన వాటికి ఆధారం.** నిమ్న ధృవ కేంద్రపు సాధారణశక్తిని కోల్పోకుండా వుండాలంటే, భౌతిక, స్పర్శ, ఉద్రేక స్థాయిలను నియంత్రించాలి. ఈ నిమ్న ధృవానికి కూడా సరియైన సంరక్షణ, గౌరవాల్ని మెదడుకు యిచ్చినట్లే ఇవ్వాలి.

పురుషునిలోని 'ప్రాణ' స్త్రీలోని 'జడత' అనే శక్తులు ప్రాణాధర శక్తిలోని స్థితిశక్తి (Potential) గతిశక్తి (Kinetic) రూపాలే. ఆధ్యాత్మ సాహిత్యంలో వీటిని అగ్ని, సోమగా వర్ణించటం జరిగింది.

ఈ వ్యతిరేక శక్తుల నుండి ధనాత్మక, ఋణాత్మక జీవ విద్యుదావేశాలు తయారవుతాయి. మానవ జీవితంలో ఈ రెండు విద్యుత్‌ల పరస్పర సహకారం

అవసరం. పురుషునిలో లేదా స్త్రీలో ఆలోచనాత్మక విచక్షణను ఈ శక్తులు కల్పిస్తాయి. ఆధిక్యత లేదా అహం అనేది పురుషుడు లేదా స్త్రీలలో ఎవరిలోనైనా ఉండవచ్చు. దీనిని అధిగమించి పరస్పర సహకార భావం పెంపొందించు కుంటే భార్యభర్తల నడుమ స్పర్థలు, ఎదురు దాడులు, అక్రమ సంబంధాలు వుండవు. పరస్పరం మానసికంగా భార్యభర్తలు ఆధారపడి వుండటం అనేది ఆనందదాయక జీవితానికి తాళం చెవి వంటిది. నూతన దంపతులు దీని ప్రాముఖ్యతను గుర్తించి ఈ శక్తిని దుర్వినియోగపరచరాదు. అదుపులేని కామాన్ని తీర్చుకోవటంలో అధికంగా కామాన్ని ఆశ్రయించటం వల్ల శక్తి దుర్వినియోగం అవుతుంది. నూతన దంపతులు దీనిని నియంత్రించాలి.

పురాణాలలో శ్రీకృష్ణుని అసంఖ్యాకమైన భార్యలు, ద్రౌపదికి వున్న ఐదుగురు భర్తలు మొదలైన కథల్ని ఆధునిక మేధావులు కొందరు అవమాన కరమైన కథలుగా వాదిస్తున్నారు. కానీ పైన పేర్కొన్న పాత్రలు నిజానికి ప్రతీకాత్మకాలు. ఇవి వివిధ రకాలైన ఆధ్యాత్మశక్తులు. అంతేతప్ప మర్త్యులు రూపాలు కాదు. ఈ కథల్నే చారిత్రాత్మకంగా పరిశీలిస్తే ఈ పాత్రలన్నీ ప్రాచీన సమాజానికి చెందినవి. ఆకాలంలో ప్రతివారూ ఆధ్యాత్మిక ఉన్నతి గలిగినవారే కనుక వారిలో శారీరక తుచ్ఛ వాంఛలు, అక్రమ సంబంధాలు, అధిక కామ తృష్ణ మొదలైన నీచ విషయాలకు తావు లేనేలేదు.

మధ్యయుగంలోనూ, ఆధునిక యుగంలో కూడా చరిత్రను నిశితంగా గమనిస్తే ఇలాంటి సాంఘిక ఆచారాలు కన్పిస్తుంటాయి. ఒక పురుషుడికి అనేక మంది భార్యలుండటం (ప్రపంచ యుద్ధాల తర్వాత జర్మనీలోని కొన్ని ప్రాంతాలలో), చాలా మంది పురుషులకు కలిపి ఒకే భార్య వుండటం (కొన్ని దశాబ్దాల క్రితం హిమాలయ ప్రాంతపు గ్రామాలలో), ఇలాంటి ఆచారాలు ఆయా ప్రాంతాలకే పరిమితమైన ఆచారాలు మాత్రమే. ఆయా ప్రాంతాల సాంఘిక, రాజకీయ పరిస్థితులలోని విలక్షణత వల్ల ఇలాంటి ఆచారాలు ఏర్పడ్డాయి. (యుద్ధాలలో పురుషులు మిక్కిలిగా చనిపోయి పురుష జనాభా తగ్గటం / ప్రబల వ్యాధుల వల్ల (స్త్రీలు/పిల్లలు మరణించటం) ఇలాంటి

నియమాలు, కట్టుబాట్లు అనేవి సంఘం ఆమోదించినవే. ఐతే యిలాంటి కట్టుబాట్లని సమాజం ఎప్పటిదాకా ఆమోదిస్తుందీ అంటే పైన పేర్కొన్న ఆచారాలలోని భార్యాభర్తల మధ్య నిజాయితీ గల బంధం ఉండీ వారు అక్రమ కామసుఖాలకు అర్రులు సాచనంతకాలమే, మధ్యయుగాల కాలదృష్టితో చూస్తే ఏవిధంగానైనా అధిక కామతృష్ణ అనేది ప్రమాదమే. ఒక జంట వారు భార్యాభర్తలైనా సరే వారి మధ్య విశృంఖలత్వం కూడనిదే. ఈ పరిస్థితుల్లో బహుభార్యాత్వం, బహుభర్తృత్వం అనేవి కూడా కొద్ది కాలంలోనే కనుమరుగయ్యే ఆచారాలనే చెప్పాలి.

4.1 క్రమశిక్షణాయుత వివాహజీవితం :

స్త్రీ పురుషుల మధ్య వుండే శారీరక సంబంధం (సంయోగం)లో పరస్పర ప్రాణశక్తులు ప్రవహిస్తాయి. ఈ ప్రవాహం అధిక ప్రాణశక్తి గల శరీరం నుండి అల్పప్రాణ శక్తి గల శరీరంలోకి ప్రవహిస్తుంది. అందువల్ల కామక్రీడ ఫలితంగా సుఖవ్యాధుల భయంతోబాటు ఉన్నతశక్తి స్థాయి గల స్త్రీ లేదా పురుషుని శక్తి నిమ్నశక్తి స్థాయి గల స్త్రీ లేదా పురుషునిలోకి ప్రవహించి, ఉన్నతశక్తి స్థాయి గల స్త్రీ లేదా పురుషుని మానసిక / ఆధ్యాత్మిక శక్తులు తగ్గిపోతాయి. కనుక వివాహం కోసంవధూవరుల ఎంపికలో బాహ్య సౌందర్యం, ఆస్తిపాస్తులు చూసికాక వారి వారి ప్రవర్తన, జీవన విధానం, మానసిక, ఆధ్యాత్మిక స్థాయి, ప్రాణశక్తులను గమనించి వారికి వివాహం జరపటం ఉత్తమం.

ముఖ్యంగా మంచి మనోశక్తి, అసాధారణ మేథ గలవారు కామపరంగా చాలా జాగ్రత్తగా వుండాలి. సంయోగంలో సహజంగానే వీరు తమ శక్తి స్థాయిలను కోల్పోతారు. అందువలన వీరు తమ ప్రాణశక్తిని కాపాడు కోవాలి. సమానశక్తి స్థాయిలున్న జంట కూడా భౌతికంగా సూక్ష్మస్థాయిలో తమ తమ శక్తులను కోల్పోయే ప్రమాదం వుంది. ఈ విధమైన శక్తి నష్టం వలన తెలివితేటలు, జ్ఞాపకశక్తి, మేధస్సు, చురుకుదనం, నిలకడ, నిర్ణయశక్తి, మెదడు యొక్క ఖచ్చితత్వం, రోగనిరోధకత తగ్గటం, ఇంకా... ఇతర శారీరక ఆరోగ్య

సమస్యలు ఏర్పడతాయి. కనుక శృంగారపరమైన కోరికల్ని వీలైనంత తక్కువ స్థాయిలో ఉంచుకోవాలి.

ఈ కాలంలోని క్రమశిక్షణారాహిత్యము, నైతికంగా పతనమైపోయిన సమాజ వాతావరణంలో ప్రతివారూ కామ ప్రకోపాలకి గురికావటం జరుగుతుంది. ఎవరికైతే మంచి ఆత్మ నిగ్రహం, నైతిక విలువల మీద గట్టి నమ్మకం ఉంటుందో వారు ఈ పరిస్థితుల నుంచి తమ మనసును మళ్ళించుకోవటం ద్వారా అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్త పడటం ద్వారా ఈ సమస్య నుండి బయటపడతారు.

ఆరోగ్యకరమైన స్థితి (బుద్ధి, శరీరాలకు) ఇష్టపూర్వకత అనేవి లేకుండా సాధారణంగా సంయోగక్రియ జరగదు. కానీ కొన్ని అసాధారణ, అసంతులన పరిస్థితుల్లో సంయోగం జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇలాంటి సంయోగం నాడీవ్యవస్థ మీద దుష్ప్రభావాన్ని చూపుతుంది. మానసిక అసంతులనం వల్ల ఏర్పడే రుగ్మతలైన అతినిద్ర, మైగ్రేన్, మూర్ఛ, మతిమరుపు, పిచ్చి, చపలత్వం, శీఘ్ర కోపం మొదలైనవి పై కారణం వల్ల రావచ్చు. ఇటువంటి కోపం మొదలైనవి పై కారణం వల్ల రావచ్చు. ఇటువంటి రుగ్మతల వల్ల చాలా కొద్ది సందర్భాలలో హృదయం తన పని తాను సక్రమంగా చేయలేకపోవచ్చు కూడా.

ఇప్పటి వరకూ మనం చర్చించినదంతా ఆధ్యాత్మిక పార్శ్వమే. మరో పార్శ్వంలో చెప్పాలంటే వైవాహిక జీవితపు సుఖ సంతోషాలకు జ్ఞానేంద్రియాల కలయిక ముఖ్యమైనది. అయితే కేవలం శారీరక సుఖమే వైవాహిక జీవితంలో ఆనందమివ్వదు. దానితోబాటుగా వారు తమ ఆలోచనలు, భావాలలో స్వచ్ఛతను కలిగి వుండటం, పరస్పర మానసిక వికాసం కోసం అంకిత భావంతో కృషి చేయటం, పరస్పర మానసిక వికాసం కోసం అంకిత భావంతో కృషి చేయటం. పరస్పర నమ్మకం, స్నేహపూర్వక సహకారం, ఆరోగ్యవంతమైన హాస్య ప్రియత్వం అనేవి భార్యాభర్తల మధ్య ప్రేమ, ఆప్యాయతల్ని పెంచటానికి ఎంతో అవసరం.

పుట్టబోయే బిడ్డ యొక్క శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాలు, ఆ బిడ్డ యొక్క తల్లిదండ్రుల ప్రాణశక్తులు ఎంత ఆరోగ్యంగా, ఎంత పవిత్రంగా మిళితమవుతున్నాయి అనే దానిమీద ఆధారపడి వుంటాయి. **ఈ కలయికలో ప్రాణశక్తుల అసంతుల్య సంయోగం వల్ల వారి సంతతికి అంటువ్యాధులు, అసహజమైన వైకల్యాలు వచ్చే అవకాశం వుంది.** సంతాన ప్రాప్తి అనేది తల్లిదండ్రులకు వారి జీవితంలో అత్యంత ముఖ్య సంఘటన. **క్రమశిక్షణా యుతమైన వైవాహిక జీవితంలో సరైన సమయంలో భార్యాభర్తలిద్దరూ వివేకవంతమైన నిర్ణయం తీసుకున్న తర్వాత సంతాన ప్రాప్తికి మూలబీజం పడుతుంది.** సమాజంలోని వివిధ బాధ్యతలు, పరిణామాలతో బాటు తల్లిదండ్రులు తమకెప్పుడు సంతానం కావాలో ఆత్మ విశ్లేషణ చేసుకోవటం తప్పనిసరి. ఇలాంటి నిర్ణయం తర్వాత, బిడ్డ కోసం జరిగే సంయోగం అనేవి ప్రత్యుత్పత్తి కోసం జరిగే ఒక శాస్త్రీయ ప్రయోగం మాత్రమే. ఈ విషయంలో భార్యాభర్తల వల్ల జరిగితే వారికి తప్పకుండా మంచి సంతానం కలుగుతుంది.

4.2 జీవ విద్యుత్ ఫలితాలు :

శాస్త్రీయ దృష్టితో చెప్పాలంటే కామక్రీడ అనేది ఈ క్రీడలో పాల్గొన్న శరీరాలు ఉత్పత్తి చేసే జీవవిద్యుత్ శక్తుల పరస్పర మార్పిడి అనాలి. ఈ జీవ విద్యుత్ వెలువడటానికి మూలమైన జ్ఞానేంద్రియం, దానికి సరిగా వ్యతిరేక విద్యుత్‌శక్తితో నింపబడిన జ్ఞానేంద్రియం యొక్క స్పర్శతో ఉద్రిక్తమౌతుంది. **కామక్రీడలో తృప్తి కలగటానికి కారణం ఈ రెండు వ్యతిరేక విద్యుదావేశాల మధ్య ఆకర్షణే.** ప్రాణశక్తి (Vital energy) అధికంగా వుండే యవ్వనదశలోని శరీరాలకి ఈ సుఖం అధికంగా ఉంటుంది.

పైన పేర్కొన్న సంపర్కం గురించిన పరిశోధన 'ప్రాణ-జడత్వ', అగ్ని – సోమ అనే జీవవిద్యుత్ శక్తుల ఉపయోగకరమైన, హానికరమైన, ఫలితాలని విశ్లేషించటంలో ఉపయోగించింది. సంపర్కంలోని రెండు శరీరాలకి సంబంధించిన మంచిగుణాలు, బలహీనతలు పరస్పరం ఒక శరీరం నుండి మరో శరీరానికి ప్రవహించవచ్చు. కనుక ఈవిధమైన పనులను శాస్త్రీయ

దృష్టి కలిగి తగు జాగ్రత్తతో జరపటం అవసరం. సాధారణంగా వచ్చే శారీరక రుగ్మతలు (ఇన్‌ఫెక్షన్‌లు), సాంఘికంగా గౌరవహాని మొదలైన నష్టాలతో పోలిస్తే, అక్రమ సంబంధాలలో విశృంఖల కామవాంఛ గల స్త్రీ లేదా పురుషునితో కలవటం వల్ల కలిగే పరోక్ష ఫలితాలు తీవ్ర అనర్థదాయకాలు అని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

దేహంలోని జీవ విద్యుచ్ఛక్తి తరంగాలను మెదడు నియంత్రిస్తూ ఉంటుంది. ఈ తరంగాల తీవ్రతనూ, సామర్థ్యాన్నీ నియంత్రించటం అనేది మనిషి మానసిక, ఆధ్యాత్మిక స్థాయిల మీద ఆధారపడి ఉంటుంది. **క్రమశిక్షణా యుతమైన నైతిక జీవనాన్ని సాగిస్తూ తనలోనూ తన జీవిత భాగస్వామిలోనూ వివేకాన్నౌత్యం కోసం చేసే యత్నం వల్ల వారి సంయోగంలో ప్రాణశక్తి పవిత్రమై శక్తిపాతంలాగా ప్రవహించి వారిని ఉన్నతుల్ని చేస్తుంది.**

శక్తిపాతం అంటే ఆధ్యాత్మిక గురువు అర్హుడైన శిష్యునికి తనలోని ప్రాణశక్తిని శిష్యుని స్థాయిని బట్టి తగినంతగా అతని శరీరంలోనికి ప్రసరింప చేయటం. ఉదాహరణకి స్వామి రామకృష్ణ పరమహంస చేత నరేంద్రునికి ఇవ్వబడిన శక్తిపాతమే ఆయనని స్వామి వివేకానందగా మార్చింది. చాణుక్యుని శక్తిపాతమే చంద్రగుప్తుని సమైక్య భారతపు పరాక్రమశాలియైన చక్రవర్తిగా మార్చింది.

తల్లిదండ్రులు తమలోని ఉన్నతి చెందిన వివేకపు స్థాయిని, సంయోగాన్నీ శాస్త్రీయ ప్రయోగంగా భావించి తమ శరీరాలలోని జీవ విద్యుచ్ఛక్తిని తమ ద్వారా ఉద్భవించే శిశువుకు శక్తిపాతంగా అందించటానికి నియంత్రించబడిన వారి కామం తోడ్పడుతుంది.

తమకు కలగబోయే బిడ్డలకు శక్తిపాతం అందించాలని భావించే తల్లిదండ్రులు సంయోగాన్ని ఒక శాస్త్రీయ ప్రయోగంగా భావించటమే ఒక సాధన. **ఈ సాధన చేసే వారికి తప్పనిసరి నియమం ఏమిటంటే వారు సహజ కామోద్రేకాలని, సంయోగాన్నీ నియంత్రించటమే.**

స్త్రీ పురుష ప్రాణశక్తుల సంయోగం అనేది ఒక అద్భుత సంఘటన. నియంత్రిత కామం ద్వారా సత్ఫలితాలను పొందాలా! లేక విశృంఖల కామం ద్వారా విషఫలితాలు పొందాలా! అనేది స్త్రీ పురుషుల చేతుల్లోనే వుంది.

5. మహత్తర కామ శక్తి - స్వయం ప్రేరణ

ప్రాచీన భారతీయ ఋష/లు పేర్కొన్న ప్రకారం కామము దైవత్వము అనేవి మనోజములు లేక మనసిజములు అనగా ఎచటి నుండో ఉద్భవించినవి లేక మనసు నుంచి ఉద్భవించినవి అని అర్థము. కనుక **కామానికీ, దైవత్వానికీ మూలమైన మనసును క్రమశిక్షణతో వుంచటం ముఖ్యం.**

జ్ఞానేంద్రియాల అదుపుకోసం అనేక యోగాభ్యాసాలున్నాయి. ఈ **అభ్యాసాలన్నీ మనసుకి సరియైన శిక్షణ ఇవ్వటంతోనే మొదలవుతాయి.**

కామానికి సంబంధించిన ప్రేరణలూ, కోరికలు అనేవి మెదడు నుంచి వెలువడే ప్రచోదనాల వల్ల కలుగుతాయి తప్ప శారీరకమైన ఆకృతిని బట్టి కలిగేవి కావని ఆధునిక వైద్య / మానసిక శాస్త్ర ఫలితాలు పేర్కొంటున్నాయి. పిట్యూటరీ గ్రంధి కొన్ని హార్మోన్లను స్రవిస్తుంది. అవి కామప్రేరణకు సంబంధించిన శారీరక / జీవరసాయన చర్యలను, ఆ చర్యల ఫలితంగా కలిగే జ్ఞానేంద్రియ స్పందనల్నీ నియంత్రిస్తాయి. పిట్యూటరీ స్రవించే హార్మోన్ల విడుదల, వాటి పెరుగుదల తగ్గుదలకూ మానవుడి మానసిక పరిస్థితులూ, అంతర్గత బుద్ధి స్థాయి అనేవి బాధ్యత వహిస్తాయని డా॥ హెర్మైన్సెన్, డా॥క్రూస్చెన్స్ అనే శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

డా॥ థెరసీవాన్డేవ్, చికాగో ఇన్‌స్టిట్యూట్‌లో చేసిన మానసిక పరిశోధనలు. డా॥ రూయిన్ స్టీన్ చేసిన జీవ రసాయన పరిశోధనలు స్త్రీ మనస్తత్వానికీ ఆమె ఋతుచక్రాన్ని నియంత్రించే హార్మోన్ల విడుదలకూ సంబంధం వుందని తెలిపాయి. స్త్రీ ఋతుసమయానికి దగ్గరగా వున్నప్పుడు ఆమె మనస్తత్వంలో అసాధారణత్వం కన్పిస్తుంది. కోపం, చికాకు, ఆత్మ న్యూనత మొదలగు లక్షణాలు ఈ సమయంలో స్త్రీలో కన్పిస్తాయి.

గతంలోని పరిశోధనలు, స్త్రీకి సంబంధించిన వాతావరణం, భౌతిక రసాయన ధర్మాలు, హార్మోన్ల పెరుగుదల స్థాయిలు, యవ్వనారంభదశ మొదలైన విషయాలను దృష్టిలో వుంచుకొని జరిగాయి. ఆధునిక పరిశోధనలు కామ ప్రవృత్తి మీద జీవరసాయన ప్రభావం గురించి జరిగాయి. ఈ క్రొత్త పరిశోధనలు తమ దృష్టిని న్యూరోఫిజియోలాజికల్, న్యూరో బయోలాజికల్ ఫలితాలు మీద సారించాయి. ఈ పరిశోధనలో ముఖ్యమైన పరిశీలన మెదడులోని జీవ విద్యుత్ చర్యల గురించి జరిగింది. మెదడులోని వివిధ పరిస్థితుల కనుగుణంగా (కోపం, శృంగారపు ఆలోచనలు, డిప్రెషన్, హాస్యం, సాధారణ స్థితులు, తీవ్ర ధ్యాన స్థితి) మెదడులోని న్యూరో బయో ఎలక్ట్రిసిటీ (నాడీ జీవ విద్యుత్) మారుతుందని ఈ పరిశీలనలో ఋజువైంది.

ఈ నాడీ జీవ విద్యుత్ ప్రచోదనాలు వివిధ హార్మోన్ల ఉత్పత్తిని ఉత్తేజ పరుస్తాయి. కామ శృంగార భావనలు, కామాన్ని ప్రేరేపించే హార్మోన్ల చర్యలపై జీవ విద్యుత్ ప్రభావాలను పెంచుతాయి. సాధారణ భావనలు లేక నూతన కార్యకలాపాలలో నిమగ్నమైనప్పుడు ప్రకటితమయ్యే జీవవిద్యుత్ తరంగాలు భిన్న రకాలుగా వుంటాయి. తీవ్ర యోగాభ్యాసం వలన ఈ విద్యుత్ తరంగాల ఉత్తేజితత్వం కనిష్ట స్థాయికి పడిపోతుంది. అంతేకాక ఈ స్థితిలో సరికొత్త నాడీచోదకాలు, హార్మోన్లూ శరీరంలో గుర్తించబడతాయి. **యోగ, ధ్యానాల తీవ్ర అభ్యాసం ద్వారా ప్రతివారూ ఎడ్రినల్, ఎండోక్రైన్ గ్రంథుల నుండి విడుదలయ్యే డోపమైన్, ఎపీనెఫ్రిన్ అనే హార్మోన్ల ఉత్పత్తి స్థాయిలను అవసరాన్ని బట్టి హెచ్చించటం, తగ్గించటం చేయవచ్చు.**

అండము, వీర్యకణాలలోని ఎలక్ట్రోస్టాటిక్ ఆవేశాలు పుట్టబోయే సంతతి యొక్క లింగ నిర్ధారణ చేస్తాయి. స్త్రీ అండకణాలలో ఋణావేశపు ఆధిక్యత, పురుష వీర్యకణాలలో ధనావేశాధిక్యతా వుంటాయి. పురుష సంయోగబీజం (తండ్రి) యొక్క సెక్స్ క్రోమోజోము పుట్టబోయే శిశువు లింగ నిర్ధారణలో ప్రముఖపాత్ర వహిస్తుందనే విషయం తెలిసిందే. వీర్యకణాలలో ధన, ఋణావేశాలు రెండూ ఉంటాయి. **అండకణాలలో ఋణావేశం నిండి ఉంటుంది. ఋణావేశం**

గల అండంలో కలిసే వీర్యకణంలోని విద్యుదావేశం మీద పుట్టబోయే శిశువు లింగ నిర్ధారణ ఆధారపడి ఉంటుంది. వీర్యకణాలలోని ధన / ఋణావేశ కణాలలో రసాయన చర్య ద్వారా ఒకేరకపు విద్యుదావేశ కణాలని మాత్రమే ఉండేటట్లు చేసిన ప్రయోగాలన్నీ పెద్ద సంఖ్యలో విఫల మయ్యాయి. డా॥ శ్రీమతి వి.ఎన్. ష్రోడర్, డా॥ ఎన్.కె. కోల్‌స్టోవ్ అనే రష్యన్ శాస్త్రజ్ఞులు కుందేళ్ళపై ఈవిధమైన ఎలక్ట్రో ఫోటాసిన్ ప్రయోగాలు జరిపి సత్ఫలితాలు పొందారు.

డా॥ మాన్యువల్‌గెడిన్, డా॥ లెవిన్ అనే యు.కె. శాస్త్రవేత్తలు మానవుని బీజకణాల (Germ cells) యొక్క ఎలక్ట్రో ఫోరెసిస్‌పై ప్రయోగాలు జరిపి అభినందించదగ్గ ఫలితాలు సాధించారు. ఈ ప్రయోగాన్ని ఇన్‌విట్రో ప్రయోగ మంటారు. నపుంసకత్వాన్ని నయం చేయటం, పుట్టబోయే శిశువు లింగ నిర్ధారణను ముందుగానే చేయగలగటం దీనిలో సాధ్యమైంది.

డా॥ ఎల్. ఛాట్యులస్ (కొలంబియా విశ్వవిద్యాలయం) జరిపిన ఇన్విట్రో ప్రయోగంలో వెయ్యి వీర్యపు నమూనాలు సేకరించి పరిశోధించగా అన్ని నమూనాలలోనూ వీర్యకణాలలోని ధన, ఋణావేశాల భాగాలలో ఏదో ఒక రకం విద్యుదావేశం గల భాగాలు మాత్రమే కల్పిత విద్యుత్‌క్షేత్రానికి స్పందించాయి.

m-vivo పద్ధతిలో కల్పిత విద్యుత్ క్షేత్రాల నిర్వహణా బీజకణాల కదలికల శాతం, ఏ విద్యుదావేశపు కణాలు కదిలాయి అనే విషయాలన్నీ కూడా వివిధ రకాల హార్మోన్ల చేత నియంత్రించబడతాయి. ఈ హార్మోన్ల విడుదల అనేది మెదడులోని వికేకపు స్థాయి మీద ఆధారపడి వుంటుంది.

సంపర్కంలో పాల్గొనే వ్యక్తి యొక్క అంతర్గత, ఆధ్యాత్మిక స్థాయిని బట్టి అతడి మెదడు స్పందించి కామపు కోరిక, ఉత్తేజాలనే కాక దానికి చెందిన అన్ని చర్యలనూ (మానసిక, శారీరక, జీవ సంబంధ చర్యలు) పిండోత్పత్తి అవకాశాలు, అండంలోని సెక్స్ క్రోమోజోములలో ఎలక్ట్రోస్టాటిక్ ఆవేశాలు (శిశులింగ నిర్ధారణ) మొదలగు అన్ని చర్యలనూ నియంత్రిస్తుంది.

దేహంలో జీవ విద్యుత్, హార్మోన్ల చర్యల కంటే సూక్ష్మంగా దాగివున్న వివేకం, మరింత శక్తివంతమైనది. బ్రహ్మచర్యము, కుండలినీ సాధన అనే యోగ పద్ధతులలో ఈ వివేకశక్తిని అధికంగా వినియోగించుకోవటం లక్ష్యంగా ఉంటుంది.

5.1 కామశక్తి యొక్క మహనీయత :

కామశక్తి అనేది యవ్వనంలో అందరిలో సాధారణంగా వుండే భౌతికశక్తి. ఆధునిక యుగపు ప్రఖ్యాత మానసిక శాస్త్రజ్ఞుడైన డా॥ ఫ్రాయిడ్, కామశక్తిని మానసిక దృష్టి కోణం నుంచి విశ్లేషించారు. కామోద్రేకంలోని మోహం. హింస, నేర ప్రవృత్తి (మానభంగం వంటివి) మొదలైనవన్నీ వినాశ కరమైన కామపు ఫలితాలని తెలుపుతాయి. క్రమశిక్షణారాహిత్యము, అనైతికత, విలువల లుప్తత, కామ భావనల అనియంత్రణ, జారత్వంతో కూడిన జీవన విధానం మొదలైనవి నేటి సమాజంలో అత్యధికుల జీవితాల్లో ప్రవేశించటం వలన అలాంటి ఫలితాలు వెలువడ్డాయి.

సంతానోత్పత్తిలో సంయోగం అనేది నిర్ణయాత్మక శక్తిగా వుంటుంది. ప్రకృతిలో దీనికంటే ముఖ్యమైన, సృజన పూర్వకమైన, విలువైన సంయోగశక్తి దాగి వుంది. ఈ శక్తి యొక్క సూక్ష్మ రూపాన్ని భారతీయ ఆధ్యాత్మిక రచనల్లో 'కామం' అని నిర్వచించారు. జీవాత్మను అంటిపెట్టుకున్న కోరికలన్నిటికీ ఈ కామమే మూలం.

భగవద్గీతలో తెలిపిన కర్మయోగం 'నిష్కామ' పై దృష్టి పెట్టింది. (నిష్కామ అనగా తన క్రియలకు సంబంధించిన ఫలితాలపై ఎటువంటి సంబంధం లేకుండుట). అన్ని ఆధ్యాత్మికాభ్యాసాలూ ఆత్మశోధన ద్వారా ఎవరికివారు కామాన్ని నియంత్రించుకోవటం, కామం నుండి విముక్తి (కోరికలు, అనుబంధాలని త్యజించటం) అనే విషయాలకు ప్రాముఖ్యతనిచ్చి జీవాత్మ పరమాత్మలో ఐక్యం కావటానికి ద్వారాలని తెరిచాయి. కామదేవుడు, శివుని ఎదిరించి ఓడిపోవటం, శివుడు అతనిని పవిత్రీకరించటం అనేవి, ఇంతకు

ముందు చెప్పబడ్డయి. ఈ కథ క్రమశిక్షణా పూర్వక కామానికి ఉదాహరణ.

బ్రహ్మచర్యంలో క్రమశిక్షణాయుత జీవనం, కామానికి దూరంగా ఉండటం, కామపూర్వక ఆలోచనలకి దూరంగా ఉండటమనే శిక్షణలు ఉంటాయి. ప్రతివారూ తమలోని ప్రాణశక్తిని ఉత్తేజపర్చటానికీ, సక్రమంగా ఉపయోగించటానికి బ్రహ్మచర్యం తగిన సాధన. ఈ ప్రాణశక్తిని 'ఓజస్సు' అని అంటారు. కామపు శక్తి అనంతమైనది. కనుక దానిని అంతర్గతంగా నిలిపి ఉంచే బ్రహ్మచర్య వ్రతం మానవుని ఆధ్యాత్మికాభివృద్ధికి తప్పనిసరి.

బ్రహ్మచర్యం అంటే వివాహము గృహస్థము నుండి పారిపోవటం కాదు. అలాగని స్త్రీ పట్ల కోరికని బలవంతంగా అణచివేయటమూ కాదు. ఒక వేళ అలా భ్రమపడి, బ్రహ్మచారులకు అలాంటి నియమాలు విధిస్తే వారు విశృంఖత్వానికో, కామపూర్వక నేరాలకో సైకోసోమాటిక్ వ్యాధులకో బలైపోతారు. ఏ ఆధ్యాత్మికాంశాలలోనైనా కామం, దానికి సంబంధించిన ఆలోచనల నుండి బుద్ధిని విముక్తి చేయటం తప్పనిసరి అవసరం.

ఇంతకు ముందే పేర్కొన్నట్లుగా **పరిశుద్ధమైన, బాధ్యతాయుతమైన, సంతోషకరమైన పరస్పర విశ్వాసం గల, గౌరవ పూర్వకమైన జీవితం వలన సాధారణమైన దంపతులు కూడా బ్రమ్మచర్య వ్రతాన్ని పాటించగలరు.**

పూర్వకాలంలో ఋషుల భార్యలు/భర్తలు వారి వైవాహిక జీవితంలో బ్రహ్మచర్యాన్ని అంగీకరించారు. ఆ కాలంలో సంయోగమనేది కేవలం సంతానోత్పత్తికి చెందిన సాంఘిక బాధ్యతగా భావించేవారు. వారి బుద్ధి, దేహం, గుణ సముదాయం అంగీకరించిన మంచి తరుణంలో మాత్రమే వారు సంతానం కోసం సంయోగంలో పాల్గొనేవారు. ఆ కాలంలో చాలామంది జ్ఞానులు అవివాహితులుగా వుండి వారి అవసరాలనూ, బాధ్యతలనూ కనిష్ట స్థాయికి నియంత్రించారు. వీరు తమ జీవితాలను సమజోద్ధరణ కోసం త్యాగం చేసి దేశాటన చేసేవారు. భూమిపై గల ప్రతి ప్రాణిలో ఆత్మ విమర్శ కలిగేందుకు గాను తమ సంచారంలో ప్రబోధించేవారు. ఆధ్యాత్మిక యోగాభ్యాసంలో ఉన్నత

స్థితి పొందితే 'కామ' కుండలినీ సాధనగా మార్చబడి జీవాత్మలో దైవత్వాన్ని మేల్కొల్పుతుంది.

5.2 సర్పాకృతి గల శక్తి (కుండలిని) :

యోగాభ్యాసంలో రహస్యమైనదీ, కఠినమైనదీ కుండలినీ సాధన అని పలువురి అభిప్రాయం. కుండలినీ సాధనాతత్త్వం యేమంటే కామ (సూక్ష్మ కామశక్తి)ను నిద్రలేపి, రూపాంతరీకరించి, పవిత్రీకరించటమే.

నిద్రలేపబడిన కుండలినీ శక్తి, కామ భావనలను పవిత్రప్రేమగా, విశ్వాసంగా, కళాత్మక శక్తులుగా, ధైర్యంగా సుగుణాత్మక ఆలోచనలుగా, సహనంగా, బాధ్యతాయుతంగా, పరాక్రమంగా, నిజాయితీగా, సౌందర్యంగా రూపాంతరం చెందించగలదు. స్థూలంగా చెప్పాలంటే కుండలినీ సాధనలో కామశక్తి నియంత్రణ, సక్రమ వినియోగాన్ని ఇలా పోల్చవచ్చు. వర్షపు నీటి ప్రవాహాన్ని ఆనకట్ట ద్వారా నియంత్రించి దానిని కాల్వల ద్వారా పంట పొలాలకు మళ్ళించి బహుళ ప్రయోజనాలు పొందినట్లుగానే **కుండలినీ సాధన ద్వారా కామశక్తిని నియంత్రించి సక్రమ వినియోగం చేయగలం.** ఆధ్యాత్మిక గ్రంథాలలో కుండలినీ శక్తిని మూలాధార చక్రంలో దాగివున్న కామ ఆధార శక్తిగా పేర్కొన్నారు. **(జ్ఞానేంద్రియాల మధ్య లోపలగా కేంద్రీకృతమైన సూక్ష్మశక్తి కేంద్రమే మూలాధార చక్రం) కోరికలు, జిజ్ఞాస, ఆనందాలకు కుండలిని ఉత్పత్తి స్థానం.** దీని శక్తిని ఎగసిపడే సముద్రంతో పోల్చవచ్చు. **"ప్రాణశక్తికి ఆధారము"గా కుండలినిని పేర్కొంటారు.**

యోగ శాస్త్రంలో కుండలినిని మూలాధార చక్రం మీద నిద్రించే ఆడపాముగా పేర్కొన్నారు. జ్ఞానేంద్రియాల ద్వారా విసర్జించబడే స్రావాలన్నీ ఆ పాము యొక్క విషాలుగా వర్ణించారు. **ఆ కుండలినీ శక్తిని నిద్ర లేపి (ఉన్నతుడైన ఆధ్యాత్మిక గురువు పర్యవేక్షణలో సరియైన యోగ విద్య ద్వారా కుండలినీ జాగరణ) ఊర్ధ్వ ముఖంగా ప్రయాణించేటట్లు చేస్తే సూక్ష్మ కామ కేంద్రాలన్నీ ఉత్తేజితమై, సృజనాత్మకత, యవ్వనం, వివేకం, సంతోషం,**

మొదలైన గుణాలు ప్రేరేపించబడి ఆధ్యాత్మిక ప్రగతికి మార్గం సుగమమై అసాధారణ శక్తులు సాధించగలుగుతాము.

ముందే చెప్పినట్లుగా కుండలినీ జాగరణ అత్యంత కఠినమైనది. దీనిని సముద్ర మథనంతో పోల్చవచ్చు. మూలాధారం నుంచి నిద్రలేచిన శక్తి "సుషుమ్నా' నాడి ద్వారా ప్రకంపనాగమనంతో సహస్రారం లోని బ్రహ్మరంధ్రానికి చేరుతుంది. సహస్రారం, తనని చేరిన కుండలినీ శక్తిని తనలో మిళితం చేసుకుంటుంది.

సహస్రారాన్ని పద్మంతో పోల్చి యోగ/ధ్యాన గ్రంథాలు పేర్కొన్నాయి. పద్మం అనేది జ్ఞానానికీ, దివ్య సౌందర్యానికీ ప్రతీక. ప్రాచీన శాస్త్రాలన్నీ లక్ష్మీదేవిని పద్మాసనగా చిత్రించాయి. చతుర్భుజుడైన విష్ణుమూర్తికి ఒక చేతిలో పద్మం వుంటుంది. మిగిలిన చేతుల్లో శంఖు, చక్ర, గదలు వుంటాయి.

సూక్ష్మ దేహంలో సహస్రారం, భౌతిక దేహంలో మెదడు లాంటిదే. కావున **జీవాత్మ నిలిచి వుండే ముఖ్య స్థావరం సహస్రారమే.** ధ్యానంలో ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మ విష్ణు మహేశ్వరుల మహాశక్తి మీద లగ్నమై ఉంటుంది. ఈ శక్తి సూక్ష్మంగా జీవాత్మపై వర్షిస్తుంది. సహస్రారాన్ని దివ్య మార్గదర్శకత్వానికి (సద్గురు) ఆధారంగా చెప్పవచ్చు. యోగసాధనలో 'కుండలినీ జాగరణ'ను బ్రహ్మవిద్య అని పేర్కొంటారు. (Supreme knowledge of the Cosmic Divine Power) ప్రస్తుతం కుండలిని గురించిన వివరణాత్మక సమగ్ర సమాచారం లభ్యం కావటం లేదు. ఉన్నతులైన, ఆత్మజ్ఞాన సాధకులైన సద్గురువులు మాత్రమే కుండలినీ అనుభవాలను కలిగి ఉన్నారు.

మూలాధారంలో దాగివున్న ప్రాణశక్తి స్థాయి పెరిగి అది నిద్ర లేచి, కుండలిని సహస్రారంతో కలియటం వలన ఆధ్యాత్మిక ఉన్నత కలిగి కామశక్తి, దైవిక శక్తిగా మార్చివేయబడుతుంది. ఇదే బ్రహ్మచర్య వ్రతపు విజయానికి పరాకాష్ఠ.

కామశక్తిని పూర్తిగా కామభావనల నుంచి వేరుచేసి, పవిత్రీకరించి

దైవికశక్తిగా మార్చటం ఇక్కడ ప్రధాన విధి. రూపాంతరం చెందిన 'కామ' యొక్క పవిత్ర శక్తి, మానవునిలోని దైవత్వాన్ని మేల్కొలుపుతుంది. కుండలినీ జాగరణలో అతీంద్రియ శక్తుల సాధన, ఆలోచన, స్వచ్ఛత అనేవి శక్తి రూపాంతరీకరణకు భౌతిక నిదర్శనాలు.

6. ప్రేమ - కామనల ప్రభవం

దైవపూరితమైన కుండలినీ శక్తి మాత్రమే కామకళకు మూలమై వుంది. ఇదే ప్రేమకామనలకు సంబంధించిన ఆధ్యాత్మిక మూలసూత్రం కూడా. మూలాధారం నుంచి జాగృతమై పైకి ప్రయాణించిన కుండలినీ శక్తి బ్రహ్మరంధ్రాన్ని (మెదడు మధ్య కేంద్రీకరించబడిన సహస్రారంలోపల వున్న భాగం) చేరటమే కామము యొక్క అంతిమ లక్ష్యంగా పేర్కొనవచ్చు. ఇదే అన్ని కామనలకూ సంబంధించిన పరిపూర్ణమైన లక్ష్యం కూడా. కొన్ని ప్రాచీన గ్రంథాల నుంచి కామకళ, కుండలిని లకు సంబంధించి సేకరించిన శ్లోకాలను అనుబంధం 1,2 లలో పొందుపర్చాము. ఈ శ్లోకాన్నీ కామము యొక్క ఆధ్యాత్మిక, విశ్వవ్యాప్త, దేశీయమైన ప్రభావాన్ని వివరిస్తాయి.

ముందే పేర్కొన్నట్లుగా మానవులందిరిలో మూలాధార చక్రంలో అంతర్గత నిద్రావస్థలో అచేతనంగా వుంటుంది. జ్ఞానేంద్రియాల వెనుక లోపలివైపున సూక్ష్మస్థితిలో వున్న మూలాధారం, ఈ కుండలినీ ఆవాసం గనుకనే సంయోగాన్ని సంస్కృతంలో 'కామక్రీడ' అని పేర్కొంటున్నారు. కుండలిని, కామకళలకు సంబంధించిన పర్యాయపదాలు ఒక్కోసారి అపార్థాలను ఇస్తున్నాయి. ఎందుకిస్తున్నాయంటే ఇవి రెండూ సంయోగానికి సంబంధించిన భౌతిక కళను స్ఫురింపచేస్తాయి గనుక.

నిత్య వ్యవహారంలో వినిపించే యోని - లింగముల సంయోగము (మైథునం), రజస్సు - వీర్యము మొదలైన పదాలు, నిజానికి కుండలినీ బ్రహ్మరంధ్రాలకు సంబంధించిన చేతనాశక్తులు లయం కావటం గురించే అయినా సంస్కృతంలో లింగ, యోని, రజః, వీర్య అనే పదాలు స్త్రీ, పుం

లింగాల జ్ఞానేంద్రియ పరంగానూ, మైథునం అనే పదం సంయోగం అనే అర్థంలోనూ వాడుకలో ఉండటం కూడా ఈ పదాల అర్థవివరణలో కొంత గందరగోళానికి కారణమైంది. ఈ రకమైన అపార్థాలను తొలగించాలి. ఎందుకంటే ఈ అపార్థాలు 'కామ' అనే పదానికున్న బహుముఖమైన శాస్త్రీయ పరమైన అర్థాన్ని వివరించలేక పోతున్నాయి. శృంగారానికి మానసికంగా, ఆధ్యాత్మికంగా వున్న కోణాలకు ఈ పదాలు ప్రాతినిధ్యం వహించ లేక పోతున్నాయి.

మానసిక శాస్త్రపరంగా ప్రతి మానవునిలోనూ ఆడ, మగ ప్రకృతులు రెండూ ఉంటాయి. శారీరకంగా వారు స్త్రీ అయినా, పురుషుడైనా వారిలో ప్రకృతి అధికంగా వుంటే పురుష ప్రవర్తనే కనబరుస్తారు. అదే విధంగా స్త్రీ ప్రకృతి అధికంగా వుంటే, వారు మగవారైనా ఆడవారి ప్రవర్తన కనబరుస్తారు. **ఆధ్యాత్మికపరంగా చూస్తే మానవుడు, ప్రకృతిలోని స్త్రీ పురుష శక్తుల (ప్రకృతి-పురుష) ఖచ్చితమైన కలయికతో తయారైనవాడు.** దైవిక శక్తుల పరంగా ఈ కలయికను పురాతన గ్రంథాలు రాధా - కృష్ణ, శివ - పార్వతి (అర్థనారీశ్వర) మొదలైన పేర్లతో జంటనమూనాలుగా పేర్కొన్నాయి. 'జీవాత్మ' అనేది ఏవిధమైన లింగ వర్గానికీ చెందని, చేతనాశక్తి యొక్క సంపూర్ణమైన ఏకత్వంగా నిర్వచించబడింది.

6.1 కుండలిని - కామశాస్త్రము :

బాహ్యదృష్టికి జ్ఞానేంద్రియాలనేవి కామపు కోరికలకు, ఆనందానికి సంబంధించిన బాధ్యత వహించేవిగా కనిపిస్తుంటాయి. శరీరధర్మశాస్త్రం ప్రకారం జ్ఞానేంద్రియ వ్యవస్థలో యేర్పడే వత్తిడి, ఉత్తేజాలు, వెన్నుపాము అంత్యభాగము (lumber region) మధ్య ప్రాంతము చేత నియంత్రించ బడతాయి. నాడీ, మానసిక శాస్త్రాల పరంగా జరిగిన విస్తృత పరిశోధనల ఫలితంగా సమస్త శరీర ధర్మాలు (జ్ఞానేంద్రియాల ఉద్రిక్తతతో కూడా కలసి), జీవరసాయన చర్యలు (భౌతికంగా సంయోగదశలో జరిగే చర్యలతో కలసి)

అనే వాటిని సుషుమ్నానాడి (వెన్నుపాము లోపల మధ్య భాగంలో వున్న సూక్ష్మమైన నాళరూపపు నరము) తన సంజ్ఞల చేత నాడీ వ్యవస్థ ద్వారా నియంత్రిస్తుంది. ఈ నియంత్రణా చర్యలకు మూలకేంద్రం, సుషుమ్నా నాడిపై స్వాధిష్టాన చక్రానికి పైవైపుగా కుడివైపున వుంటుంది. (స్వాదిష్టాన చక్రము నాభికి వెనుకగా వుండే సూక్ష్మ శక్తికేంద్రం) "ప్రొఫెసర్ హెన్రీ ఓస్లీ" రచించిన "నోట్ ఆన్ ఫిజియాలజీ" అనే గ్రంథంలో ఈ విషయాల గురించిన శాస్త్రీయ సమాచారం వివరంగా ఉంది.

శరీర ధర్మాన్నీ, జీవరసాయన చర్యలనీ నియంత్రిస్తూ సుషుమ్నా నాడిపై వుండే నియంత్రణా కేంద్రం ద్వారా వెలువడుతున్న ప్రచోదనాలకు స్పందించిన వివిధ గ్రంథులు, వివిధ రసాయనాలను స్రవిస్తాయి. ఈ చర్యలన్నింటికిగాను సుషుమ్నా ద్వారా ప్రవహించే విద్యుత్‌శక్తినే కుండలిని అనవచ్చు. కుండలినిని జాగృతపరచటం వల్ల ఆ శక్తి బయటకువచ్చి పైకి నెట్టబడి, నియంత్రణా కేంద్రపు ప్రచోదనాలకు చేరుతుంది. శరీరధర్మపరంగా, నాడీవ్యవస్థా పరంగా శరీరంలోని ముఖ్య కేంద్రాలన్నీ ఈ శక్తిని వినియోగించుకొని ఉత్తేజితం అవుతాయి.

ప్రొఫెసర్ నెపోలియన్ హిల్ రచించిన "థింక్ అండ్ గ్రోరిచ్" అనే గ్రంథంలో కామ శక్తికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలను విశ్లేషించారు. సంయోగంలో యిమిడివున్న శక్తి, అత్యంత తీక్షణమైనది. ఇది మానవ శరీరాన్నీ, బుద్ధినీ ప్రభావితం చేయగలదు. కనుక ఈ శక్తిని తగిన విధంగా వినియోగించటం అనేది, ప్రతివారి జీవితంలో ఉన్నత ఆశయ సాధనకు మార్గదర్శి కాగలదు.

నీరు నేలపై బడితే అవి వృధా అవుతాయి. అదే నీటిని ఆవిరిగా మార్చగలిగితే ఉపయోగిపడే శక్తిగా రూపాంతరం చెందుతుంది. అదేవిధంగా సంపర్కంలో క్షనికానందం వల్ల కామశక్తి నిరుపయోగంగా వృధా అవుతుంది. అదే శక్తిని సరైన అవగాహనతో మరో రీతికి మరల్చగలిగితే అది కళ,

కవిత్వం, గాఢమైన ప్రేమ, దయల ఉద్ధరణ అనే సూక్ష్మ సృజన శక్తులను మేల్కొల్పుతుంది. ఇలా శక్తిని మరల్చటం వల్ల మానసిక ఏకాగ్రత పెరుగుతుంది. మేథోపరమైన అభివృద్ధికి ఇది ప్రతివారికీ అవసరం.

సంయోగం అనేది మానవుల జీవనంలో సహజమైన చర్య, దీనిని బలవంతంగా అణచి వుంచటం వల్ల 'చర్య - ప్రతిచర్య' సిద్ధాంతరీత్యా అది హానికర ఫలితాలని యివ్వవచ్చు లేదా ఆ మనిషిని అత్యంత క్రూరంగా మార్చవచ్చు. ఫ్రాయిడ్, ఇతర మానసిక శాస్త్రజ్ఞులు, కామాన్ని బలవంతంగా అణచి ఉంచటం ప్రమాదకరమని హెచ్చరించారు. కామం నుంచి తప్పించుకోవటానికి ఒక సులువైన మార్గం యేమంటే కామపు ఆలోచనలు కలిగినపుడు, ఆ ఆలోచనలు కలగటానికి మూలమైన పరిస్థితులు / మానసిక ఉద్రేకాలు ఏర్పడినప్పుడు మనసును ఇతర ఉల్లాసపూరితమైన, సేవాపూరిత కార్యకలాపాల వైపుకు మరల్చాలి. ఈ విషయంలో గట్టి ప్రయత్నాన్ని విశ్వాసంతో (దైవ సంబంధమైన (ప్రార్థన/ఉపాసనల సహకారంతో) చేస్తే వివేకశక్తి ఉన్నతమై దైవిక గుణాలు పెరిగి కామనియంత్రణ, కామాన్ని, దయగా రూపంతరం చెందించటం సాధ్యమౌతుంది.

పై ప్రయోగాలను క్రమబద్ధంగా చేయటం వలన మూలాధారంలో ప్రాణశక్తి నిల్వను పెంపొందించుకొని, మానవుడు తనలో అంతర్గతంగా వున్న దైవిక గుణాలను మేల్కొల్పవచ్చు. ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన దేహము, మేథస్సు పెరగటం, దైవిక గుణాలు (సృజన, శాంతి, దయ, పరాక్రమం మొ॥నవి) ఏర్పడటం అనేవి మనిషిలో పొడసూపటాన్ని ఈ ప్రయోగం విజయవంతమైందని చెప్పటానికి నిదర్శనాలుగా చెప్పవచ్చు. ఈ విజయం పొందిన పిదప మాత్రమే ఎవరైనా కుండలినీ జాగరణ-సాధనా ప్రయోగాన్ని (సరైన మార్గదర్శకంలో) ప్రారంభించగలరు. దీని ఫలితంగా మూలాధారంలోని ప్రాణశక్తి సహస్రారంలోని దైవికశక్తితో సంయోగం చెందుతుంది.

భారతీయ సంస్కృతిలో మానవ జీవితపు ముఖ్యోద్దేశాలు – ధర్మ (మంచి నడవడి), అర్థ (నిజాయితీతో కడిన సంపాదన), కామ (ధర్మమైన కోరికలను తృప్తిపరచటం), మోక్ష (అహంకారము వదలి జగత్సంబంధం కలిగి ఉండటం) ములే. సాధారణంగా 'కామ' అనే పదం కామపూరితమైన కోరిక అనే అర్థాన్నే యిస్తుంది. నిజానికి ఈ పదం యొక్క అర్థం చాలా లోతైన భావంతో కూడి వుంది. సకల కళల సృష్టి, మనుగడలు 'కామ' అనే పదంలో యిమిడి వున్నాయి. నాగరికపు వేడుకలు, రమ్యమైన ఆనందాలు, సుఖాలు అనేవి కామం యొక్క భావగర్భితమైన ప్రకటనలే.

జడము – ప్రాణము (ప్రకృతి – పురుష) అనే ఆధ్యాత్మిక శక్తుల కలయిక నుండి కామం యొక్క చర్యలు, వాటి ప్రకటనలు జనించాయి. ప్రాణశక్తి ఉత్పత్తి కావటాన్ని మనం రెండు భిన్న విద్యుదావేశాల మధ్య జనించిన విద్యుత్‌శక్తితో పోల్చవచ్చు. జడ ప్రాణ శక్తుల స్త్రీ పురుషులు పరస్పరాధార జీవులే గాక పరస్పర ఉపభాగ జీవులు కూడా. ప్రకృతి అనే శక్తి (స్త్రీ) సమస్త జీవులలో మూలాధారంలోనూ, పురుషశక్తి సహస్రారంలోనూ వుంటాయి. ఈ పరస్పరాధారిత శక్తులను ఆధ్యాత్మిక పరంగా 'శక్తిశివ' అని నిర్వచించవచ్చు.

కుండలినీ జాగరణ యొక్క ముఖ్యోద్దేశము – 'శివ – శక్తి' అనే ద్వివిధ శక్తులను మిళితం చేసి ఏకముఖంగా వుంచటమే. ఈ రెండు సూక్ష్మ శక్తుల కలయికనే కుండలినీ జాగరణానంతరం "సిద్ధి బుద్ధి" (శారీరక, ఆధ్యాత్మిక స్థాయిలలో అతీంద్రియ శక్తులు) గా ప్రకటితమవుతాయి. ఈ మొత్తం క్రియలనే తన మనోస్థితిలో సాధకుడు స్వర్గం లేక ముక్తిగా గుర్తించి భౌతికంగా, ఆధ్యాత్మికంగా యిదే బ్రహ్మానందానికి అత్యున్నత స్థాయిగా గుర్తిస్తాడు.

అధర్వణ వేదంలోని ఈ క్రింది శ్లోకం "మానవ జీవితాల పైకి దివ్యశక్తియైన 'కామ'ను ప్రసరించేట్లు అనుగ్రహించు" అని ప్రార్థిస్తుంది.

"యాస్తే శివా స్తన్యకామ, భద్రయాభిః సత్యమ్ భవతి
యద్వ్రరణీ పేత భిస్తమస్మామ్ అభిసన్విశస్వాన్య త్ర
పాపీ రస్వేశయాధియః"

తాత్పర్యం : ఓ దేవా! నీ యొక్క కామ ప్రకాశములు శ్రేష్ఠ, దివ్య శుభకరములు. ఆ ప్రకాశములచే నాలో పాపపు ఆలోచనలను త్యజించే స్వేచ్ఛను నా బుద్ధికి ప్రసాదించి. నాలో దివ్యానందాన్ని నింపు.

అనేక యుగాల నుండి ఋషులు కుండలినీ మహాశక్తిని కామ కళ, కామ బీజ (కామానికి మూలం అని అర్థం) అని వర్ణించారు. ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమంటే ఈ పదాల అర్థాల విషయంలో కామానికి సంబంధించిన సంపర్కాది శారీరక సుఖపరమైన విషయలోలత్వంగా భావించి గందరగోళ పడకూడదు. నిజమైన అర్థంలో 'కామ' అనేది ఆనందము, పరాక్రమాలను జనింపచేసే శక్తిగా చెప్పవచ్చు. **ప్రాచీన సాహిత్యంలో మూలాధారాన్ని కామబీజ స్థావరంగానూ, సహస్రారాన్ని జ్ఞానబీజ (Source of knowledge) స్థావరంగానూ పేర్కొన్నారు.** కామ–జ్ఞానముల ఖచ్చితమైన కలయిక అనేది, జీవితంలో అన్నివిధాలా అభివృద్ధి, ఉన్నతిలకు దారి చూపుతుంది. కుండలినీ జాగరణ యొక్క లక్ష్యం, ఈ దివ్య ఉన్నతి సాధనే.

ప్రతి మానవ దేహంలోనూ స్త్రీ / పురుష శక్తులు రెండూ ఉంటాయి. శాస్త్రజ్ఞానం అభివృద్ధి చెందిన నేటి కాలంలో శస్త్రచికిత్స ద్వారా లింగమార్పిడి చేసి శారీరకంగా స్త్రీ పురుషులను ఒకరినొకరిగా మార్చటం సాధ్యమే. ఇది అరుదుగా జరిగే ప్రక్రియ. కానీ మగవారిలో ఆడలక్షణాలు, ఆడవారిలో మగలక్షణాలు కన్పిస్తుండటం సాధారణమే. మానవుని ప్రవర్తన అతనిలోని **ప్రాణ** (పురుష లక్షణాలైన నిలకడ, మేథ, బలం, పరాక్రమం మొదలైన వాటికి చెందిన సూక్ష్మ మూలశక్తి) – **జడత** (స్త్రీ లక్షణాలైన సహనం, ప్రేమ, దయ, కళాత్మక సృజన మొదలైన వాటికి చెందిన సూక్ష్మ మూలశక్తి)ల సంతులనమైన సంయోగం మీద ఆధారపడి ఉంటుంది. దీనిననుసరించే వారి వారి వ్యక్తిత్వపు పరిపక్వత వుంటుంది.

మానవజీవితంలో స్త్రీ పురుషుల మధ్య పరస్పర సహకారం, గౌరవం అనేవి అతి ముఖ్యాలు. అదేవిధంగా ప్రతివారిలోనూ అంతర్గతంగా వుండే

స్త్రీ - పురుష లక్షణాలను జాగృతపర్చటం వల్ల మాత్రమే మానసిక ప్రవృత్తిని ఉన్నతం చేయగలం. ప్రతి వారిలోనూ సంపూర్ణ వ్యక్తిత్వాన్నీ మంచి నడవడినీ, సత్కర్మాచరణనీ కలిగించేందుకు కుండలినీ జాగరణ సహకరిస్తుంది.

7. దైవిక దీవెనా ప్రాప్తి

మానసిక పరివర్తన లేని మానవులు తమ గుణహీనత చేత ఐహిక సుఖప్రవాహ వడిలో పడి కొట్టుకుపోతున్నారు. కోరికలు అపరిమితాలు అనీ అవి నిరంతరం వృద్ధి చెందుతాయి, వాటిని పూర్తిగా తీర్చుట అసాధ్యం. అందుచేత తీరనికోరిక యేదో ఒకటి మిగిలిపోవటం చేత మానవుడు నిత్య అసంతృప్తుడుగా మారటమే కాక జీవితాన్ని చీకటి దోవలోకి నెట్టి మరణంవైపు నడిపిస్తుందని కొందరు గుర్తించి, పరివర్తన చెందారు.

మళ్ళీ మళ్ళీ గుర్తు చేయాల్సిన విషయమేమిటంటే, **మానవుడు తన వివేకంతోనే అతని దేహాన్నీ, బుద్ధినీ నియంత్రించుకోగల పూర్తి సామర్థ్యం కలిగి ఉంటాడు.** అతడు / ఆమె తమ తమ భౌతిక, మానసిక, భావావేశ చర్యల్ని నియంత్రించుకోగలిగితే వారి వారి అదృష్టాలకు వారే నిర్ణేతలు కాగలరు. దీనికి గాను, అతడు / ఆమె మానవ గౌరవానికి తగిన బాధ్యతాయుత జీవితం గడపటానికి 'వివేకం' వారికి మార్గదర్శి కావాలి.

ఈ ఆధునిక యుగంలో పెరిగిపోయిన వస్తు నాగరిక జీవనంలో పలు విధాల నాశనకర పరిస్థితులను అనుభవిస్తున్నాం. యవ్వనం (Teenage)లో ప్రతివారూ మనస్తత్త్వ పరంగా భౌతిక, శారీరక సుఖాల కోసం అపరిమిత ప్రేరణల్ని కలిగి వుంటారు. ఈ యవ్వన జీవితంలో అనుభవించిన సుఖాల తాలూకు దుష్ఫలితాలు అతడు / ఆమె నడి వయసు నుంచి కనిపించటం మొదలౌతుంది. ఎందుకంటే ఈ వయసులో రోగ నిరోధకశక్తి, జవ్వనం తరిగి పోవటం మొదలౌతుంది. ఈ నడివయస్కులలోనే శారీరక, మానసిక వ్యాధులు ఎక్కువగా సంభవిస్తుంటాయి. ఐహిక సుఖాల కోసం ప్రాణశక్తిని దుర్వినియోగం చేయటం కొన్నిసార్లు అకాల మరణానికి కూడా దారితీస్తుంది.

అధిక ప్రాణశక్తినీ, మానసిక శక్తినీ కోల్పోవటం అనేది నిరంతర శృంగారం వల్ల జరుగుతుంది. నియంత్రణాపూరిత, నియమబద్ధ జీవనశైలి అనేది ఆరోగ్యకర, ఆనందమయ, దీర్ఘాయుకర జీవితానికి ఉపయోగిస్తుంది. సంయమ ఆత్మ నిగ్రహశక్తిని పెంచటంలో బ్రహ్మచర్యాన్ని పాటించటం అనేది అతి ముఖ్యమైన ప్రక్రియ. క్రీస్తు తన జీవిత పర్యంతం బ్రహ్మచారిగానే మిగిలి పోయాడు. భారతదేశంలోనే గాక విదేశాలలో సైతం అనేక మంది మేధావులు, వేదాంతులు, శాస్త్రవేత్తలూ బ్రహ్మచర్యం పాటించి, క్రమశిక్షణాయుత జీవితాలను గడిపి ప్రకాశవంతమైన జీవితాలకు ఉదాహరణగా మిగిలారు.

భారతీయ వేదాంతం, బ్రహ్మచర్యాన్ని గొప్ప తపస్సుగా వర్ణించాయి. పవిత్ర వేదాలు సైతం

"బ్రహ్మచర్యేణ తపసా దేవామ ముముపాధరత్"

తాత్పర్యం: బ్రహ్మచర్యం - మానసిక శారీరక బలాన్నిస్తుంది. దీర్ఘాయుకు దారిచూపుతుంది. మరణం మీద విజయానికి తోడ్పడుతుంది) అని పేర్కొంది.

చాందోగ్యోపనిషత్‌లోని ఒక శ్లోకం చతుర్వేదాలలో పేర్కొన్న బ్రహ్మచర్యపు సమస్త విజ్ఞానాన్నీ తెలియచేస్తుంది.

మన పురాణాలలోని ఒక చిన్న కథ ఇలా వుంది.

శివుని కుమారుడైన కమారస్వామి తండ్రిని "అతీంద్రియ శక్తులు, ఆధ్యాత్మికోన్నత సాధించాలంటే కఠినమైన గూఢ యోగం జోలికి పోకుండా ఏమి చెయ్యాలి?" అని ప్రశ్నించాడు.

దానికి సర్వజ్ఞుడైన శివుడు యిలా చెప్పాడు.

సిద్ధేబిందు మహాయత్నే, కిం న సిద్ధ్యాయతి భూతతే ।
యస్య ప్రసాదన మహిమానమ ప్యేతాద్రాశం భవేత్ ॥

తాత్పర్యం: భక్తితో దేహ, బుద్ధి, ప్రవర్తనాశుద్ధులు కలిగి అతడు ఆమె జీవిత కాలం బ్రహ్మచర్యం పాటిస్తే అదే వారిని భువిలో సర్వశక్తివంతుల్ని చేస్తుంది).

భగవద్గీతలోని కృష్ణుని ఉపదేశంలో –

"యేహి సంస్పర్శజా భోగా దుఃఖ యోనయ ఏవతే"

తాత్పర్యం: కామసుఖాలు అశాశ్వతాలు. వాటి కోసం మనం కోరికలను పెంచుకోవటం అంటే కష్టాలు, బాధలు కొనితెచ్చుకొన్నట్లు. కావున నీవు (అర్జునా!) పై పై మెరుగులకూ, సుఖాలకు లోబడక ఆత్మనిగ్రహంతో శుద్ధమైన, నియంత్రణ గల బుద్ధిని కలిగివుండు.

బ్రహ్మచర్యపు ప్రాముఖ్యాన్ని పురాతన గ్రంథాలలోని ఐహిక విషయ జ్ఞానమే గాక, ఈ తరపు వేదాంతం, సాంఘిక సిద్ధాంతాలు కూడా తెలిపాయి. ఉదాహరణకి చరక సంహిత (ఆయుర్వేద వైద్యగ్రంథము) లో ఇలా పేర్కొనబడింది.

సతాముపాసరి సంయాగస్థాం పరివార్జనం ।
బ్రహ్మచర్యోపవాసశ్చ నియమాశ్చపృథగ్విధాః ॥

తాత్పర్యం: దయాళువులు చేసే సేవ / క్రూరుడు చేసిన త్యాగం / ఉపవాసము, అర్థవంతము అయిన ఆలోచనలతో కూడిన బ్రహ్మచర్యం అనేవి సంపూర్ణ పురోభివృద్ధికీ, ఆత్మశక్తి పెంపుదలకూ ఉపయోగపడతాయి.

ప్రముఖ జీవశాస్త్రవేత్త డా॥ ఎం.డి. క్రౌన్ పరిశీలించినదేమంటే – **బ్రహ్మచర్య సాధనకే అంకితమైన వ్యక్తికి ఎప్పుడూ అనారోగ్యం కలగదు. వారి జీర్ణ వ్యవస్థా, ఇతర జీవక్రియలూ వృద్ధాప్యంలో కూడా సక్రమంగానే ఉంటాయి. వారు ఆరోగ్యవంతమైన, యువశక్తిగల సంపూర్ణజీవనం గడుపుతారు.**

ప్రఖ్యాత అమెరికన్ నాచురోపథ్ అయిన డా॥ బి. లుస్టా ప్రకారం బ్రహ్మచర్యాన్ని ఎంతకాలం నిరంతర సాధనగా చేయగలిగితే, వారి జీవితంలో ముఖ్యకార్యాలకు కావల్సినంత శక్తి లభిస్తుంది.

గొప్ప సన్యాసి, సంఘ సంస్కర్త అయిన స్వామిరామతీర్థ, యోగి అరవిందులు, బ్రహ్మచర్యపు ఆధ్యాత్మ / శాస్త్రీయ ఫలితాల్ని విశ్లేషించారు. వారి విశ్లేషణా ఫలితాలిలా వున్నాయి.

ఒక దీపాన్ని వెలిగించినపుడు దానిలోని నూనె పై దిశగా ప్రవహించి కాంతిగా మారుతుంది. అదే విధంగా బ్రహ్మచారి వీర్యపు ప్రాణశక్తి (వీర్య కణాలు, అండపు మనుగడకీ అవసరమైన మాధ్యమం) పై దిశగా (వెన్నుపాము లోని సుషుమ్నా నాడిద్వారా) ప్రయాణించి ఓజస్సు (సర్వజ్ఞత)గా మారుతుంది. ఆవిధంగా సర్వ శక్తివంతమైన వీర్యపు శక్తి శారీరక సంయోగంలో బయటకు పంపబడుతుంది. అంతేగాక శృంగారపు ఆలోచనలు కలిగినా ఈ శక్తి నష్టమవుతుంది. దీనిని బ్రహ్మచర్య సాధనను సమర్థవంతంగా చేయటం ద్వారా నిల్వచేయటమే కాకుండా బ్రహ్మచారికి అతీంద్రియశక్తులు లభిస్తాయి. అతడి బుద్ధికీ, దేహానికీ ప్రాణానికీ శక్తి అందుతుంది కూడా.

వీర్యం యొక్క శక్తివంతమైన ఫలితాల్ని పొందాలంటే అంకితభావంతో ఆధ్యాత్మిక దృష్టితో (శాస్త్రీయంగా కూడా) బ్రహ్మచర్యం నిర్వర్తించాలి. వీర్యం యొక్క కనిపించే బహిర్గత శక్తులు కూడా చెప్పుకోదగినవే. (ఆధునిక శాస్త్ర పరిశోధనల ప్రకారం) వీర్యం యొక్క భౌతిక స్థితి చూస్తే ఇది ఒక రసాయనం. దీనిలో 75% నీరు, ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్ 5% కొవ్వు 4% ప్రోటీన్ ఆక్సైడ్‌లు 3% సోడియం క్లోరైడ్, ఇతర ఫాస్ఫేటులు మొదలైనవన్నీ 13% వుంటాయి. **పురుషుడి వీర్యం – బీజకోశాల్లోనూ, స్త్రీ అండం – అండకోశంలోనూ ఉత్పత్తి చేయబడతాయి. వీర్యంలోని ప్లాస్మా వంటి ద్రవం కొన్ని రసాయనాల వల్ల తయారవుతుంది. దీని ప్రభావం వలన అయస్కాంతశక్తి చాలనం శరీరమంతా ప్రవహిస్తుంది. ముఖంలో కన్పించే తేజస్సు, కాంతి మొదలైన వాటికి ఈ అయస్కాంత చాలనమే కారణం. వీర్యంలోని ఈ ప్రత్యేకతని ఆయుర్వేదంలో "అంతవీర్య" అని పిలుస్తారు. ఇది యువకునిలో మగతనాన్నీ, స్త్రీలో స్త్రీత్వాన్నీ నిలిపి వుంచుతుంది.**

జీవ, వైద్య శాస్త్రాలు వీర్యం పుట్టుక వెనుక గల ప్రాథమిక సూత్రాన్ని కనుగొనలేకపోయాయి. వీర్యం అనేది రసాయనాల సమ్మేళనమైనప్పటికీ ఇది పక్వానికి వచ్చిన అండం, వీర్యకణ సంయోగానికి ఉపయోగించే మాధ్యమంగా

పనిచేస్తుంది. అంతేగాక ప్రత్యుత్పత్తిలో బీజకణపు తయారీకీ, ఆ బీజకణం ద్వారా సంయుక్త బీజంలోనికి చేరటానికీ ఉపయోగిస్తుంది.

తల్లి గర్భకోశంలో అవసరమైనంత శక్తిని పొందిన సంయుక్త బీజం సమవిభజన ద్వారా (1×2, 2×4 ... మొదలగు) మరో జీవశరీరాన్ని తయారు చేయటంలో ప్రముఖపాత్ర వహిస్తుంది. ఈ విధంగా అతి సూక్ష్మమైన పరమాణువు (దీని పొడవు - అంగుళంలో 1/1600 నుంచి 1/170 వ వంతు ఉంటుంది). త్రిమితీయ ప్రపంచంలోకి, వివేకశక్తి అనేది జీవశరీరంలోకి ప్రవేశించటానికి మూలబీజంగా వుండి జీవ శరీరానికి ప్రమాణాత్మక పరిణామంగా నిలుస్తుంది. దేహపరంగానూ, జన్యుపరంగానూ కూడా వీర్యం యొక్క జీవశక్తి అనేది అత్యద్భుతమైనది. దీని సంపూర్ణమైన మర్మాన్ని తెలుసుకోవటం ఇంకా ఆధునిక శాస్త్రీయ విజ్ఞానానికి సాధ్యం కాలేదు.

ప్రాచీన యోగులు, భారతీయ జ్ఞానులు తమ అత్యంత శక్తివంతమైన అంతఃశక్తితో ఎటువంటి భౌతిక ప్రయోగాలు, పనిముట్లు లేకుండానే వీర్యశక్తి యొక్క భౌతిక, జీవ శాస్త్ర లక్షణాల రహస్యాన్ని బహిర్గతం చేయగలిగారు. వారు కనుగొన్న విషయాలలో కొన్నింటిని శాస్త్రీయ విజ్ఞానం, ప్రయోగశాలా ఫలితాల ఆధారంగా తిరిగి వివరించవచ్చు. ఉదాహరణకి పిండోత్పత్తి శాస్త్రము, ఆధునిక జీవశాస్త్రాల ప్రకారం వీర్యం సంయుక్తబీజం (Zygote) ద్వారా ప్రయాణించి ప్రాథమికంగా పిండంలోని మెదడు అభివృద్ధి చెందటానికి ఉపయోగిస్తుంది. సంతతి యొక్క దేహపు ఎదుగుదల ఈ మెదడు నుంచే ప్రారంభమౌతుంది. ప్రాచీన భారతీయ విజ్ఞానులు (యోగులు, వేదాంతులు) పేర్కొన్న ప్రకారం జన్మ సమయంలో అధిక మోతాదులో వీర్యం (80 బియ్యపు గింజల బరువు గల వీర్యం) బిడ్డ మెదడు మధ్యస్థంగా పైన వుంటుంది. దీనివలన వారి ప్రవర్తనలో స్వచ్ఛత వుంటుంది. నిజమైన ఆధ్యాత్మిక జీవనం వారిని దీవించిన విధంగా స్వచ్ఛత వీరిలో నిండి వుంటుంది.

బిడ్డ (ఆడ లేదా మగ) కు తల్లిపాల వంటి సహజమైన ఆహారాన్ని అందిస్తుంటే శిశువుల్లో వీర్యశక్తి త్వరగా పెరుగుతుంది. (తల్లిపాలు లభ్యం

కానపుడు ఆవుపాలు, మేకపాలను బిడ్డకు అందించాలి). బిడ్డ పెరిగే కొద్దీ ఆహార రకము, పరిమాణము మారుతూ వుంటుంది. ఆహార స్వచ్ఛత విషయంలో, పరిసరాల విషయంలో అధిక జాగ్రత్త అవసరమౌతుంది. సమతుల్య పరిమాణపు కూరగాయల్ని సహజసిద్ధంగా అందించటం వల్ల, మొలకెత్తిన విత్తనాలు, పండ్లు పాలు మొదలైనవి బిడ్డ శరీరపు ఎదుగుదలకు అవసరమైన పోషకాలనందిస్తాయి. **అన్నిటికన్నా ముఖ్యమైనదేమంటే, బిడ్డలు అభివృద్ధి చెందాలంటే వారు పవిత్ర వాతావరణంలోనూ, సంస్కారవంతమైన బోధనలు వున్న వాతావరణంలోనూ తమ పసితనాన్ని గడపాల్సి వుంటుంది.**

ప్రాచీన భారతీయ వ్యవస్థలోని గురుకుల పద్ధతి అత్యుత్తమమైనది. దీనిలో బిడ్డ ఐదవయేట, గురువు (ఆధ్యాత్మికంగా ఉన్నతత్వం సాధించినవారు) ఆశ్రమంలో ప్రవేశిస్తారు. (ఆ శ్రమం అంటే మానవ వికాసానికి సహకరించే పాఠశాల). తన జీవితంలో తరువాత 20 సంవత్సరాలకూ అవసరమైన శిక్షణ, విద్య కోసం బిడ్డ 5వ యేట ఆశ్రమ ప్రవేశం చేస్తాడు. ఈ వయసు పిల్లల్లోని గ్రాహకశక్తి అధికం. వీరు ఈ వయస్సులో తాము చూసిన ప్రతి విషయాన్నీ తమకు అన్వయించుకొని అనుకరిస్తూ నేర్చుకొంటారు. అందువల్ల అత్యంత ముఖ్యమైన ఈ వయస్సులో వారు అపరిమిత తపస్సు, స్వచ్ఛత గల గురుకులాల్లో వుండటంవల్ల వారు సంస్కారవంతమైన వ్యక్తిత్వం గలవారు అవుతారు. దీనికి పూజనీయమైన గురువు సహకారం కూడా వుంటుంది.

ఇప్పటి నవ్య నాగరికత సమాజ సభ్యులు ఒక క్షణం ఆలోచించి ప్రస్తుత బాలల అభివృద్ధి, విద్యావిధానాన్ని ప్రాచీన గురుకుల విధానంతో పోల్చి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ రోజుల్లో మన పిల్లలు పాఠశాలల్లో, ఇంట్లో నేర్చుకొనెడిదానిని పరిశీలించవలసియున్నది.

గురుకులంలో గడిపే కాలమే (5 నుంచి 25 సం॥వచ్చే వరకు) బ్రహ్మచారుల్లో వీర్యశక్తి ఉత్పత్తి, ఊర్ధ్వముఖ గమనానికి అత్యంత కీలకమైనది. గురుకుల వాసంలో ప్రతివారూ సహజమైన, మంచి బ్రహ్మచర్యాన్ని పాటిస్తారు. మానవజీవిత ప్రారంభదశని బ్రహ్మచర్యాశ్రమంగా ప్రాచీన గ్రంథాలు,

భారతీయ సాంఘిక వ్యవస్థా పేర్కొన్నాయి. ఋషులు బ్రహ్మచర్యదశకు 20సం॥ కేటాయించటం అనేది ఇక్కడ గుర్తించదగింది. ఇది శాస్త్రీయమైన దృష్టిగల అంశం కూడా.

9 నుంచి 12 సంవత్సరాల మధ్య వయసు వారిలో వీర్యశక్తి అధోముఖమవుతుంది (మెదడు నుంచి). ఇది శరీరంలో గొంతు లోపలి వెనుకభాగపు కేంద్రం వరకూ వ్యాపించి యవ్వనాన్ని అందిస్తుంది. ఈ దశలో పిల్లల మెదడులో వ్యతిరేక లింగం పట్ల ఆకర్షణ, కుతూహలం ఏర్పడటం ప్రారంభమవుతాయి. ఈ స్థితిలో సరైన శిక్షణగానీ, వారి మానసిక నేపథ్యంలో సరైన ఊతంగానీ యివ్వగలగాలి. ఆడ, మగ పిల్లలు కలిసి చదివే విద్యావిధానం (Co-education)లో అపరిపక్వదశలో ఉన్న మనసు వల్ల ఈ దశలో కొందరు పిల్లలు వ్యతిరేక ప్రభావాలపాలవుతారు. ఈ వయసులో కామచర్యల గురించి కుతూహలత, వ్యతిరేక లింగం పట్ల అధిక శ్రద్ధ మొదలైనవి మానసిక ఉద్రేక స్థాయిని బట్టి కన్పిస్తాయి. **ఈ పరిస్థితుల్లో వీర్యం, అకాలంలో అధోగమనం చెందకుండా అధిక శ్రద్ధ చూపాలి.** ఈ అధోగమనాన్ని నియంత్రించకపోతే పిల్లల మేధస్సు, ఎదుగుదల స్థాయి తగ్గిపోయి, వారు భవిష్యత్తులో మానసిక, లైంగిక బలహీనులై రోగగ్రస్తులవటానికి నాంది యేర్పడుతుంది.

గురుకుల వ్యవస్థలో బాలుడు, బాలిక కనీసం 4 సంవత్సరాలు (యవ్వన ప్రారంభదశదాకా) వుంటే వారు మంచి శిక్షణ పొందినవారై అసహజంగా వీర్యం అధోగమనంలో పోకుండా ఆపగలుగుతారు.

సహజమైన జీవ పరిణామాభివృద్ధిలో యవ్వనదశలో వీర్యం వెన్నుపాము ద్వారా అధోముఖంగా ప్రవహించి మూలాధారాన్ని చేరుతుంది. **వీర్యం మూలాధారంలో చేరిందీ అంటే అది కామాతురత కల్గిస్తుంది. ఇది బ్రహ్మచర్య సాధనలో మొదటి పరీక్షాదశ. ఎందుకంటే బ్రహ్మచర్య సాధనలో శరీరాన్ని, బుద్ధినీ సమతుల్యమైన నియంత్రణలో వుంచటం అవసరం.** అయితే ఇది చాలా కష్టమైన పని. 24-25 సంవత్సరాల వయస్సులో జీవపరమైన వీర్యపు శక్తి మూలాధారం నుంచి శరీరంలోని అన్ని భాగాలకు వ్యాప్తి చెందుతుంది.

ఈ వీర్య వ్యాప్తి ఈ క్రింది శ్లోకంలో వివరించబడింది.

యతా పయసి సర్పిస్తు గూఢప్చేక్షౌ రసోయథా ।
ఏవం హి సకలే కాలేశుక్ర తిష్ఠతి దేహినామ్ ॥

తాత్పర్యం: పరిపక్వత గల దేహంలో వీర్యపు మనుగడని పాలలోని నెయ్యి వంటిదిగా, నువ్వుగింజలోని నూనెగా, చెరకులోని తియ్యదనంగా, దారువులోని మండే తత్త్వంగా పోల్చవచ్చు.

25 సం॥ల వరకు బ్రహ్మచర్యం పాటించగలిగితే మంచి ఆరోగ్యం, శక్తివంతమైన జీవితం లభిస్తాయి. ఇలాంటి వారిలో శాస్త్రీయంగా దృష్టి, బుద్ధిలో స్థిరత్వమేర్పడటం వలన ఆలోచనలలో స్పష్టత, సరైన వ్యక్తిత్వం, ఏ రంగంలోనైనా విజయం, చైతన్యవంతపు జీవితం పట్ల ఉత్సాహం మొ॥ వాటిని బాధ్యత గల పౌరునికి అనుగ్రహించబడతాయి.

భౌతిక కామ వాంఛ తీరటం వల్ల వచ్చే ఆనందం క్షణికం,. అంతేకాక దీనివల్ల అపార ప్రాణశక్తి నష్టమౌతుంది. వీర్యాన్ని జాగ్రత్తగా కాపాడగలిగే విధంగా బ్రహ్మచర్యాన్ని పాటిస్తే జీవితంలోని ప్రతి చర్యలోను దీర్ఘకాల ఆనందాన్ని పొందగలం. బ్రహ్మచర్యంలో వీర్యశక్తిని సహజమైన జీవప్రక్రియల ద్వారా శరీరమంతటికీ పంచటానికి సాధ్యమౌతుంది.

25 సం॥లు వచ్చే వరకు వీర్య ప్రవాహం/వ్యాప్తి సహస్రారం నుంచి మూలాధారానికి, అచటి నుండి దేహభాగాలన్నింటికీ పంపబడటం అనేది సహజ జీవప్రక్రియ. ఈ వీర్యశక్తి ఒక్కసారి మూలాధారాన్ని చేరిందంటే దానిని తిరిగి వెనుకకు పంపటం అనేది అంత తేలికైన విషయం కాదు. యోగాభ్యాసంలోని ప్రత్యేక సాధనా పద్ధతుల ద్వారా మాత్రమే యిది సాధ్యం. **కుండలినీ జాగరణలో ప్రత్యేక ప్రాణాయామ సాధనలు** కొన్ని చేయటం వల్ల **సూర్యచక్రాన్ని** మేలుకొల్పవచ్చు. (సూర్యచక్రమనగా సోలార్ ప్లెక్సెస్‌లో దాగిన **సూక్ష్మశక్తి**). ఈ శక్తి వీర్యాన్ని తేజోవంతం చేసి, దేహమంతటికీ సూక్ష్మవ్యాప్తి **చెందటానికి సహకరిస్తుంది.** వీర్యం యొక్క సూక్ష్మరూప విద్యుత్‌ను క్రమంగా

వెన్నుపాము ద్వారా ఊర్ధ్వముఖంగా పంపటం యోగా, ప్రాణాయామాల **ఉన్నత పద్ధతుల వల్ల మాత్రమే సాధ్యం.** ఈ విధానంలో తగిన జాగ్రత్త గలిగి మెలిగితే వీర్యశక్తి మిగిలిన 5 చక్రాలు ద్వారా పయనించి సహస్రారం చేరుతుంది. ఈ శక్తి సహస్రారంచేత పోషించబడుతుంది. దీనినే బ్రహ్మానంద స్థితిగా వర్ణించారు. ప్రాచీన గ్రంథాలు దీనిని 'బ్రహ్మ నిర్వాణం' అని పేర్కొన్నాయి. ఈ స్థితిని సాధించినవారు నిజమైన యోగిగా సర్వజ్ఞుడైన మహేశ్వరుని (శివుని) తో సమానుడిగా వెలుగొందుతారు.

సాధారణ మానవులకు కుండలినీ జాగరణ, దానికి చెందిన యోగ సాధనలు తగినవి కావు. వీర్యశక్తి అపరిమితం గనుక ప్రతివారూ వారి వ్యక్తిగత జీవనశైలిని విమర్శనాత్మకంగా సమీక్షించుకోవాలి. దేహంలోని విశ్వశక్తి వృథా కాకుండా వుండేందుకు తగిన చర్యలను తీసుకోవాలి. ఆధునిక సమాజ విద్యావ్యవస్థలు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా భావించి, పవిత్ర వాతావరణాన్ని కల్పించేందుకు సహకరించాలి. ఈ వాతావరణంలో వీర్య నష్టాన్ని, వీర్యపు అధోగమనాన్ని నిరోధించటంతోపాటు, రోజువారీ దినచర్యలో క్రమశిక్షణ ద్వారా వీర్యశక్తిని ఊర్ధ్వగమనంలోకి మళ్ళించవచ్చు. బాల్యం నుంచీ జీవితంలో మంచి నైతిక విలువలు బోధించబడాలి.

దేహపు ప్రతికణంలోని వీర్యం అనే విశ్వశక్తికి ఆనకట్టలాగా రక్షించ గలగటం అనేది దైవిక దీవెనగా భావించవచ్చు. ప్రతివారూ ఇందుకోసం శ్రమించాలి. **ప్రతివారూ సాంఘిక బాధ్యతా నిర్వహణలో ఉత్సాహం తెచ్చుకొని సర్వోన్నత విశ్వశక్తి యొక్క బిడ్డలమని భావించాలి.**

అనుబంధం - 1

(కామకళ గురించి ప్రాచీన గ్రంథాలలోని వివరణలు)

1. స్వయం భూలింగ తన్మధ్యే సరంధ్ర పశ్చిమాలయమ్ ।
ధ్యాయేచ్చ పరమేశాని శివంశ్యామల సుందరం ॥

(శాక్తానంద తరంగిణి నుంచి)

తాత్పర్యం: బ్రహ్మరంధ్రం లోపల వున్న ముదురు నీలవర్ణపు అందమైన మహాలింగము అధో దృష్టితో వుంది. దాని పై ధ్యాస నిలుపు.

2. తత్రస్థితో మహాలింగః స్వయంభూః సర్వదా సుఖీ ।
అథోముఖః క్రియావాంశ్చ కామబీజేన చాలితః ॥

(కాళీకులామృత్ నుంచి)

తాత్పర్యం: బ్రహ్మరంధ్రంలో నివశించే మహాలింగం పరమానందానికి ఆధారమైనది. ఇది అధోముఖంగా ఉంటుంది. (అనగా సుషుమ్నా నాడిని చూస్తుంటుంది) ఇది నిరంతరం శక్తివంతంగా వుండి శక్తిని కామబీజం నుంచి గ్రహిస్తుంది.

3. ఆత్మ సంస్థ శివం త్యక్త్వా బహిఃస్థంయః సమర్చయేత్ ।
హస్తస్థం పిండముత్సృ జ్యభ్రమతే జీవితాశయా ॥
ఆత్మలింగార్చనం కుర్యాదనాలస్యం దినేదినే ।
తస్యస్యాత్సకలా సిద్ధి ర్నాత్రి కార్యవిచారణా॥

(శివ సంహిత నుంచి)

తాత్పర్యం: అంతర్హితుడైన శివుని గుర్తించక, బాహ్యామూర్తులను పూజించేవారు. తమ చేతికందిన ఆహారాన్ని వదలిపెట్టి, బయట ముష్టెత్తుకొనేరకం. జడత్వం, సోమరితనం వదలి మనలోని శివుని పూజించటమే సమస్త విజయాలకూ మూలసూత్రం.

4. నమో మహాబిందుముఖీ చంద్రసూర్యస్తనద్వయా ।
సుమేరూదీర్ఘ కలయా శోభమానా మహీపదా ॥
కామరాజ కళారూపా జాగర్తిస చరాచరా ।
ఏతత్ కామకళా వ్యాప్తం గుహ్యాద్గుహ్య తరం మహత్ ॥

(రుద్రయామల తంత్రం నుంచి)

తాత్పర్యం: ఆమె వదనం - శూన్యం, సూర్యచంద్రులామె స్థనములు. ఆమె గాంభీర్యము మేరు నగము, ధరిత్రి ఆమె అలంకారము, జీవులన్నింటిలోని

కామకళయే ఆమెశక్తి, ఆమె కామకళాత్మకయై సర్వవ్యాప్తంగా ఉన్న గుప్తమైన శక్తి.

5. మూలాధారే హియత్ పద్మం చతుష్పత్రం వ్యవస్థితమ్
తత్ర కందేఽస్తియా యోనిస్తస్యాం సూర్యోవ్యవస్థితః ॥
(శివసంహిత నుంచి)

తాత్పర్యం : చతుర్దళములు గల (కమలం) మూలాధారము యొక్క కేంద్రములో మెరిసే యోని ఇమిడి ఉంది.

6. తస్మిన్నాధార పద్మేచ కర్ణికాయాం సుశోభనా ।
త్రికోణా వర్తతే యోనిః సర్వతంత్రేషు గోపితా ॥
(శివ సంహిత నుంచి)

తాత్పర్యం: పద్మపు ఆధారం (కాడ / మూలాధారం)తో త్రికోణాకృతి గలది యోని. అన్ని తంత్రాలలోని రహస్యమిదే.

7. యత్తద్గుహ్యమితి ప్రోక్తం దేవయోనిస్తు శోచ్యతే ।
అస్యామ్ యో జయతే వహ్నిః స కల్యాణి ప్రద్యుచతే ॥
(కాత్యాయన స్మృతి నుంచి)

తాత్పర్యం: మహత్తర కేంద్రం దేవ యోని. దీని యందు ప్రజ్వలించిన అగ్ని మంగళకరమైనది.

8. ఆధారం ప్రథమం చక్రం స్వాధిష్టానం ద్వితీయకమ్ ।
యోనిస్థానం ద్వయోర్మధ్యే కామరూపం నిగద్యతే ॥
(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: మొదటిది మూలాధార చక్రం, రెండవది స్వాధిష్టాన చక్రం. ఈ రెండింటి మధ్యదే యోని. ఇదే కామస్థానం.

9. ఆధారాఖ్యే గుదస్థానే పంకజంచ చతుర్దళం ।
తన్మధ్యే ప్రోచ్యతే యోనిః కామాఖ్యా సిద్ధ వందితా ॥
(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: గుదస్థానానికీ, పురుష స్థానానికీ మధ్య చతుర్దళాలతో మెరుస్తూ వున్న కమలమే మూలాధారం. దాని మధ్య త్రికోణాకృతి గల యోని వుంటుంది. ఈ యోని సిద్ధులచేత పూజించబడుతుంది. ఈ యోని పంచశత సంఖ్యా రూపంలో ఉండి కామాన్ని నిక్షిప్తం చేసుకొన్నదై ఉంటుంది.

10. యత్సమాధౌ పరంజ్యోతిరనంతం విశ్వతో ముఖం ।
తస్మిన్ దృష్టే మహాయోగేయాతా యాతన్న విందతే ॥
(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: యోగనిద్రలో ఉన్నప్పుడు ఈ త్రికోణ యోని బిందువు వద్ద, సర్వవ్యాపకమైన దైవిక ప్రకాశం కనిపిస్తుంది. ఈ ప్రకాశమే తుది వినాశనానికీ విశ్వావతరణకూ మూలమైనది. యోగి, గాఢమైన యోగనిద్రలో వుంటే ఈ ప్రకాశాన్ని కలిగి ఉంటాడు. జీవబంధాల నుంచి విముక్తుడై మరణాన్ని జయిస్తాడు.

11. భగః శక్తిర్భగవాన్ కామ ఈశ ఉభా దాతారా విహ సౌభగానాం ।
సమప్రధానౌ సమసత్వౌ సమ ఓజౌ తయోః
శక్తిరజరా విశ్వయోనిః ॥ (త్రిపురోపనిషత్ నుంచి)

తాత్పర్యం: కామం, ఒక దైవిక శక్తి రూపం. ఇది అత్యంత శక్తిగలది. ఈ దైవికశక్తి వలనే ప్రపంచం తన మనుగడ సాధించగలుగుతుంది.

12. లింగవేదీ ఉమాదేవీ లింగం సాక్షాన్ మహేశ్వరః ।
(లింగ పురాణం నుంచి)

తాత్పర్యం: పార్వతీ దేవి లింగవేది (యోని). మహేశ్వరుడు లింగం.

13. సా భగఖ్యా జగద్ధాత్రీ లింగమూర్తే స్త్రి వేదికా ।
లింగస్తు భగవాన్ ద్వాభ్యామ్ జగత్ సృష్టిర్ద్విజోత్తమాః ॥
లింగమూర్తిః శివోజ్యోతిస్తమమనశ్చోపరి స్థితః ।
(లింగ పురాణం నుంచి)

తాత్పర్యం: 'భగము' అనగా జగన్మాత. త్రిగుణాలలోని లింగరూపానికీమె ప్రతీక. లింగరూపంలోని శివుడు, భగరూపంలోని లింగవేది (యోని) దేవతయైన ఉమను కలియటం వలన సృష్టి యేర్పడిందని ద్విజులు పేర్కొన్నారు. లింగరూపంలోని శివుడు, మన శరీరంలో నిండియున్న ప్రకాశరూపుడు. ఈ ప్రకాశం మనకు కన్పించకుండా మాయ (ప్రాపంచిక బంధాలు) అడ్డుపడుతుంది.

14. **ధ్యాయేత్ కుండలినీదేవీ స్వయంభూలింగవేష్టినీం ।**
శ్యామామ్ సూక్తం సృష్టిరూపాం సృష్టి స్థితిలయాత్మికాం ॥
విశ్వాతీతాం జ్ఞానరూపాం చింతయేద్ ఉర్ధ్వవాహినీం ॥

(షట్చక్ర నిరూపణమ్ నుంచి)

తాత్పర్యం: సూక్ష్మ రూపియై లింగాన్ని పరివేష్టించి వుండి, విశ్వస్థితికి మూలమైన కుండలినీ దేవతను ధ్యానించటంవల్ల ఆమె మేల్కొని ఊర్ధ్వ గమనం (మూలాధారం నుండి సహస్రారం వరకు) ప్రారంభిస్తుంది.

15. **యోనిమధ్యే మహాలింగం పశ్చిమాభి ముఖస్థితమ్ ।**
మస్తకే మణివద్బింబమ్ యోజానాతి సయోగవిత్ ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: యోని మధ్యలోని స్వయంభూ మహాలింగం, సుషుమ్నా నాడిని చూస్తూ వుంటుంది. లింగ పై భాగం మణి వంటి ప్రకాశం కలిగి ఉంటుంది. అదే కుండలిని. ఈ కుండలిని శక్తే యోగుల బంధనాలు తెంచగలది. ఈ సత్యాన్ని గుర్తించినవారు యోగంలోని నిజమైన జ్ఞానం పొందుతారు.

16. **తప్తచామీ కరాభాసం తడిల్లేఖేవ విస్ఫురత్ ।**
త్రికోణం తత్పరం వహ్నిరధో మేఢ్రాత్ ప్రతిష్ఠితం ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: మేఢ్రము క్రింద కుడి భాగంలో మేలిమి బంగారు కాంతితో

త్రికోణం ఉంటుంది. దానిలో కాలాగ్ని వుంటుంది. ఇదే సృష్టికీ వినాశనానికీ కూడా మూలశక్తి.

17. **పూర్వాక్తా ధాకినీ తత్ర కర్ణికాయాం త్రికోణకమ్ ।**
యన్మధ్యే వివరం సూక్ష్మం రక్తాభం కామబీజకమ్ ॥
తత్ర స్వయంభూలింగ స్నాధో ముఖారక్తక ప్రభః ॥

(శక్తి తంత్రం నుంచి)

తాత్పర్యం: నిరంతరం వినియోగించబడుతున్న సర్వవ్యాప్త శక్తి (మాయ) పద్మపు కాడమీద గల త్రికోణపు మధ్యభాగంలోని సూక్ష్మరంధ్రంలో కామమూలమైన మహాలింగానికి అథోముఖంగా, రక్తవర్ణంతో వుంటుంది.

18. **తత్రబంధూకపుష్పాభం కామబీజం ప్రకీర్తితమ్ ।**
కలలేనసమం యోగే ప్రయుక్తాక్షర రూపిణం ॥
సుషుమ్నాపిచసంశ్లిష్టో బీజంతత్రవరం స్థితం
శరశ్చంద్రనిభం తేజస్స్వయ మేతత్ స్ఫురస్థితమ్ ॥
సూర్యకోటి ప్రతీకాశం చంద్రకోటిసుశీతలమ్ ।
ఏతత్రయం మిలిత్వైవ దేవీత్రిపురభైరవీ ॥
బీజ సంజ్ఞమ్ పరం తేజస్తదేవ పరకీర్తితమ్ ।
క్రియా విజ్ఞాన శక్తిభ్యాంయుతం యత్పరితోభ్రమత్ ॥
ఉత్తిష్ఠద్విశతస్తంభ సూక్షంశోణ శిఖాయుతం ।
యోనిస్థం తత్పరం తేజః స్వయంభూలింగం సంజ్ఞిం ॥

(శివసంహిత నుంచి)

తాత్పర్యం: ఎక్కడైతే కుండలిని దాగి ఉంటుందో అక్కడ బంగారు, ఎరువు వర్ణ ప్రకాశంతో పుష్పాకృతి గల కామబీజం వుంటుంది. కుండలినీ, సుషుమ్న, కామబీజ అనేవి సూర్యచంద్రుల వలె ప్రకాశవంతమైనవి. ఈ మూడూ కలిసే బిందువును త్రిపురభైరవీ అని పిలుస్తారు. దైవిక ప్రకాశమూలకాన్ని 'బీజ' అని అంటారు. ఈ 'బీజ'మనేది జ్ఞాన, క్రీడల మిళితశక్తి కలిగి ఊర్ధ్వ ముఖియై

దేహమంతా ప్రవహిస్తూ వుంటుంది. ఇది అధిక ప్రకాశపు (దైవిక ప్రకాశం) జ్వాలగా యోనిలో వుంటుంది. ఈ శక్తినే ప్రతివారిలో దాగి ఉండే 'లింగ' శక్తి అంటారు.

19. యోనిస్థానే మహాక్షేత్రే జపా బంధూక సన్నిభమ్ ।
రజోవసతి జంతూనామ్ దేవీతత్త్వం సమాహితమ్॥
రజసోరేతసో యోగాద్రాజ యోగ ఇతి స్మృతః ॥

(యోగ శిఖోపనిషద్ నుంచి)

తాత్పర్యం: రజస్సు అనే శక్తి ప్రకాశవంతమైన ఎరుపురంగు కలిగి మూలాధారము లోపల, లోతుగా (యోనిస్థానం) ఉంటుంది. ఇది దైవిక శక్తి లోని స్త్రీ భాగం. ఇది దైవిక శక్తి యొక్క పుం భాగంతో (వీర్యంతో) కలిసినప్పుడు రాజయోగాన్ని సాధించవచ్చు.

20. గలితోపి యదా బిందుః సంపృక్తోయోనిమండలే।
జ్వలితోపి యథా బిందుః సప్రాప్తశ్చ హుతాశనమ్ ॥
వ్రజత్యూహర్య హఠాచ్ఛిక్త్యా నిబద్ధో యోనిముద్రయా ॥
సఏవ ద్వివిధో బిందుః పాండురో లోహితస్థా ।
పాండురం శుక్రమిత్యాహుర్లోహితాఖ్యో మహారజః ॥
విద్రుమద్రుమ సంకారామ్ యోనిస్థానే స్థితంరజః ।
శీర్షస్థానే వసేద్బిందుస్తయోరైక్యం సుదుర్లభమ్ ॥

(ధ్యానబిందు ఉపనిషద్ నుంచి)

తాత్పర్యం: వీర్యము నియంత్రించబడక, సహస్రారం నుంచి అథోముఖంగా ప్రవహించితే నిరుపయోగమగును. ఇది యోని (కుండలినీ మహాశక్తికి నిల్వ స్థానం) వద్దకు తీసుకెళ్ళబడి సూక్ష్మీకరించబడుతుంది. ఈవిధంగా శక్తి పొందిన వీర్యం ఊర్ధ్వముఖంగా పయనించటానికి యోని ముద్ర అనే యోగసాధన ఉపయుక్తమౌతుంది. ఇప్పుడు వీర్యం అత్యంత శక్తివంతమైన రూపంలో సహస్రారాన్ని చేరుతుంది. **మూలాధారం వద్ద గల యోనిలోని రజము,**

సహస్రారంలోని వీర్యము ఐక్యమయ్యే పవిత్ర కార్యాన్నే ఆధ్యాత్మిక కామం అంటారు.

21. స పునర్ద్వివిధో బిందుః పాండురో లోహితస్థదా ।
పాండురః శుక్రమిత్యాహుర్లోహితాఖ్యో మహారజః ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: ప్రాణశక్తి రెండు బిందువుల రూపంలో వుంటుంది. వీటిలో లేత పసుపురంగు గలది (శుక్ర) వీర్యకణం, లేత రక్తవర్ణం గలది (మహారజ) అండకణము.

22. సిందూరద్రవ సంకాశం నాభిస్థానే స్థితఃరజః ।
శీర్షస్థానే స్థితో బిందుస్థయో రైక్యం సుదుర్లభం ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: సింధూర వర్ణపు జిగట ద్రవము రజము. ఇది నాభి క్రింద సూర్యభాగంలోనూ, వీర్యబిందువులు గొంతు వెనుక లోపలిభాగంలో గల స్వాధిస్టాన చక్రపు అంతర్గతమైన చంద్రభాగంలో వుంటాయి.

23. బిందుః శివోరాజః శక్తిశ్చంద్రో బిందురజో రవిః ।
అనయోః సంగమాదేవ ప్రాప్యతే పరమం పదం ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: బిందు (వీర్య) అనగా శివ, రజ అనగా శక్తి. ఈ రెండింటి కలయికే యోగాభ్యాసపు అంతిమలక్ష్యం. నిజమైన యోగాభ్యాసమనగా సూర్యచంద్రులలోని ఈ కలయికే.

24. వాయునాశక్తి చారేణ ప్రేరితంతు యదారజః ।
యాతి బిందోః సహైకత్వం భవేద్దివ్యం వపుస్తతః ॥

(గో రక్ష పద్ధతి నుంచి)

తాత్పర్యం: శక్తి ఛాలినీ పద్ధతి (జీవ శక్తి ఉత్పత్తి కోసం చేసే యోగ సాధన)లో

రజ, వీర్యాలు దేహంలో కలయటం అనేది అంత్యదశ. ఈ దశలో దేహం దైవికంగా అదృశ్యమౌతుంది.

25. అపానే శరీరస్థా రజ-వీర్య ఏకతా సిద్ధిదాయికా ।
స బిందుస్థ ద్రజశ్చైవ ఏకీభూత స్వదేహగౌ ॥
వజ్రోల్యభ్యాస యోగేన సర్వసిద్ధిం ప్రయచ్ఛతః ।

(హఠయోగ ప్రదీపిక నుంచి)

తాత్పర్యం: వజ్రోలీ సాధన ద్వారా (అత్యుత్తమ యోగసాధనా స్థాయి) దేహంలోని రజ, వీర్యములు కలిసి సర్వశక్తివంతంగా మారతాయి. దీని తర్వాత చెప్పబడే రెండు శ్లోకాలూ శివుని త్రినేత్రం ద్వారా వెలువడిన జ్వాలతో మన్మధుని కాల్చివేయటాన్ని తెలిపారు. ఇదే జ్ఞాన సముపార్జనతో కామాన్ని పవిత్రీకరించి కామశక్తిని సూక్ష్మీకరించుకోవటం. బ్రహ్మచర్యాన్ని పాటించటం ద్వారా ఆధ్యాత్మిక కామం (పైన చెప్పినది) తుచ్ఛ కామం కంటే అనంతమైన ప్రకాశం శక్తి గలది అవుతుంది. ఈ ఆధ్యాత్మిక కామం అనేది దివ్యమైన బ్రహ్మజ్ఞాన స్థితి.

26. భస్మీభూతే స్మరే శంభుః తృతీయనయనాగ్నినా ।
తస్మిన్ ప్రవిష్టే జలధౌవద త్వం కిమభూత్తతః ॥ (శివపురాణం నుంచి)

తాత్పర్యం : శివుని మూడవ కంటి పవిత్రాగ్ని తగిలి మన్మధుడు బూడిదైన తర్వాత ఆ మూడవ కంటి జ్వాల ఆరకుండా వెళ్ళి సంద్రంలో కలిసింది. పిదప ఆ అగ్ని ఏమైంది?

27. తం చ జ్ఞాత్వా తథాభూతం తృతీయేనేక్షణేన వై ।
స సర్జ కాళీం కామారిః కాలకంఠీ కపర్దినీం ॥

(లింగ పురాణం నుంచి)

తాత్పర్యం: శివుని త్రినేత్రపు అగ్ని శక్తి వినాశకారి. ఈ విధంగా శివుడు లయకారుడు. మన్మధుడు పుష్పబాణుడు కనుక యితడు కోరికల సృష్టికర్త. ఈ విధంగా వీరిద్దరూ సృష్టినీ, వినాశనాన్నీ నిర్వర్తిస్తున్నారు.

అనుబంధం - 2

(కామకళ గురించి ప్రాచీన గ్రంథాలలోని వివరణలు)

1. అపానే మూల కందాఖ్యం కామరూపంచ తజ్జగుః ।
తదేవ వహ్ని కుండస్యాత్ తత్వ కుండలినీ తథా ॥

(యోగరాజోపనిషద్)

తాత్పర్యం: మూలాధారంలో కంద దుంప వేర్లున్నాయి. యివి కామ బీజాన్ని చుట్టి అల్లుకొని వుంటాయి. ఇదే కుండలినీ మూలస్థానం.

2. దేవీ హ్యేకాగ్రాసీత్ సైవ జగస్మండల సృజత్ ।
కామకళేతి విజ్ఞాయతే శృంగారకళేతి విజ్ఞాయతే ॥

(బృహత్పృచోపనిషద్)

తాత్పర్యం: ఈ లోకమంతా దైవిక శక్తిచే సృష్టించబడింది. దానినే కామకళ అంటారు. దీనినే సౌందర్య కళ (ప్రకృతి సౌందర్యానికి ప్రతీక) అని కూడా అంటారు.

3. కామీకళామ్ కామరూపాం చికిత్వానరోజాయతే
కామరూపశ్చకామః **(త్రిపురోపనిషద్)**

తాత్పర్యం: కామంలోని గొప్ప శక్తినే కామకళ అంటారు. ఈ శక్తిని ఆరాధించే వారు, సూక్ష్మంగా ప్రతి విషయాన్నీ కామరూపంలోకి మార్చగలరు. వారి కామనలన్నీ త్వరితగతిన నెరవేరుతుంటాయి.

4. సహస్రారో పరి బింద్వ్యా కుండల్యా మేళనం శివే ।
మైధునం శయనం దివ్యంయతీనాం పరికీర్తితమ్ ॥

(యోగినీతంత్ర)

తాత్పర్యం: కుండలిని సహస్రారంలోని వీర్యంతో కలవటాన్నే 'దివ్యమైధునం' అంటారు. దివ్యమైధునమనగా కామబీజం జ్ఞానబీజంతో కలవటం.

5. పరశక్త్యాత్మ మిధున సంయోగానంద నిర్జరాః ।
ముక్తాత్మ మిధునాతత్ స్యాదితరం స్త్రీ నివేషకః ॥ (తంత్ర సారం)

తాత్పర్యం: ఆత్మ, విశ్వాత్మను ఆలింగనం చేయటాన్ని దివ్య మైధునమంటారు. ఇది ఋషులచే సాధన చేయబడుతుంది. ఇదే బ్రహ్మానందం.

6. సుషుమ్నా శక్తి సుధృష్టా జీవోయం తు పరః శివః ।
తామోస్తు సంగమే దేవైః సురతం నామకీర్తితం ॥ (తంత్ర సారం)

తాత్పర్యం: సుషుమ్న అనగా శక్తి, బ్రహ్మరంధ్రమనగా శివ. ఈ రెండింటి కలయికే దైవిక సంయోగం

7. ఏశ బీజీ భవాన్ బీజమహం యోనిః సనాతనః ॥ (వాయు పురాణం)

తాత్పర్యం: నీవే బీజానివి (వీర్యం), నేను యోనిని అని జీవుడు బ్రహ్మతో చెబుతున్నాడు.

8. బిందుః శివో రజః శక్తి రూభ్యోర్మిలనాత్ స్వయం
(శివసంహిత 1/100)

తాత్పర్యం: వీర్యం శివ రూపం. రజం శక్తి రూపం. వీటి కలయిక వల్ల విశ్వ శక్తి సృష్టించబడుతుంది.

9. జాతవేదః స్వయం రుద్రః స్వాహా శర్వార్ధకామినీ ।
పురుషాఖ్యో మనుః శంభుః శతరూపా శివప్రియా ॥
(లింగ పురాణం)

తాత్పర్యం: జాతవేద అగ్నియే శివుడు. స్వాహా అగ్నియే మహాశక్తి. ఇవి రెండే శివశక్తి అనే దైవికశక్తులు

10. అహమ్ బిందురజః శక్తి రూభ్యోర్మేలనం యధా ।
యోగినామ్ సాధనావస్థా భవేద్దివ్యం వపుసన్తదా ॥
(శివసంహిత 4/87)

తాత్పర్యం : నిజమైన యోగులు బిందు (వీర్యం), రజములనే శక్తులను తమ దేహంలో ఖచ్చితమైన పాళ్ళలో కలిగి ఉంటారు. అదే వారికి దైవత్వాన్ని ప్రసాదిస్తుంది. మానవదేహంలో విశ్వవివేకం రెండు ప్రవాహాల రూపంలో జడము, ప్రాణముగా వుంది. ఈ రెండు ప్రవాహాల సంయోగ ఏకత్వమే (కుండలినీ జాగరణ) అతీంద్రియ శక్తులు ప్రసాదిస్తుంది. ఈ ప్రక్రియను పురాతన గ్రంథాలలో శివుడు పార్వతిని పెళ్ళాడాక వారికిద్దరు కమారులు ఉద్భవించారని ప్రతీకాత్మకంగా చెప్పారు.

11. యస్మాజ్జాతస్తతో నామ్నః భవిష్యతి వినాయకః ।
ఏశ విఘ్న సహస్రాని దేవా దీనాం హనిష్యతి ॥
పూజయిష్యంతి దేవాశ్చదేవి లోకాశ్చరా చరాః ।
ఇత్యేవముక్త్వా దేవ్యాస్తు దత్తవాన్ స్తనయం సహి ॥
(వామన పురాణం)

తాత్పర్యం: వినాయకోత్పత్తి సందర్భంలో శివుడు పార్వతితో "మన ఈ కుమారుడు సమస్త జ్ఞానానికి ప్రతీక గనుక ఇతనికి వినాయక, గణేశ అని నామకరణం చేద్దాం. అతడు దైవిక శక్తులను సాధించటంలో వచ్చే విఘ్నాలు తొలగిస్తాడు. జీవులు, దేవతలూ ఇతనిని పూజిస్తారని చెప్పి, విఘ్నరాజుని పార్వతికి అప్పగించాడు.

12. స్కందోద్భవదనా ద్వహ్నేః శుక్రాత్షడ్ వదనోరిహా ।
నిశ్చక్రామోద్భుతో బాలోరోగ శోక వినాశనః ॥
(పద్మ పురాణం)

తాత్పర్యం : షణ్ముఖుడైన కుమారుడు, శివపార్వతులకు జన్మించాడు. సమస్త బాధల్నీ తొలగించే అద్భుత దేవుడితడు. (ఆదిశంకరులు కుండలినీ, సహస్రార, షట్చక్రాల విషయకమై దృష్టి నిలిపి విలువకట్టలేని జ్ఞాన సంపదని తన సౌందర్యలహరిలో పొందుపర్చారు. ఈ క్రింది శ్లోకాలు సౌందర్యలహరిలోనివి).

13. మహీమ్ మూలాధారే కమపి మణిపూర హుతవహః ।
స్థితమ్ స్వాధిష్టానే హృది మరుత మాకాశముపరి
మనోఽపి భ్రూమధ్యే సకలమపిభిత్వా కులపథం
సహస్రారే పద్మే సహరహసిపత్యా విహరసి ॥ (సౌందర్యలహరి)

తాత్పర్యం: అత్యంత శక్తి గల ఓ కుండలినీ – మూలాధార చక్రమందలి భూమి, స్వాధిష్టానంలోని అగ్ని, మణిపూరకంలోని నీరు, అనాహతంలోని గాలి, విశుద్ధ చక్రంలోని శూన్యము (ఈథర్), లను అధిగమించి ఆజ్ఞా చక్రంలోని బుద్ధిలో ప్రవేశించి, సహస్రారమందలి పరబ్రహ్మ (విశ్వవివేకం)తో సంయోగించి ఆనందించు.

14. అవాప్య స్వాం భూమిం, భుజగని భమ ధ్యుష్టవలయం ।
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుండే కుహరిణి ॥
(సౌందర్యలహరి 10)

తాత్పర్యం: అద్భుత శక్తివంతురాలవైన కుండలినీ నీవు సర్పాకృతితో వంపు తిరిగి, మూలాధారంలో చుట్ట చుట్టుకొని నిద్రించు.

15. అవిద్యా నా మంత స్తిమిరమి హిరోద్దీపనకరీ ।
జడానాం చైతన్య స్తవక మకరంద స్రుతి శిరా ॥
దరిద్రాణాం చింతామణి గుణనికాజన్య జలధౌ ।
నిమగ్నానాం దంష్ట్రా, మురసి కువరాహస్య భవతీ ॥
(సౌందర్యలహరి)

తాత్పర్యం: కుండలినీ! నీవు సూర్యుని వంటి ప్రకాశంతో అవిద్య అనే చీకటిని పారద్రోలగలవు. నీవు జ్ఞాన ప్రవాహినివి. దానితో జడత్వ బుద్ధిలో చైతన్య మకరందాన్ని నింపగలవు. దరిద్రులకు కోరిన కోర్కెలు తీర్చే చింతామణివి. భవసాగరంలో మునిగిన వారికి ఆశ, ఆధారమూ ఇవ్వగల నౌకవు నీవే. దుష్టశక్తుల్ని సంహరించే వరాహమూర్తి పదునైన కోరల వంటి శక్తి నీకు స్వంతమై వుంది. (ఆది శంకరులు తన సౌందర్యలహరిలో 36 నుంచి 41

శ్లోకాలలో షట్చక్రాలను జాగృతపర్చి కుండలినిని ఊర్ధ్వముఖిని చేయటానికి అవసరమైన యోగసాధనారీతిని పేర్కొన్నారు. కుండలిని దయవల్లనే అతిసామాన్య బాలుడైన తాను ఇంత విఖ్యాతుడనయ్యానని ఆయన క్రింది శ్లోకంలో పేర్కొన్నారు.)

16. తవస్తన్యం మన్యే ధరణి ధరకన్యే హృదయతః ।
పథః పారావారః పరివహతిం సారస్వతమిప ॥
దయావత్యాదత్తం ద్రవిడ శిశురా స్వాధ్య తవయత్ ।
కవీనాం ప్రౌఢానామజని కమనీయః కవయితా ॥
(సౌందర్యలహరి)

తాత్పర్యం: ఓ కుండలినీ మాతా ! నీ స్తనముల జ్ఞాన క్షీర పానము చేయటం వల్ల, ఈ పసివాడైన ద్రవిడ బిడ్డ, నీ పై కమనీయ కవితలల్లగల పరిపూర్ణ జ్ఞానియైనాడు సుమా !

అంతిమ సందేశం

నా ఆత్మ నివశించే ఈ దేహము, భూమిని త్యజించే కాలమాసన్నమైంది. సర్వవ్యాపకుడైన అంతర్యామికి ఆత్మ సమర్పణ చేయటంలో నా ఎనభై యేళ్ళ జీవితకాలంలోని ప్రతి శ్వాసా హిమాలయ సానువుల్లో సూక్ష్మదేహంతో వున్న నా గురుదేవుల ఆజ్ఞను శిరసావహించి, నిస్వార్థంగా, ఏకీకృత లక్ష్యసాధనలో ఉపయోగించిందే. **మానవత్వపు ఔన్నత్యాన్ని సత్యయుగపు స్వర్ణకాంతిలోకి ప్రవేశపెట్టటం అనేది ఆశ్చర్యకరమైన, అతి ప్రయాసతో కూడుకున్న లక్ష్యం.** ఈ లక్ష్యాన్ని త్వరితంగా, సమర్థవంతంగా సాధించేందుకుగాను స్వేచ్ఛాయుత ఆత్మగా, అన్ని విజయాలకు మూలమైన, దివ్య విశ్వశక్తి రూపమై వెలిగే వివేకమును ఉపయోగించి కృషిచేయాలి. ఈ దిశలో నశించే గుణమున్న ఈ దేహరూపినై కొంత ప్రయత్నం చేశాను. ఇప్పుడిక దేహపరిత్యాగ నిర్ణయం జరిగిపోయింది.

భౌతికంగా నేను ఈ ధరిత్రిని విడిచినా పై లక్ష్యపు సాధనకై ఒక మాధ్యమంగా, సాధనంగా ఎల్లప్పుడూ వెలుగుతూనే వుంటాను. నా సూక్ష్మ దేహంతో నేను జీవించే వుండి, శాంతికుంజ్‌లోనే కాక. నా పరిజనులున్న అన్నిచోట్లా వారికి అండగా వుండి, మీ అందరిలో సమ్మిళితుడనై మీకు మార్గదర్శకత్వం వహిస్తాను. మీకు సహకారిగా, స్నేహితునిగా, ప్రేరకునిగా వుంటూ మానవత్వాన్ని సత్యయుగంలోకి తీసుకువెళ్ళేందుకు మీ అందరికీ సహకరిస్తూ అమరత్వజ్యోతిగా ప్రకాశిస్తాను. మానవత్వం ఒకేసారి దృఢంగా లంఘించి, విశ్వచైతన్యభావన ప్రకాశవంతమైన యుగాన్ని సాధించాక నేను చివరకు ప్రకాశవంతమైన జ్యోతిరాత్మగా మారగలను.

నన్ను బంధించిన ఆధ్యాత్మిక సంబంధ బాంధవ్యాలు మరింత బలంగా, గాఢంగా నా నిర్యాణ సమయానికి నన్ను పెనవేశాయి.

నా ఆత్మ వికసించిన బ్రహ్మకమలం వంటిది. నా జీవిత కాలమంతా అసంఖ్యాకంగా ఈ కమలపు విత్తనాల్ని, నా వైపు దృష్టి సారించిన జిజ్ఞాసాత్మల్లో నాటాను. సారవంతమైన దేహాత్మల్లో పడిన ఈ విత్తనాలు తప్పకుండా మొలకెత్తి, వారు పూర్తిగా వికసించిన బ్రహ్మకమలాలుగా పరివర్తను లౌతారనే విశ్వాసం నాకుంది. ఈ దివ్యమైన బ్రహ్మకమలాలన్నీ భూమిపై దివ్య ప్రకాశాన్ని విస్తరింప చేయటంలో కరదీపికలుగా వెలుగుతాయి.


నా పరిజనులందరికీ నా ఆశీస్సులు, ప్రేమ, ప్రార్థనాపూరిత శుభ కామనలు అందిస్తున్నాను. ఈ పవిత్ర కార్యాచరణలో నిస్వార్థులై, దయా పూరితులై నిమగ్నమై వున్న వారందరితో నే నెల్లప్పుడూ ఉంటాను.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

యుగనిర్మాణ సత్సంకల్పాలు

పూజ, జపం మొదలైనవి తర్వాత వీటిని నిత్యమూ చదువుతూ ఉండాలి.

1. ఈశ్వరుని సర్వవ్యాపకునిగాను, న్యాయనిర్ణేతగానూ, మేము అంగీకరించి, ఆయన ఆజ్ఞలను మా జీవితంలో తీర్చిదిద్దుకుంటాము.
2. శరీరాన్ని దైవమందిరంగా భావించి, ఆత్మ సంయమనం, నియమపాలన ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకుంటాము.
3. మనస్సును దురాలోచనలు, దుర్వ్యసనాల నుండి రక్షించుకొనుటకై స్వాధ్యాయ సత్సంగాలను ఏర్పాటు చేసుకుంటాము.
4. ఇంద్రియ సంయమం, అర్థ సంయమం, సమయ సంయమం మరియు ఆలోచనా సంయమాలను నిరంతరమూ అభ్యసిస్తుంటాము.
5. మమ్ము మేము సమాజం యొక్క అభిన్నఅంగాలుగా గుర్తుంచుకొని, అందరి హితములోను మా హితాన్ని చూసుకుంటాము.
6. విధులను నిర్వర్తిస్తాము. చేయకూడని పనులు చేయము. పౌరబాధ్యతలను పాటిస్తాము.
7. వివేకము, నిజాయితీ, బాధ్యత, పరాక్రమం జీవితంలో అవిచ్ఛిన్నమైన ఒక అంగంగా గుర్తిస్తాము.
8. నలుదిక్కులా మధురమైన, స్వచ్ఛమైన, నిరాడంబరమైన, సహృదయ వాతావరణాన్ని నిర్మిస్తాము.
9. అవినీతితో పొందిన సాఫల్యం కంటే, నీతితో పొందిన ఓటమినే శిరసా వహిస్తాము.
10. వ్యక్తి విలువకు గీటురాయి వ్యక్తి సాఫల్యము, యోగ్యత, అంతస్థులు గాక అతని సద్భావనలు, సత్కర్మలని గుర్తిస్తాము.
11. ఇతరులు మా యెడల ఏవిధంగా ప్రవర్తించాలని కోరుకుంటామో, మేము ఇతరుల యెడ ఆవిధంగానే ప్రవర్తిస్తాము.
12. స్త్రీ పురుషులం పరస్పరం పవిత్ర దృష్టిని కలిగి ఉంటాము.
13. ప్రపంచంలో సత్ప్రవృత్తుల పుణ్య ప్రచారానికై మా సమయం, పలుకుబడి, జ్ఞానం, పురుషార్థం, సంపత్తిలో కొంతభాగాన్ని నియమిత ప్రకారం వినియోగిస్తుంటాము.
14. సాంప్రదాయాల కంటే వివేకానికి ప్రాముఖ్యతనిస్తాము.
15. సజ్జనులను సంఘటితపరుచుటలో, అవినీతియెడల కాఠిన్యత కలిగి ఉండుటలో, సృజనాత్మక కార్యకలాపాలలో పూర్తి ఆసక్తిని కలిగి ఉంటాము.
16. దేశ ఐకమత్యము, సమానతల యెడల శ్రద్ధ చూపుతాము. జాతి, లింగ, భాష, ప్రాంత, సాంప్రదాయాల కారణంగా, పరస్పరం ఎలాంటి భేదభావాన్ని కలిగి ఉండము.
17. మానవుడు తన భాగ్యానికి తానే నిర్మాత. ఈ విశ్వాసం ఆధారంగా మేము ఉత్కృష్టులమై, ఇతరులను శ్రేష్ఠులుగా చేస్తే, యుగం తప్పక మారుతుందని మా విశ్వాసం.
18. మేము మారుతాం-యుగం మారుతుంది. మేము చక్కబడతాం-యుగం చక్కబడుతుంది. ఈ తథ్యముపై సంపూర్ణ విశ్వాసము ఉన్నది.



పండిత శ్రీరామశర్మ ఆచార్య

శ్రీరామశర్మ ఆచార్య ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలోని ఆవల్‌ఖేడా గ్రామంలో అశ్వీయుజ కృష్ణ త్రయోదశి, 1911 సం॥ సెప్టెంబరు 20వ తేదీన ఒక జమిందారీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

10వ యేట కాశీలో పండిత మదనమోహన మాలవ్యాగారిచేత గాయత్రీ మంత్రదీక్ష యజ్ఞోపవీత ధారణ చేయించుకున్నారు.

15వ యేట గురుసత్తా సాక్షాత్కారం పొంది వారి ఆదేశముతో అఖండదీప సమ్ముఖంలో 24 సం॥లు సంవత్సరమునకు 24 లక్షల గాయత్రీ మంత్ర జపం చొప్పన 24 మహా పురశ్చరణలు చేశారు.

1940 వసంత పంచమి నుండి అఖండజ్యోతి మాసపత్రిక ప్రకటనలు లేకుండా నెలకు పది లక్షల కాపీలకు పైగా ఇప్పటికీ ప్రచురిస్తున్నారు. వైజ్ఞానిక, ఆధ్యాత్మికవాదంపై 3 వేలకు మించి చిన్నా పెద్దా పుస్తకాలను రచించి ప్రచురించారు. (1008 కుండీల) అశ్వమేధ యాగములు భారతదేశములో 23, విదేశాలలో 5 చేశారు. ప్రతి యాగంలో కొన్ని లక్షల మంది పాల్గొన్నారు.

“బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్” అనే పరిశోధనాశాలను స్థాపించారు. ఇప్పటివరకు అసంభవమైనవిగా పరిగణించబడుచున్న ఆధ్యాత్మిక విలువలకు సంబంధించిన విద్య పూర్తిగా ఒక విజ్ఞాన శాస్త్రంగా అభివృద్ధి చెందుతుందని అక్కడ లభిస్తున్న ఫలితాలను బట్టి నిర్ధారణ చేయవచ్చును.

2400 శక్తి పీఠాలను స్థాపించారు. 20, జూన్ 1971లో తన 60వ యేట మథుర వదలి హిమాలయాలలో ఉగ్ర తపస్సుకై వెళ్ళారు. “శాంతికుంజ్” గాయత్రీ తీర్థం స్థాపించారు.

1990 వసంతపంచమికి “మహాకాలుని సందేశం పేరుతో భవిష్యత్ విధి-విధానాల ఘోషణ, 1990 గాయత్రీ జయంతి (జూన్ 2వ తేదీ) గాయత్రీ పరదేవతలో తన మహా ప్రాణాన్ని కలిపివేశారు.

విచార క్రాంతి అభియాన్, శాంతికుంజ్, హరిద్వార్, ఉత్తరాఖండ్

Book Code-TL0062